కాఫీ ప్రేమించేవారికి ఒక సదుపాయం-
సీరిటోన్
అప్పుడు మనోహరమైన కాఫీ కూడ అందిస్తుంది!
సిరిటోన్ పుష్కలమైన కోకో కూడ అందిస్తుంది.

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

ఆంధ్రపత్రిక

Regd. No 506 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 56. సంచిక 328

విజయవాడ, మంగళవారం 4-3-1969 THE ANDHRA PATRIKA ఉదయం *** 6 పుటలు 12 పైసలు

రత్న పుష్టి లేహ్యం
బలహీనతతో బాధపడుచున్నవారికి ఇట్టి కష్టములు లేకుండుటకు ఇర్వుడ నివారణమును పోగొట్టి బలం, పుష్టి, తేజస్సు, జ్ఞాపకశక్తి, నరములకు నూతన శక్తి నిచ్చి ఆయుష్కరమగు గొప్ప లేహ్యం. త్వరితగతిని మా అయుః వెందూరంతో కలిపి ఉపయోగించండి. పత్యం లేదు. లేహ్యం ధరః రూ. 10 లు, అయుః వెందూరం వెల: రు. 5.
శ్రీ అంబికా మెడికల్ హాల్
పి. బి. నెం 800. 19, కుమరప్ప మొదలి వీధి
మంబళం లాకీ సమీపం, మద్రాసు-1. ఫోన్ నెం. 37533

8½ కోట్ల లోటుతో రాష్ట్రబడ్జెట్ ప్రతిపాదన: ముందే ప్రతిపక్షాల వాకౌట్

ఆర్థిక విచారణ సంఘం నివేదిక తెలంగాణా మిగులు నిధులు తేలిన తర్వాత సమగ్ర బడ్జెట్

6 నెలల ఖర్చు ఆమోదానికి ముఖ్యమంత్రి అభ్యర్థన: పోలంపాడు ప్రాజెక్టుకు కోట్లు. హరిజనాభివృద్ధికి కోటి కేటాయింపు

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 3:

రెవెన్యూ కాతాక్రింద రు. 8 5 కోట్లు తరుగుగల 1969-70 బడ్జెట్‌ను నేడు ఆంధ్రప్రదేశ్ ఉభయ శాసనసభలలోను ప్రవేశపెట్టి, యీ బడ్జెట్ క్రింద ఆరు మాసాల ఖర్చు (ఓట్ ఆన్ అకౌంట్)కు అనుమతిని కోరారు. శాసనసభలో ముఖ్యమంత్రి, శాసనమండలిలో ముఖ్యమంత్రి తరఫున శ్రీ తోట రామస్వామి బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు.

బడ్జెట్‌ను సభలకు సమర్పించడానికి ముందే, ఫిబ్రవరి 14 కొరకు పిలిచిన సభల సమావేశాలను నేటికి వాయిదా వేసినందుకు నిరసనగా ప్రతిపక్షాల సభ్యులందరూ ఉభయ సభల నుంచి వాకౌట్ చేశారు.

అయితే శాసనసభ ప్రస్తుత సమావేశం ఏర్పాటు చేయడం రాజ్యాంగబద్ధమా? కాదా? అని వాదిస్తూ సభలో బడ్జెట్ ప్రతిపాదనను ఎత్తివేసి సభ్యులు ఒక గంట ఆలస్యం చేశారు.

కొన్ని లోపాలున్నాయనీ, కాని రాజ్యాంగ విహితం [illegible] శ్రీ బి. వి. సుబ్బారెడ్డి తీర్పు [illegible]

నిధులో నికరగా 11 కోటలకు [illegible] తరుగుగా, ప్రస్తుత శాసనసభా సమావేశం చట్టబద్ధమా, రాజ్యాంగబద్ధమా అన్న వాదాన్ని ప్రతిపక్షాలు లేవదీసిన అభ్యంతరాల మేరకు ఒక గంటసేపు ఆలస్యంగా బడ్జెట్ ప్రవేశపెట్టబడింది. ముఖ్యమంత్రి తమ బడ్జెట్ ప్రసంగాన్ని చదవడానికి లేవడానికి ముందు రాష్ట్రంలో కల్లోల పరిస్థితులు, గత కొన్ని రోజులుగా ఉన్నప్పటికీ, ఫిబ్రవరి 14 కొరకు పిలిచిన శాసనసభ సమావేశాన్ని నేటికి వాయిదా వేయడానికి విరసన రాయలు ప్రతిపక్షాన్ని శాసనసభనుంచి నిష్క్రమించాయి.

1969–70 బడ్జెట్ అంచనాలలో మొత్తం రెవెన్యూ రు. 270.91 కోట్లు, రెవెన్యూ ఖర్చు రు. 288.47 కోట్లు ఉంటుందని ముఖ్యమంత్రి తెలియజేశారు. పన్నే సంవత్సరపు ప్రణాళికకు కేంద్ర సహాయం రు. 64.58 కోట్లు ఉండగలదని భావిస్తున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు.

1968–69 సంవత్సరం రు. 4.3 కోట్ల లోక్కాను నిలవలో ప్రారంభమైంది. రు. 4–94 కోట్ల తరుగు లోక్కాను నిల్వతో ముగియవచ్చు. రెవిన్యూ ఖర్చు, పెట్టుబడి వినియోగం, రుణాలు, అడ్వాన్సులు అప్పు, డిపాజిట్లు వగైరాల దృష్ట్యా 1969–70 సంవత్సరం రు. 45.94 కోట్ల తరుగు లోక్కాను నిల్వతో ముగియవచ్చునని అంచనా.

తెలంగాణా ప్రత్యేకాభివృద్ధికి రు. 7 కోట్లు, పోలంపాడు ప్రాజెక్టుకు రు. 6 కోట్లు, హైదరాబాద్, సికింద్రాబాద్ నగరాల అభివృద్ధికి రు. 40 లక్షలు కేటాయించారు.

గాంధిజయంతి సంవత్సరంలో హరిజనులు, గిరిజనుల ఉద్ధరణకు రు. 100 లక్షలు, స్వీపర్లకు, కొన్ని ఆదాయంలేని వ్యక్తులపై వృత్తి పన్నులు, యిబ్బందులే నిడుపు చిక్కాలకు లైసెన్సు రుసుములను రద్దు చేసి ప్రదేశాలలో పుష్కరాలు పాలక సంఘాలు ఏర్పరచి నష్టాలకి పరిహారం క్రింద రు. 30 లక్షలు ఉస్మానియా విశ్వవిద్యాలయానికి రు. 37 లక్షలు, ఆంధ్రవిశ్వవిద్యాలయానికి రు. 20 లక్షలు శ్రీ వేంకటేశ్వరవిశ్వవిద్యాలయానికి రు. 11 లక్షలు, రాష్ట్రంలో పోలీసు శాఖను బలపరచటానికై రు. 15 లక్షలు, విశాఖపట్టణం నగర పౌరులకు అభివృద్ధికి రు. 10 లక్షలు 69–70 బడ్జెట్‌లో కేటాయించారు.

1969–70 వార్షిక ప్రణాళిక పెట్టుబడి రు. 84.87 కోట్లలోను, విద్యుచ్ఛక్తి అభివృద్ధికి రు. 37.57 కోటు వగైరాలు సాగర్ ప్రాజెక్టుకు రు. 10.40 కోట్లు, పెద్ద, మధ్యతరహా ఇరిగేషన్ పథకాలకు రు. 9.75 కోట్లు (దీనిలో ఒక్క పోలంపాడు కే రు. 6 కోట్లు) కేటాయించారు.

ఇతర రంగాలకు రు. 27.15 కోట్లు కేటాయించారు. పిటికివర్తమాన సంవత్సరంలో మాదిరిగానే లూ కేటాయింపులు జరిగాయి.

దీనిలో వ్యవసాయ పరిశ్రమకు కనీసం రు. 100 లక్షలు, ఆదివాసీ ప్రాంతాలలో సాధారణ డిబెంచర్లకానే పథకాలకు రు. 270 లక్షలు, ప్రత్యేక డిబెంచర్ల కొనుగోలు పథకానికి రు. 90 లక్షలు, లోయర్ మానేరు గోదావరి పథకానికి రు. 80 లక్షలు, విశాఖపట్టణంలోను, పరిసరాలలోను గల పరిశ్రమలకు నీటి సరఫరా నిమిత్తం తలపెట్టిన మహోద్రిగడ్డ పథకానికి రు. 25 లక్షలు, గొట్టాలద్వారా నీటి సరఫరాకు [illegible] రు. 50 లక్షలు, [illegible] పథకానికి రు 70 లక్షలు, హైదరాబాదు అభివృద్ధికి రు. 40 లక్షలు కేటాయించారు.

పై పద్దు క్రిందనే ప్రత్యేక తెలంగాణా అభివృద్ధి పథకాలకు రు. 6.45 కోట్లు కేటాయించారు. ఈ పథకాలకు వర్తమాన సంవత్సరంలో రు. 2.80 కోట్లు మాత్రం కేటాయించారు. తెలంగాణా అభివృద్ధి పథకాలలో 69–70 ప్రణాళికలో గ్రామీణ విద్యుచ్ఛక్తి రు. 3 కోట్లు, జిల్లా పరిషత్ రోడ్లకు రు. 90 లక్షలు కేటాయించారు.

తెలంగాణా నిధులపై 1, 2 రోజుల్లో నివేదిక

1969–70 బడ్జెట్‌లో ప్రధాన విషయాలను గురించి ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి శాసనసభ భవనంలోని ముఖ్యమంత్రి గదిలో పత్రికా ప్రతినిధులకు వివరిస్తూ, తెలంగాణా నిల్వలు తేల్చ వలసినదిగా రాష్ట్రప్రభుత్వం కోరిన ఆడిటర్ జనరల్ ప్రతినిధి శ్రీ కుమార్‌లలిత్ బసటి రెండు రోజులలో నివేదికను సమర్పించవచ్చునని దాని విషయమై వారిని అడిగి పత్రికల వారికి చెబుతానని ఒక ప్రశ్నకు జవాబు చెప్పారు.

ఏటా పోలంపాడు మూడేకోట్ల రూపాయల చొప్పున ఖర్చుపెడుతూంటే లూ ఏడు దానికి చెట్టింపు ఖర్చు చేస్తున్నామన్నారు.

ముఖ్యమంత్రి బడ్జెట్ ప్రసంగం పూర్తి పాఠం 5 వ పేజీలో

1969 70 బడ్జెట్ సంగ్రహం

(రూపాయలు లక్షలలో)

	1967–68 వాస్తవ	1968–69 బడ్జెట్ అంచనా	1968–69 సవరించిన అంచనా	1969–70 బడ్జెట్ అంచనా
ఎ. ప్రారంభ నిల్వ	(—)62.77	(—)255.58	429.98	(—)4,594.07
బి. రెవిన్యూ ఖాతాలో ఆదాయం, వ్యయం.				
(1) ఆదాయం	18,426.97	19,900.41	20,352.53	27,990.56
(2) వ్యయం	18,980.51	20,467.13	23,967.15	28,847.01
(3) (+) మిగులు లేక (—) తరుగు	(—)553.54	(—)566.72	(—)3,614.62	(—)856.45
సి. రెవిన్యూ ఖాతా వెలుపలి లావాదేవీలు.				
(1) రాబడి—				
(ఎ) బహిరంగ మార్కెట్ రుణాలు.	1,096.53	1,265.00	1,268.27	1,600.00
(బి) రుణగ్రహీతల నుండి	11,246.13	1,500.00	1,500.00	1,500.00
(సి) భారత ప్రభుత్వం నుంచి రుణాలు	7,891.01	5,226.17	5,872.52	8,995.26
(డి) మధ్యంతర రుణాలు	491.44	..	726.00	1,100.00
(ఇ) డిపాజిట్ లావాదేవీలు మొ. (నికరం)	(—)193.73	1,042.89	1,544.97	1,662.99
(ఎఫ్) రుణాలు, అడ్వాన్సులు	985.15	1,088.47	883.44	859.64
మొత్తం రాబడి	21,515.53	10,122.53	11,735.20	15,717.89
(2) చెల్లింపులు—				
(ఎ) పెట్టుబడి వ్యయం	2,732.91	3,367.90	3,886.82	4,018.62
(బి) ప్రజాపనుల చెల్లింపు	487.14	656.15	656.15	985.51
(సి) రుణాల సేకరణ	12,045.34	1,500.00	1,500.00	1,500.00
(డి) భారత ప్రభుత్వం నుంచి పొందిన రుణాలు.	3,932.74	4,591.21	5,274.57	5,646.25
(ఇ) ఇతర రుణాలు	250.26	90.87	610.15	899.32
(ఎఫ్) రుణాలు, అడ్వాన్సులు	1,020.85	900.86	1,216.94	1,811.27
మొత్తం చెల్లింపులు	20,469.24	11,106.99	13,144.63	14,860.97
(3) రాబడిపై చెల్లింపు మొత్తం ఎంత ఎక్కువ	1,046.29	(—)984.46	(—)1,409.43	856.92
డి. మూగింపు నిల్వ	429.98	(—)1,806.76	(—)4,594.07	(—)4,593.60

ప్రస్తుత సమావేశం రాజ్యాంగవిరుద్ధమని ప్రతిపక్షాల వాదం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాదు, మార్చి 3:

ఫిబ్రవరి 14 న ఏర్పాటయిన శాసనసభ సమావేశాన్ని వాయిదా వేసింతర్వాతి ప్రస్తుత సమావేశాన్ని ఏర్పాటు చేయడం రాజ్యాంగరీత్యా ఎంతవరకు చెల్లగలదన్న విషయమై చలరేగిన తీవ్ర వాగ్యుద్ధాలమధ్య ఆంధ్రప్రదేశ్ శాసనసభ సమావేశం నేడిక్కడ ప్రారంభమైంది.

సభాధ్యక్షులు సభాసంప్రదాయం అనుమతి పొందకుండానే ఫిబ్రవరి 14 సమావేశాన్ని వాయిదా వేసినందుకు నిరసనగా ప్రతిపక్షాల వారు సభనుంచి నిష్క్రమించారు.

ఈ సమావేశంలో 1969–70 బడ్జెటును ప్రతిపాదించడం జరుగుతుందని అంతకుముందు నోటీసులో సుస్పష్టంగా పేర్కొని వున్నందువల్ల అయిదు నెలల కాలానికి తాత్కాలిక బడ్జెట్‌ను ప్రతిపాదించడం అక్రమమని ప్రతిపక్షాలవారు వాదించారు.

అధ్యక్షస్థానంలో వున్న సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి మాట్లాడుతూ, ఫిబ్రవరి 14న సమావేశం నిర్వర్తించి, తన అనుమతి లేకుండా జరిగినందువల్ల అది రాజ్యాంగ విరుద్ధమని, అక్రమమని అన్నారు. అనుకోని సమయాలలో లాగు అన్నట్టుగా వున్నాయన్నారు. అయితే ప్రస్తుత సమావేశం నిర్వర్తించడం తన అనుమతితో జరగడం జరిగిన దన్నారు.

అయితే అదే అయింది. ప్రస్తుత సమావేశం నిర్వర్తించడంలో అక్రమమూ, రాజ్యాంగ విరుద్ధమూ అయిన విషయం తనకు ఏమీ కన్పించడం లేదన్నారు.

బడ్జెట్‌ను ప్రతిపాదించవలసిందిగా ముఖ్యమంత్రిని సభాపతి కోరినప్పుడు ప్రతిపక్ష నాయకుడు శ్రీ గౌతు లచ్చన్న లేచి, శాసన సభ సమావేశాన్ని ఫిబ్రవరి 14 నుంచి మార్చి 3 వరకు వాయిదా వేసినందుకు నిరసనగా మొత్తం ప్రతిపక్షం సభనుంచి నిష్క్రమిస్తోందని ప్రకటించారు. శ్రీ లచ్చన్నతో పాటు మిత్రవాద కమ్యూనిస్టు నాయకుడు శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు, శ్రీ సి. వి. కె. రావు (ఇండి) ప్రభృతులు కూడా ఒక్కసారిగా లేచి మాటాడడం ప్రారంభించారు. ముఖ్యమంత్రి కూర్చోనందువల్ల శ్రీ లచ్చన్న, వెలువురు ప్రతిపక్ష సభ్యులు ఆగ్రహావేశాలతో ఉద్యమం [illegible], తాము చెప్పేది కూడా వినాలన్నారు. దానికై శ్రీ లచ్చన్న [illegible] గంటదాకా వీలుగా కూర్చోవలసిందిగా ముఖ్యమంత్రిని కోరారు.

[illegible] వున్న మాట్లాడుతూ రాష్ట్ర [illegible] గందరగోళం నెలకొని వున్నప్పుడు శాసనసభను వెంటనే సమావేశపరిచి సభవారి అభిప్రాయాన్ని తెలుసుకోవడం శాసనసభ నాయకుని ప్రాథమిక కర్తవ్యమని అన్నారు. కాని దురదృష్టవశాత్తు ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి అలా చేయడంలో విఫలమైనవారని ఆయన చెప్పారు.

కాగా ఫిబ్రవరి 14 న ఏర్పాటయిన సమావేశం వాయిదా వాంచనీయమా కాదా అన్న విషయం గురించి చర్చించేందుకు మొదటి సారిగా జరిగిన ఉభయ సభల కార్యక్రమ సలహాసంఘం సంయుక్త సమావేశంలో ప్రతిపక్ష సభ్యులందరి విరాగిప్రాయాన్ని బట్టి రాజ్య ముఖ్యమంత్రి శాసనసభ సమావేశాన్ని ఫిబ్రవరి 14 నుంచి మార్చి 3 కు వాయిదా వేయాలనుకున్నారని ఆయన అన్నారు.

సమగ్ర బడ్జెట్ సమావేశాన్ని ఏప్రిల్ కంటే సాధ్యమైనంత త్వరలో బడ్జెట్ సమావేశంలో పూర్తిగా సమర్పించవలసి వస్తుందని అన్నారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి ఆయన మంత్రివర్గం తీసుకున్న ఈ చర్య కనీవినీ ఎరుగనటువంటిదని అభివర్ణించి నిరోధకమైనదని, నిరంకుశమైనదని ఆయన విమర్శించారు. అందుచేత ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి రాష్ట్రంలో ప్రజాజీవితాలకు, ఆస్తులకు రక్షణ లేనట్లుగా శాంతిభద్రతలను నిర్వహించడంలోను ఘోరంగా విఫలం చెందినప్పటికీ, ఏదో ఒక విధంగా అధికారంలో వుండడానికి ఉద్దేశించిన ప్రయత్నాలకైన దృష్టిని కేంద్రీకరిస్తున్నారని సమస్యను ధైర్యంగా ఎదుర్కొనడానికి బదులు కప్పదాటు పద్ధతిని అనుసరిస్తున్నారని ఆయన అన్నారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డిగారి నిరంకుశమైన సంచితో కూడిన చర్యల పట్ల తాము తీవ్రంగా నిరసన తెలియజేస్తున్నామన్నారు.

మిత్రవాద కమ్యూనిస్టు నాయకుడు శ్రీ పి. హెచ్. రాజేశ్వరరావు లేచి రాజ్యాంగం

(మిగతా 3 వ పేజీలో)

రష్యా, చైనా సేనలమధ్య కాల్పులు: ఇరువైపులా పలువురి మృతి

మంచూరియా ప్రాంతంలో సంఘటన సరిహద్దు అతిక్రమణపై పరస్పరం తీవ్ర హెచ్చరిక

మాస్కో, మార్చి 3:

రష్యా, చైనా సరిహద్దులో నిన్న ఉదయం ఉభయపక్షాల సైనికుల మధ్య పెద్దయెత్తున కాల్పులు జరిగాయి. ఈ కాల్పుల సంఘటనలో పెక్కురుగురు సైనికులు మరణించడం, గాయపడటం జరిగిందని ఉభయపక్షాలవారు ప్రకటించి, విచ్ఛిన్నపు చర్యలకు బాధ్యతని 'నీదంటే నీదని' పరస్పరం ఆరోపణలు చేసుకుని, ఇకముందట ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడి వద్దని పరస్పరం తీవ్రమైన హెచ్చరికలు కూడా చేసుకున్నారు.

ఈ సంఘటన మంచూరియా సరిహద్దులో జరిగిందని చైనా వెల్లడించింది. కాల్పుల సంఘటన తమ భూభాగంలోని ఉస్సూరి నది ప్రాంతంలో జరిగిందని రష్యా ప్రకటించింది.

కాల్పులు జరిగిన ప్రాంతం చుట్టుపైన అడవులతో నిండివున్నదని, పర్వతాలమధ్యనున్న ఆ నది పరిసరాలలో ఎక్కడా పట్టణాలుగాని పెద్ద నగరాలుగాని లేవని పేర్కొనబడింది.

కాని ఆ ప్రాంతంలో చైనా సరిహద్దుకు సమీపాన అయిదు కిలోమీటర్ల దూరంలో మాత్రమే కీలకమైన 'ట్రాన్స్ సైబీరియన్ రైల్వే' లైను వెడుతున్నది. పదేళ్ళ క్రితం రష్యా–చైనాలమధ్య సరిహద్దు వివాదం ఉత్పన్నమైనప్పటి నుంచి ఈ మంచూరియా సరిహద్దులోనే కర్రింపు చర్యలు జరిగినట్లు ఉభయ పక్షాలవారు పెక్కుసార్లు పరస్పరం ఆరోపించుకున్నారు.

చైనా తన ప్రకటనలో ఇంకా ఇలా తెలియజేసింది:

"ఈ తీవ్రమైన రష్యపు చర్యకు సోవియట్ రిపబ్లిక్కు మేలా రావాని ఎదురుగట్టింది. చైనా ప్రజలకు వ్యతిరేకంగా ఈ మేలా చేస్తున్న హద్దుమీరిన నేరంలో సోవియట్ రిపబ్లిక్కు మేలా రావాని పాల్పడుతూ 'సామ్రాజ్యవాదాన్ని' మరొకసారి హర్షధ్వనం చేసుకున్నది. ఇలాంటి కవ్వింపు చర్యలు జరగడం ఇదే ప్రథమం కాదు. గత రెండేళ్ళలోను మేము ఎన్నిసార్లు హెచ్చరికలు చేసినప్పటికీ సోవియట్ దళాలు 16 సార్లు చైనా భూభాగంలోకి ప్రవేశించాయి. ప్రతి సందర్భంలోను రష్యన్ సైనికులు మా సరిహద్దు గస్తీ సైనికులపై [illegible]

(మిగతా 5 వ పేజీలో)

పాక్షిక తెలంగాణా బంద్

ప్రభుత్వ కార్యాలయాల్లో మామూలుగా పని దుకాణాలు మూసివేత: పలువురి అరెస్టు

హైదరాబాద్, మార్చి 3

తెలంగాణా బంద్ సందర్భంగా నేడు హైదరాబాద్, సికింద్రాబాద్‌లలోని దుకాణాలు నాలుగింట మూడువంతులు మూసివేశారు. మిఠాయి దుకాణాలు, హోటళ్ళు కూడా చాలవరకు మూసివేశారు.

నేటి మధ్యాహ్నం వరకు నగరం నుంచి యితర ప్రాంతాలకు బస్సు సర్వీసు పారంభం కావడంకాని, బిల్లాల నుంచి బస్సులు రావడంకాని జరుగలేదు.

బిల్లాలకు పోయే బస్సు సర్వీసులను 12 గంటలతరువాత ప్రారంభించారు.

నగరంలో బస్సులు తగులబెట్టిన లేదా వాటి అద్దాలను బద్దలు చేసిన ప్రాంతాలకు బస్సు సర్వీసులు రద్దుచేశారు. విశ్వవిద్యాలయం పరిసర ప్రాంతాలకు బస్సు సర్వీసులు రద్దు చేశారు.

దుకాణాలను మూసి వేయమని దుకాణదారులను బలవంతం చేస్తున్నారన్న ఆరోపణపైన, రాళ్ళు విసిరుతున్నారన్న ఆరోపణపైన పోలీసులు ఇప్పటివరకు 32 మందిని అరెస్టు చేశారు. వీరు పాఠశాల, కళాశాల విద్యార్థులు.

నేటి తెల్లవారుజామున ఇండిపెండెంట్ మునిసిపల్ కౌన్సిలర్ శ్రీ పి. హరినారాయణను, మాజీ కౌన్సిలర్ శ్రీ డి. ఎం. అంజయ్యను

(మిగతా 3 వ పేజీలో

గ్రెచ్కో ఢిల్లీరాకకు, రష్యా పై చైనాదాడికి సంబంధం?

న్యూఢిల్లీ, మార్చి 3:

ప్రస్తుతం ఢిల్లీలో వున్న సోవియెట్ రక్షణమంత్రి మార్షల్ ఎ. ఎ. గ్రెచ్కోకు, భారత రక్షణమంత్రి శ్రీ స్వరణ్ సింగ్‌కు మధ్య నేడు ప్రారంభమైన చర్చలలో నిన్న మంచూరియా సరిహద్దులో రష్యా, చైనా సైనికుల మధ్య జరిగిన కాల్పుల సంఘటన కూడా ప్రస్తావనకు రావచ్చునని తెలియవచ్చింది.

రష్యా–చైనా సరిహద్దు కాల్పులలో ఉభయపక్షాల తరఫున పెక్కురుగురు సైనికులు మరణించారని మాస్కో, పెకింగ్‌ల నుండి ప్రకటనలు వచ్చాయి.

గ్రెచ్కో, స్వరణ్‌సింగ్‌లకు చర్చలలో ఉభయదేశాలకు చెందిన సీనియర్ సలహాదారులు తోడ్పడుతున్నారు. సోవియట్ ప్రతినిధివర్గంలో చైనా సరిహద్దులో వున్న టర్కిస్తాన్ సైనికజిల్లా అధికారి జనరల్ ఎస్. జి. లియూస్కీ కూడా వున్నారు.

రష్యా, భారత్ రక్షణమంత్రుల మధ్య రెండు దేశాల రక్షణ విధానాలు, భారత్‌కు రష్యా ఆయుధాలు, రక్షణ సామగ్రి సరఫరాలో పురోగతి గురించి సాధారణ చర్చలు జరుగుతాయని మొదట అనుకున్నారు. కాని రష్యా, చైనా సేనలమధ్య పెద్దయెత్తున కాల్పులు జరిగి అనేకమంది మరణించినట్లు గత అర్ధరాత్రి మాస్కో, పెకింగ్‌లనుంచి వార్తలు రావడంవల్ల, ఈ విషయం కూడా వీరి సంభాషణ

(మిగతా 5 వ పేజీలో)

వచ్చే జనవరిలో డిగాల్ అమెరికా పర్యటన

పారిస్, మార్చి 4,

ఫ్రెంచి అధ్యక్షుడు జనరల్ డిగాల్ వచ్చే యేడాది జనవరిలో లేదా ఫిబ్రవరిలో గాని వాషింగ్టన్ సందర్శించనున్నారని అధ్యక్షుడు నిక్సన్ నిన్న రాత్రి వాషింగ్టన్ తిరిగి వెళ్లేముందు వార్తా విమాన రాయిలో పత్రికలవారితో చెప్పారు.

ఆంధ్రపత్రిక
శ్రీ సౌమ్యనామ సంవత్సర
పూర్ణశాస్త్రీయ పంచాంగం
"దైవజ్ఞ భూషణ, శాస్త్రపండిత, గణిత చక్ర సార్వభౌమ"
శ్రీ పిడపర్తి సుబ్రహ్మణ్య శాస్త్రి
సిద్ధాంతిగారిచే గుణించబడి
త్వరలో విడుదల కానున్నది
ప్రతి 1-కి 0-75 పై.
(పాఠకులకు మా న్యూస్ ఏజంట్లను, హిస్టింగ్ బాతమ్ బుక్ స్టాల్స్‌ను సంప్రదించండి
మే నేజరు,
ఆంధ్రపత్రిక.

అనాధాశ్రమం అధికారి దారుణ హత్య!
లక్ష రూపాయలు గల్లంతు!
అనాథపిల్లల పోషణార్థం ఆ సంస్థ వ్యవస్థాపకుడు శ్రీ డి. దయానందం లక్ష రూపాయలు ప్రజలదగ్గర వసూలు చేశారన్నీ, ఆ డబ్బు అనాథశ్రమానికి అందకుండా ఆయన స్వాధీనాలలోనే తెలుసు కున్న లభిత్రి ధర్మాలపు పోలీసులు రికార్డు చేస్తానని అన్నారట! ఈ విషయం బైటకు పొక్కనీయకుండా చేయడానికి శ్రీ దయానందం, ఆయన అనుచరులు యీ హత్యకు పూనుకొన్నట్లు తెలుస్తున్నది. మిగతా వివరాలు తెలుగులోనాలంటే గోపాలకృష్ణ ప్రొడక్షన్స్‌వారి "కథానాయకుడు చిత్రం" చూడండి! (వ్యా.ప్ర.)

EDUCATIONAL

Account Test-Andhra Pradesh for: Executive Officers; Subordinate Officers, Parts I.II; P.W.D., Head-Masters & Deputy Inspectors Test & Zilla Parishad Tests: Postal Tuition Offered. Previous years Questions/Answers & Summaries also Available for above Tests. Prospectus Free. Apply to: Account Test Institute, 12/1-B Police Commissioner's Office Road, Egmore, Madras-8.

కావలెను

S. P. G. High School, Nandyal నందు పని చేయుటకు అన్ని అర్హతలు కలిగిన గ్రేడు I తెలుగు పండితులు కావలయును. దరఖాస్తులు Correspondent, S.P.G. High School, Nandyal Kurnool Dist. మార్చి నెల 10వ తారీఖులోగా పంపుకొన వలయును. మేనేజరు & కరెస్పాండెంటు, యస్. పి. జి. హైస్కూలు. నంద్యాల.

రు. 500 నుండి రు. 12000వరకు ఋణము పొందండి

స్వంతఇల్లుపైన వివాహము, వ్యాపారము, ఇండ్లకు, కార్లు, స్కూటర్లు వగైరాలకు 60 వాయిదాలలో సులభంగాచెల్లించవచ్చును. ఇంగ్లీషు లేక హిందీలో ఉచిత ప్రాస్పెక్టస్‌కు వ్రాయండి.

Kuber Finance (P) Ltd.
Seetla (K. 26) Amritasar.

విజయవాడ మునిసిపాలిటీ

నోటీసు

1969—70 సం.నకు మార్కెట్లు, జంతువధశాల, సూయజ్ ఫారము, చింతచెట్ల ఫలసాయము వగైరాల ఫీజు వసూలు చేయు హక్కు ది 11—3—69 ఉదయము 10 గం. 30 ని.ల నుండి మునిసిపల్ ఆఫీసులో బహిరంగముగా వేలము వేయబడును.

సేలు నోటీసుకు సంబంధించిన షరతులు ధరావతుల వివరములు బహిరంగ వేలములో పాల్గొనుముందు దరఖాస్తు చేసి పొందవచ్చును.

[సం] ప్రేమ్‌చంద్,
సెక్రటరీ & స్పెషల్ ఆఫీసరు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

టెండరు నోటీసు

కాకినాడ పి. డబ్ల్యు. రహదార్లు భవనముల శాఖ, కాకినాడ డివిజను

1969—70 [illegible] రోడ్ల మెయింటెనెన్సు పనులకు సీలు[illegible] టెండర్లు నిర్ణీత ఫారములలో ది. 18—[illegible]69 మధ్యాహ్నం 3 గంటలవరకు కాకినాడ [illegible] ఎగ్జిక్యూటివ్ ఇంజనీరువారిచే తీసికొనబడి [illegible] రోజు మధ్యాహ్నం గం. 3—1[illegible] లకు పిలవబడును.

ప్రతివానికీ టెండరు ఫారమూ ఒకటింటికి పేర్పుటాక్సుతోసహా ప్రతివానికీ యెదురుగా తిప్పలోవేసిన ప్రకారము ఖరీదు "పీడబ్ల్యుడి నస్సెన్స్ త్రి ఆఫ్ ఇండియా టెండర్స్" క్రింద చలానా రూపములో చెల్లించి ఆఫీసు పని చేయుకాలములో తేది 12—3—69 నుండి 17—3—69 వరకు టెండరు డాక్యుమెంట్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరువారి ఆఫీసు నుండి దరఖాస్తుమీద పొందవచ్చును. ఈ మొత్తము ఎట్టి పరిస్థితులలోను తిరిగి వాపసు చేయబడదు.

దరఖాస్తు పొమ్ము చలానా రూపములో రెవిన్యూ డిపాజిట్టుకు చెల్లించి చలానా టెండరులో జతపర్చవలెను. పనులు పూర్తి చేయవలసిన కాలము మొదలగు వివరములు అన్నియు కాకినాడ రహదార్లు భవనముల ఆఫీసు నోటీసుబోర్డులో ప్రకటించిన పనుల జాబితాలో యివ్వబడినది.

ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు
రహదార్లు భవనముల శాఖ, కాకినాడ.

గుంటూరు జిల్లా పరిషత్

టెండరు నోటీసు

గుంటూరు జిల్లా పరిషత్ ఆధ్వర్యమున గల 64 ఉన్నత పాఠశాలలకు రు. 88,500లు విలువగల స్టేన్సిల్ పరికరములను సరఫరాచేయుటకు డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ ఇన్‌స్ట్రక్షన్, ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు గారిచే ఆమోదింపబడిన స్టెంటిఫికు కంపెనీలనుండి సీలు వేసిన టెండరులు గుంటూరు జిల్లా పరిషత్ కార్యదర్శి గారిచే 12—3—1969 న పగలు రెండు గంటల వరకు తీసుకొనబడును.

టెండరు షెడ్యూల్సు, షరతులు వగైరాలు రు. 10-20 వ. పై. జిల్లా పరిషత్ జనరల్ ఫండ్సునకు జమకట్టినవారికి ది. 5—3—69 నుండి ది. 10-3-1969 వ తేదీ వరకు జిల్లా పరిషత్ కార్యాలయమునందు యివ్వబడును.

(సం) జి. వి. రెడ్డెయ్య,
కార్యదర్శి.
జిల్లా పరిషత్ కార్యాలయము గుంటూరు.

పాలకొల్లు మునిసిపాలిటీ

ప్రకటన

1969—70 సంవత్సరమునకు పాలకొల్లు మున్సిపాలిటీవారి టెంకాయ్ యీ దిగువ మార్కెట్లు వగైరాలలో సుంకములు వసూలు చేసుకునే హక్కులను ఎగియిమున్సిపాలిటీ వారిచెల్లు ఫలసాయ సేలను అనుభవించుహక్కు బాక్సు స్టాల్సు, షావురూములను అనుభవించు ఉపయోగించుకొను హక్కు 1969 సం. రము మార్చి నెల 11 వ తేదీ మంగళవారం రోజున మరియు అవసరమైన యెడల తరువాత రోజులలోను పగలు గం. 11—00లు లగాయితు మున్సిపలు సెక్రటరీ గారివల్ల గాని లేక వారి అధికారము పొందిన వారివల్ల గాని బహిరంగముగా మున్సిపలు ఆఫీసు ఆవరణలో వేలమువేయబడును పాట పాడుకొను వారు సేలునోటీషేషనులోనిషరతులకు లోబడి పాడుకొనవచ్చును.

వ. నెం	పాటవివరము	ధరావతు సొమ్ము రు.
1.	శనివారపు సంత మార్కెటు	1000
2.	రోజువారీ మార్కెట్టు	500
3.	పశువుల మార్కెట్టు	200
4.	గొర్రెల వధ శాల	100
5.	పశువుల వధ శాల	100
6.	పశువుల బజారులో చెత్త ప్రోగు వేసుకొనుట	100
7.	పశువుల బజారులో కాకయితర చోట పేడప్రోగు చేసుకొనుట	100
8.	గొర్రెల వధ శాల వద్ద పెంటకు	50
9.	పశువుల వధశాల వద్ద పెంటకు	50
10.	టవునులోని పందిపెంటకు	50
11.	పశువుల డిపోలోని పేడకు	50
12.	ఉల్లంపర్రు గ్రామములోని మున్సిపాలిటీ మాగాణి భూమి సాగు చేసుకునే హక్కు	100
13.	మున్సిపలు వాటరువర్క్సు కాంపౌండులోని పచ్చగడ్డి కోసుకునే హక్కు	100

(సం) M. S. సర్వప్రసాదరావు,
మున్సిపలు సెక్రటరీ,
పాలకొల్లు తేది 28—2—69

యలమంచిలి గ్రామ పంచాయితీ — వేలం నోటీసు

విశాఖపట్నం జిల్లా.

1969—70 సం.మునకు విశాఖజిల్లా యలమంచిలి గ్రామపంచాయితీ తాలూకా యీ దిగువ నుదహరించిన వేలంపాట పంచాయితీ ఆఫీసులో తే 11—3—1969 ది మంగళవారం మధ్యాహ్నం 2 గంటలనుండి తే 24—2—69 దీనల తీర్మానం నెం. 113 దాఖలా ప్రకటన షరతులకు లోబడి సదరు పంచాయితీ కార్యనిర్వాహకాధికారిచేగాని వారి అనుమతి పొందిన వారిచేగాని బహిరంగముగా వేలం వేయబడును. సదరు పాటలో పాల్గొనదలచినవారు సదరుపాటకు ఎదురుగా చూపబడిన ధరావత్తు సొమ్ము పాట ప్రారంభ కాలమందు చెల్లించి పాటలో పాల్గొనవలెను. పాటషరతులు, షెడ్యూలు లిస్టు వగైరా వివరములు ఆఫీసు పని చేయు కాలములో వచ్చి తెలుసుకోవలెను.

వరుస నెం.	పాట వివరం	ధరావత్తు సొమ్ము
1.	రోజువారీ మరియు వారపు సంతలలో రుసుములు వసూలు చేసుకొనే హక్కు.	రూ. 100—00
2.	బండ్లు మరియు బస్సుస్టాండులలో మరియు పశువుల సంతలో రుసుములు వసూలు చేసుకొనేహక్కు.	రూ. 100—00
3.	చేపల మేళాలో ఫీజులు వసూలు చేసుకొనేహక్కు.	రూ. 50—00
4.	పశువుల కమేళాలో ఫీజులు వసూలు చేసుకొనేహక్కు.	రూ. 50—00
5.	పందుల కమేళాలో ఫీజులు వసూలు చేసుకొనేహక్కు.	రూ. 50—00
6.	ఆఫీసులోని గెత్తం.	రూ. 50—00
7.	కంపోస్టు డిపోలోని గెత్తం.	రూ. 50—00
8.	అచ్చియమ్మ కోనేరులోని చేపలు తీసుకొనేహక్కు.	రూ. 50—00
9.	రోజువారీ మార్కెట్టులోని స్టాల్సు—1వ ప్రతి—6 పరున కొట్లు ప్రతి స్టాలు 1కి	రూ. 25—00
	2వ ప్రతి: చేపల మార్కెట్టును చేరియున్న రెండు కొట్టు అద్దెకు. — 1కి	రూ. 25—00

(సం) ఇ యస్ ప్రకాశరావు
కార్యనిర్వాహకాధికారి,
గ్రామపంచాయతి, యలమంచిలి, విశాఖపట్నంజిల్లా.

ఎగుమతిప్రోత్సాహ చర్యలకు 44 కోట్లు

ఈ సంవత్సరం కేటాయింపు

న్యూఢిల్లీ, మార్చి 3: ఏప్రిల్ 1వ తేదీ నుంచి ఆరంభంఅయే ఆర్థిక సంవత్సరంలో ఎగుమతి ప్రోత్సాహక చర్యలకుఅర్థికసహాయం నిమిత్తం ప్రభుత్వం రు 10 కోట్లు ఎక్కువగా కేటాయించింది.

మార్కెటు అభివృద్ధి నిధికి రు 44 కోట్లు అందజేయబడుతుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రు 34 కోట్లు మాత్రమే యీ నిధికి అందజేయబడింది.

మార్కెటింగ్ స్తోమతు పెంపొందించుటకు ఎన్నికి చేయబడిన కొన్ని ఉత్పత్తుల ఎగుమతుల నిమిత్తం నగదురూపేణా సహాయం అందించుటకు ముఖ్యంగా యీ మార్కెటింగ్ అభివృద్ధినిధి ఉపయోగించ బడుతుంది. ఉత్పత్తి వ్యయానికీ, ఎఫ్. ఒ. బి. (ఫ్రీఆన్ బోర్డు) వద్దతిలో విక్రయానికీ మధ్య లేదాను భర్తీ చేసేందుకు కూడా ప్రధానంగా యీ నిధి నుంచి సహాయం అందజేయబడుతుంది.

అనేక పారిశ్రామిక ఉత్పత్తులకుముఖ్యంగా ఇంజనీరింగ్ వస్తువులకు రసాయనాలకు, ప్లాస్టిక్కు ఉత్పత్తులకు యీ సహాయం అందజేయటం జరుగుతుంది.

ఇట్టి సహాయం, తదితర ఎగుమతిప్రోత్సాహక చర్యలతోపాటుగా, విదేశీ మార్కెట్‌లలో భారతీయ పారిశ్రామిక ఉత్పత్తులు పోటీకి తోడికంగా నిలబడగల్గుటకు, తద్వారా ఎగుమతులు వృద్ధి అగుటకూ తోడ్పడుతున్నది.

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రు 170 కోట్లు నిలువైన ఎగుమతులు చేయటం జరుగుతుందని మొదట భావించబడింది కాని సుమారు రు 250 కోట్లు మేరకు ఎగుమతులు జరుగగల అవకాశం వున్నది. నేటివరకు ఇంజనీరింగు వస్తువులు సుమారు రు 85 కోట్లు మేరకు ఎగుమతి జరిగింది. ఇది విదేశీవాణిజ్య మంత్రిత్వంవారు అనుకొన్నదాని కంటె రు 20 కోట్లు ఎక్కువ.

ఎగుమతి ప్రోత్సాహక చర్యలవలన పారిశ్రామిక ఉత్పత్తుల ఎగుమతులు సుమారు 50 లేక 60 కోట్లు రూపాయల విలువ మేరకు పెరగగలవని భావిస్తున్నారు.

—:—

విమానాలలో పశ్చిమ బెర్లిన్ వచ్చేవారికి రక్షణ పూచీ లేదు

పాశ్చాత్య రాజ్యాలకు రష్యా హెచ్చరిక

మాస్కో, మార్చి 2: మార్చి 5 న జరుగనున్న అధ్యక్షుని ఎన్నికకుగాను పశ్చిమ జర్మనీ రాజకీయ నేతలను, వోటర్లను విమానాలలో పశ్చిమ బెర్లిన్‌కు చేరవేయడం జరగనట్లయితే ఆ విమానయానాల భద్రతకు రష్యా హామీ యివ్వ నిరాకరించింది.

ఈ హెచ్చరిక రష్యన్ కంట్రోలర్ బెర్లిన్‌లో గల అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్‌లకు చెందిన విమాన సర్వీసుల ప్రధాన కంట్రోలర్‌లకు తెలియజేసినట్లు నిన్న 'టాస్' వార్తాసంస్థ ప్రకటించింది. బెర్లిన్‌లోని రష్యా చీఫ్ కంట్రోలర్ "ఎన్నికలకు రాజకీయనేతలను తీసుకుపోయే ఈ విమాన ప్రయాణాల భీమా చేయడానికి సంబంధించి తమకుగల బాధ్యతలను వదలించుకోగలమ"ని చెప్పినట్లు టాస్ పేర్కొన్నది.

పశ్చిమ రాజ్యాల ప్రతినిధి వ్యాఖ్య

బెర్లిన్, మార్చి 3: పశ్చిమ బెర్లిన్ విమానాల భద్రతా కేంద్రంలోని రష్యన్ ప్రతినిధులు, తమ ప్రభుత్వాలకైన ఫ్రెంచి, అమెరికన్, బ్రిటిష్ కంట్రోలర్‌లకు రష్యా హెచ్చరికను తెలియజేశారని, పశ్చిమరాజ్యాల ప్రతినిధి ఒకరు ధృవీకరించారు. పశ్చిమ బెర్లిన్‌కు రాజకీయనేతలను, వోటర్లను తెచ్చే విమానాల రక్షణకు రష్యా పూచీ వహించడానికి తిరస్కరించగలదని హెచ్చరించబడినదని ఈ ప్రతినిధి అన్నారు.

ఈ విమానయానాల సర్వీసుల్ని కేంద్రమే పశ్చిమ జర్మనీనుంచి, బెర్లిన్‌కు వచ్చే పోయే పశ్చిమ దేశాల విమానాల రాకపోకలను పర్యవేక్షిస్తూ ఉంటుంది.

రష్యా హెచ్చరిక 'టాస్' విడుదల చేసిన తరువాత తూర్పు జర్మనీ వార్తాసంస్థ ప్రకటించింది.

ఐరోపా భద్రతకు ప్రమాదం: బాన్ వ్యాఖ్య

బాన్, మార్చి 3: పశ్చిమజర్మనీ అధ్యక్షుని ఎన్నికకు వోటర్ల, రాజకీయవేత్తల ప్రయాణాలకు సినియోగించే విమానాల రాకపోకల భద్రతకు రష్యా తిరస్కరించటం ఐరోపా భద్రతకు సవాటకరమైనదని పశ్చిమజర్మనీ నిన్న వ్యాఖ్యానించింది.

'టాస్' వార్త వెల్లడి అయిన కొంచెం సేపట్లో ఫెడరల్ ప్రభుత్వం ఒక ప్రకటన చేస్తూ, బెర్లిన్‌కు విమానాల రాకపోకల విషయంలో రష్యన్లు ప్రకటించిన నైతిక న్యాయబద్ధమైనది కాదని, ఐరోపా భద్రతకు ముప్పు వాటిల్లే చేష్టే అని పేర్కొన్నది.

రెండవరోజుగా రహదార్ల మూసివేత

బెర్లిన్, మార్చి 3: తూర్పుజర్మనీ సైనికులు నిన్న ఉదయం పశ్చిమబెర్లిన్ ప్రధాన రహదారికి చెందిన పశ్చిమ సుఖద్వారాన్ని మూసివేశారు. ముప్పుటివిధంగానే నిన్న కూడా ఈ మార్గాన్ని మూసివేసినట్టు ఒక ప్రతినిధి చెప్పారు.

ఉదయం 8 గంటలకు తూర్పు జర్మనీ సైనికులు ఓడ్డుపై ఇనుపకడ్డీలు, తీగలు అడ్డంగా పుంచి, వాటివెనుక తుపాకులతో నిలచి వున్నారు. మధ్యరాత్రి అంత రాకపోకలు సామాన్యంగా సాగాయి.

బెర్లిన్‌కు, పశ్చిమజర్మనీ సరిహద్దులకు మధ్య సంధానపు మార్గం 110 కిలోమీటర్లు పొడుగైన సైన్యం సంచలనం దృష్ట్యా రహదారి మూసివేసినట్టు ఒక రష్యన్ అధికారి చెప్పారు.

ఇది ఇలా వుండగా, బెర్లిన్ సంక్షోభంపై ఐరోపా ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనడానికి అవసరమైన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని పశ్చిమజర్మనీ, అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్‌లు మధ్యరాత్రి నిశ్చయించినవి.

పశ్చిమజర్మనీ ఛాన్సలర్ కిసింగర్ మధ్య బాన్‌లో అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్ రాయబారులలోను, రష్యన్ రాయబారితోను జరిపిన చర్చల అనంతరం పై ప్రకటన వెలువడింది. ఏమి చర్యలు తీసుకొంటున్నదీ ఈ ప్రకటన సూచించలేదు.

కలకత్తాలో ఈద్ ప్రార్థనలు

కలకత్తా, మార్చి 3: కలకత్తాలో వేలాది మహమ్మదీయులు ఈద్ ప్రార్థనలు జరిపారు.

ఎస్ప్లనేడ్ ప్రాంతంలోని భవానీపూర్ వైదానంలో 40 వేలమంది మహమ్మదీయులు ఈద్ ప్రార్థనలు జరిపారు.

ప్రార్థనలకు ముందు వారి నుద్దేశించి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ అజయ్‌కుమార్ ముఖర్జీ ప్రసంగిస్తూ, ఇస్లాం బోధించిన త్యాగనిరతి అందరు అలవర్చుకోవాలని కోరారు.

ప్రజలందరు సోదర భావంతో నివసిస్తూ, పొరుగువారి ఆశయాలను, నమ్మకాలను గౌరవించాలని శ్రీ ముఖర్జీ అన్నారు.

ఢిల్లీలో విద్యార్థి ఎన్నికలలో కొట్లాట

కత్తులు కుర్చీలు ఆయుధాలుగా వినియోగం

న్యూఢిల్లీ, మార్చి 3: స్థానికపల్లకాయ్ పటేల్‌హవ్లీ పోలు అఖిలభారత విద్యార్థి కాంగ్రెసు ఢిల్లీప్రాంతం ఎన్నికలకుగానుపిన్న సహవేశపైన విద్యార్థులు పరస్పరం కుర్చీలతో కొట్టుకున్నారు. కత్తులతో పొడుచుకున్నారు.

ఇద్దరు వ్యక్తులు కత్తిపోట్లతో వెక్కిరుకాయుతూ వుండటం విలేఖరులు చూశారు. ఒక పోలీస్‌కానిస్టేబుల్‌ని విద్యార్థులువెంట తరిమారు. విద్యార్థులు తీవ్రంగా కొట్టుకుంటూ వుండగా అక్కడగల కొద్దిమంది కానిస్టేబుల్‌లు నిస్సహాయులై నిలబడిపోయారు. ఈ కొట్లాటకు దగ్గరగానే శ్రీ వై. బి. చవాన్ పాల్గొంటున్న సభ జరుగు తున్నది. గోవాస్వారంత్రోద్యమవీరుడు శ్రీ మోహన్ రనడే గౌరవార్థం జరుగుతున్న ఆలవక్ష సభకు దగ్గరలోనే యీ కొట్లాటజరిగింది. ఈ విద్యార్థి సమావేశంలో పాల్గొనవలసిన విద్యాశాఖసహాయమంత్రి శ్రీ భక్తదర్శన్, సం. పీ. శ్రీ శశిభూషణ్‌లు ప్రసంగాలుచేయ కుండానే సభను వదలిపోయారు.

పోర్చుగల్ నుంచి ఆఫ్రికా వలసల విముక్తికి ఉద్యమం

మోహన్ రనడేతో సహకరించడానికి చవాన్, కృపలానీ, వాజ్‌పాయ్, జోషీ హామీ

న్యూఢిల్లీ, మార్చి 2: పోర్చుగీసు పాలనలోని ఆఫ్రికన్ వలసలకు స్వాతంత్ర్యం సముపార్జించేందుకు గోవానాయకుడు శ్రీ మోహన్ రనడే ప్రారంభించే ఏ ఉద్యమానికైనా తమ సహకారం లభించవలేయుగలమని వివిధ రాజకీయ పక్షాల నాయకులు నిన్న హామీ యిచ్చారు.

శ్రీ రనడేకి హామీ యిచ్చిన వారిలో దేశీయాంగ మంత్రి శ్రీ వై. బి. చవాన్, ఆచార్య కృపలానీ, శ్రీయుతులు అటల్‌బిహారీవాజ్‌పాయ్, ఎస్. ఎం. జోషీ, ఎస్. ఎన్. ద్వివేది, ప్రాంపెజర్ హీడేన్‌ముఖర్జీ, జార్జి ఫెర్నాండెజ్ మొదలైనవారు ఉన్నారు.

పదు నాలుగు సంవత్సరాలపాటు పోర్చుగీసు జైళ్ళలోగడపి, భారతదేశానికి తిరిగి వచ్చిన శ్రీ రనడేకి శ్రీ చవాన్ స్వాగతం చెబుతూ, యువతరానికి శ్రీ రనడే ప్రతినిధి అనీ, యువజనులను సరియైన మార్గంలో నడవగలరన్న ఆశాభావాన్ని ఆయన తన సీనియర్లకు కలిగించారనీ అన్నారు. ఈ సందర్భంలో ఆయనకు తమ సహకారమేమైనా కావలసివస్తే అందజేయగలమని తెల్పారు.

శ్రీ రనడే ప్రసంగిస్తూ, భారతదేశానికి సంపూర్ణమైన స్వాతంత్ర్యం వచ్చినట్లు తాను భావించడం లేదన్నారు. "మనం సంపాదించినది కేవలం రాజకీయ స్వాతంత్ర్యం మాత్రమనీ—దారిద్ర్యం, క్షుద్బాధ, దారిద్ర్యం, వ్యాధులవంటి అనర్థాలపై మనం ఇంకాపోరాటం కొనసాగించవలసివున్నది. ప్రతివ్యక్తికి చౌకగా ఆహారం, ఇళ్లు, వస్త్రాలు లభించేవరకు మన స్వాతంత్ర్యం పరిపూర్ణమైనదికాదు" అని ఆయన అన్నారు.

ఇప్పటికీ పోర్చుగీసు కైదులో మగ్గుతున్న పరాంక గోవా యోధుడు డా. మసెరెన్‌హాన్‌ను విడుదలచేయించేందుకు తాయశక్తులా కృషిచేయవలసిందని ప్రజలకు, ప్రభుత్వానికి శ్రీ రనడే విజ్ఞప్తి చేశారు.

"మనం క్రమబద్ధమైనపద్ధతిలో పనిచెయ్యడంకు అనుకూలంగా అంతర్జాతీయ అభిప్రాయాన్ని సృష్టించగలిగితే, ప్రపంచసంస్థల అభిమతాన్ని పోర్చుగల్ శిరసావహించకతప్పదు. డా. మసెరెన్‌హాన్‌ను విడుదల చేయించి, పోర్చుగీసురైదులో మరణించకుండా ఆయనను కాపాడినవారమవుతాం. డా. మసెరెన్‌హాన్ వయస్సు 70 సంవత్సరాలు. గుండెజబ్బుతో బాధపడుతున్నారు" అని రనడే వివరించారు.

పోర్చుగల్‌నుంచి తమ విడుదలను ప్రస్తావించి, భారత ప్రజానీకం ఆఫ్రికన్ స్వాతంత్ర్య యోధులు, సామ్రాజ్యవాదంతో పోరాటం జరుపుతున్న అంతర్జాతీయ సంస్థల కృషి ఫలితంగానే తమకు స్వాతంత్ర్యం లభించిందని ఆయన చెప్పారు.

మాతృదేశంకోసం ప్రాణాలుపణ్డుతున్న ఆఫ్రికాస్వాతంత్ర్యయోధులతోపోర్చుగల్ ఎల్లకాలం పోరాటం జరుపజాలదని శ్రీ రనడే స్పష్టం చేశారు. వారికి మద్దతుగా ఏదో ఒక విధమైన ఉద్యమాన్ని ప్రారంభించాలని తాము తలపెట్టామన్నారు.

ఈ మార్గాన్ని సూచించినట్టు ఒక ప్రతినిధి చెప్పారు.

ఉదయం 8 గంటలకు తూర్పు జర్మనీ సైనికులు ఓడ్డుపై ఇనుపకడ్డీలు, తీగలు అడ్డంగా పుంచి, వాటివెనుక తుపాకులతో నిలచి వున్నారు. మధ్యరాత్రి అంత రాకపోకలు సామాన్యంగా సాగాయి.

బెర్లిన్‌కు, పశ్చిమజర్మనీ సరిహద్దులకు మధ్య సంధానపు మార్గం 110 కిలోమీటర్లు పొడుగైన సైన్యం సంచలనం దృష్ట్యా రహదారి మూసివేసినట్టు ఒక రష్యన్ అధికారి చెప్పారు.

ఇది ఇలా వుండగా, బెర్లిన్ సంక్షోభంపై ఐరోపా ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనడానికి అవసరమైన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని పశ్చిమజర్మనీ, అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్‌లు మధ్యరాత్రి నిశ్చయించినవి.

పశ్చిమజర్మనీ ఛాన్సలర్ కిసింగర్ మధ్య బాన్‌లో అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్ రాయబారులలోను, రష్యన్ రాయబారితోను జరిపిన చర్చల అనంతరం పై ప్రకటన వెలువడింది. ఏమి చర్యలు తీసుకొంటున్నదీ ఈ ప్రకటన సూచించలేదు.

ఇజ్రేల్ ప్రధానిగా గోల్డా మెయిర్

లేబర్‌పార్టి మంత్రుల సిఫారసు

జెరూసలేమ్, మార్చి 3: ఇజ్రేలీ ప్రభుత్వంలోని లేబర్‌పార్టీ మంత్రులు ప్రధాన మంత్రి పదవికి తమ అభ్యర్థిగా 70 సంవత్సరాల వయస్సుగల మాజీ విదేశాంగమంత్రి శ్రీమతి గోల్డా మెయిర్‌ను ఎంచుకొన్నట్లు పార్టీకి చెందిన అధికారవర్గంవారు గతరాత్రి ఇక్కడ తెలియజేశారు.

మిశ్రమ ప్రభుత్వంలోని 13 మంది లేబర్ మంత్రులను పంపకపోవుల కోసం తత్కాలిక ప్రధాని జనరల్ యిగాల్ అలాన్ గతరాత్రి సమావేశపరచినట్లు, ఒకరు మినహా మిగతా మంత్రులు అందరూ ప్రధానివదికి శ్రీమతి మెయిర్ పేరును సిఫారసు చేయడానికి అంగీకరించినట్లు, ఈ వర్గాలవారు పేర్కొన్నారు.

శ్రీ రిచర్డ్ నిక్సన్ ఐరోపా యాత్రవిజయవంతంగాపూర్తి

పశ్చిమాశియా సంక్షోభంపై అగ్ర రాజ్యాల సభకు పునాదులు పడ్డట్లు వెల్లడి

పారిస్, మార్చి 3. వారం రోజులపాటు జరోపాలో చేసిన పర్యటన ముగించుకొని అమెరికా అధ్యక్షుడు శ్రీ రిచర్డ్ నిక్సన్ నిన్న పారిస్‌నుంచి స్వదేశానికి బయలు దేరారు.

ఈ పర్యటన పశ్చిమాసియా సంక్షోభంపై ఆధ్యతనశాఖిలో 4 అగ్ర రాజ్యాల సమావేశానికి పునాదులు వేసిందని భావింపబడుతున్నదని అమెరికా అధ్యక్షుని పర్యటన విజయవంతమైనదనిగా ఒక అమెరికన్ పేర్కొన్నారు.

రష్యా, ఫ్రాన్స్, బ్రిటన్, అమెరికాల సమావేశం భద్రతామండలి, నియమావళి కనుగుణంగానే ఏర్పాటుచేయటం జరుగుతుందని, ఈ అగ్రరాజ్యాల సమావేశానికి త్వరితంగా ఏర్పాట్లు సన్నాహాలు చేయదానికి అనుపూర్వరంలో అమెరికా విదేశాంగమంత్రి విలియం రోజర్స్ వాషింగ్టన్‌లో రష్యన్ రాయబారి అనాటోలీ డ్రోబ్రోనిన్‌ను కలుసుకొంటారని అమెరికన్ అధికారులు పేర్కొన్నారు.

బెల్జియం, బ్రిటన్, పశ్చిమ జర్మనీ ఇటలీ, ఫ్రాన్స్‌లలో పర్యటించడం ద్వారా శ్రీ నిక్సన్ పశ్చిమాసియా క్లిష్ట సమస్య కొక ఆమోదపూర్వక పరిష్కారం లభించగలిగారని అంటున్నారు.

పి.టి.ఐ. ప్రత్యేక విలేఖరి ఇంకా ఇలా వ్రాస్తున్నారు: మిత్ర రాజ్యాలతో సంబంధ బాంధవ్యాలను చక్కబరచి, కొత్త విదేశాంగ విధానానికి 'మార్గం' వేయడానికిగాను శ్రీ నిక్సన్ చేసిన వారం రోజుల పర్యటనానంతరం అమెరికా అధ్యక్షులు శ్రీ నిక్సన్ తిరుగు ప్రయాణం ప్రారంభిస్తున్నారు.

ఫ్రాన్స్ అధ్యక్షుడు డిగోల్‌తో 7 గంటల సుదీర్ఘ చర్చ జరిపిన శ్రీ నిక్సన్ పారిస్‌లోపే నాయకునితో ఇంతసేపు చర్చించలేదు. కేవలం 7 గంటలసేపు చర్చ జరిగిందనేగాక అనేక విషయాలు నిర్మొహమాటంగా చర్చింపబడటం చేతనే ఈ సమావేశం ముఖ్యమైందని అంటున్నారు. కాని సమావేశంలో ప్రతిపాదనాంశాలు రహస్యాలుగానే ఉన్నాయి. కారణం అభిప్రాయభేదాలు "అనేకం ఉండబోవనీ ఆనుకుంటున్నారు. ఉభయతారకమైన సంయోగాల కోసం శ్రీ నిక్సన్, శ్రీ డిగాల్‌ను ఆయన ప్రభుత్వ సహచరులను అవకాశం కాగానే అమెరికా రమ్మని ఆహ్వానించారు. ఈ ఆహ్వానాన్ని శ్రీ డిగాల్ స్వీకరించారని అవకాశం రాగానే బహుశా వచ్చే జనవరిలో అమెరికా రాగలమన్నారని తెలియవచ్చింది.

మార్చి 5వ తేదీన కేరళ ఎన్. జి. వోల ఆందోళన

త్రివేంద్రం, మార్చి 3: అనర్హుల ప్రవేశదికినా వేలం పాటజాబులు చేయాలన్న మార్గం ప్రకారం వేలన నిర్ణయిక సంఘం ఏకనాలను నిర్ణయించకపోతే సామూహిక ఆందోళన కొనసాగించగలమని కేరళ ఎన్. జి. వోల సంఘం అధ్యక్షుడు శ్రీ పద్మనాభన్ నిన్న విలేఖరుల సమావేశంలో స్పష్టం చేశారు.

పబ్లికుపర్యుమంత్రి శ్రీ శీలం సిద్ధారెడ్డి నిన్న పల్లగొండలో ఒక బహిరంగ సభలో ప్రసంగించడానికి వెళ్ళగా, విద్యార్థులు ఆ సభను ప్రశాంతంగా కొనసాగనివ్వలేదు.

తెలంగాణా ప్రజల మహాసభ సమావేశకర్త శ్రీ ఎ. మదన్‌మోహన్, ఉస్మానియా విశ్వవిద్యాలయం విద్యార్థుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ మల్లికార్జున్‌సమిష్టిగా ఒక లేఖలో నేడు శాసనసభ సమావేశానికి హాజరు రావద్దని శాసన సభ్యులందరికీ విజ్ఞప్తి చేశారు.

రేపు తెలంగాణా బంద్‌ను ప్రశాంతంగా పాటించవలసిందని శ్రీ మదన్‌మోహన్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆంధ్రులు తిరిగి వెళ్లాలని కోరుతూ నగరంలో గోడలకు అంటించబడిన పోస్టర్లతో తమకు సంబంధం లేదని ఆయన చెప్పారు.

అయితే ఉస్మానియా విశ్వవిద్యాలయ విద్యార్థిసంఘం తరపున మాట్లాడే హక్కు తమకు కలదని శ్రీ మల్లికార్జున చెప్తున్నవాదాన్ని, ఆ సంఘం అధ్యక్షుడు నిరాకరించారు. ప్రత్యేక తెలంగాణా పిలుపును తమ సంఘం వ్యతిరేకిస్తున్నదని ఆయన చెప్పారు.

ఆయనప్పటికీ ఉస్మానియా విశ్వవిద్యాలయం విద్యార్థి సంఘానికి చెందిన 14 మంది సభ్యులు ప్రత్యుత్తరమిస్తూ అధ్యక్షుడు ఏర్పాటు చేసిన సమావేశం విద్యార్థి సంఘం నియమావళికి విరుద్ధమన్నారు. అలాంటి ప్రకటనవల్ల పొసిపోవద్దని విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు.

కేంద్రంనుంచి రాష్ట్రాలకు బదిలీ కానున్న ఆదాయం

1969-70 లో 1845 కోట్ల రూపాయలు

న్యూఢిల్లీ, మార్చి 3:

1969-70 సంవత్సరానికి గాను కేంద్ర ఆదాయ వనరులనుంచి మొత్తం 1845 కోట్ల రూపాయలు రాష్ట్రాలకు బదిలీ అవుతాయి. కాని యీ మొత్తంలో రాష్ట్రాలు కేంద్రానికి చెల్లించవలసిన మొత్తాలు 538 కోట్ల రూపాయల దాకా వున్నాయి కనుక, మొత్తంమీద రాష్ట్రాలకు బదిలీ అయ్యే ఆదాయం 1307 కోట్ల రూపాయలవుతుంది.

ఈ ఏడాది రాష్ట్రాలకు అందుతున్న ఆదాయం బదలాయింపు 14 కోట్ల రూపాయలు మాత్రమే. లోగడ కన్నా ఎక్కువ అయినా పోయినేడాదికన్నా 1969—70 సం. లో ప్రణాళిక, ప్రణాళికేతర సహాయాలను ఇచ్చే పద్ధతి ఉభయత్రా ఎక్కువ మంజూరులు పొందే అవకాశాలను కల్పించుతుంది.

రాష్ట్రాలు 1969—70 సంవత్సరంలో బస్‌కం లాక్సులో ఎస్టేట్ డ్యూటీ, యూనియన్

ప్రత్యేక తెలంగాణా వాదం స్వార్థపరుల యోచన

విద్యార్థి నాయకుడు రవీంద్రనాథ్ వివరణ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 3: తమ రాజకీయ ప్రయోజనాల కోసం కొందరు స్వార్థపరులు ప్రత్యేక తెలంగాణా నినాదాన్ని రేపుతున్నారని ఈ వేర్పాటు ఉద్యమాన్ని బలపరచవద్దని ప్రజలకు, ప్రత్యేకించి విద్యార్థులకు శ్రీ రవీంద్రనాథ్ విజ్ఞప్తి చేస్తున్నారు.

తెలంగాణా రక్షణల అమలుకోసం ఖమ్మంలో నిరాహారదీక్ష కొనసాగించి ఉద్యమాన్ని వెలుగులోకి శ్రీ రవీంద్రనాథ్ తెచ్చారు. ఈ ప్రత్యేక తెలంగాణా ఉద్యమం వల్ల ఉస్మానియా విద్యార్థులలో చీలిక వచ్చిందన్నారు.

రక్షణల అమలుకు ప్రభుత్వం ఉత్తర్వు యిచ్చినతరువాతవిద్యార్థినాయకులుతదితరులు హామీలు యిచ్చిన తరువాత జనవరి 22 వ తేదీన తమ నిరాహార దీక్ష విరమించడం జరిగినదని జనసంగమలలో ఆయన పేర్కొన్నారు, మంత్రి శ్రీ సిద్ధారెడ్డి తదితర జిల్లా నాయకులు ఆ సభలో ప్రసంగించారు.

అభినవక్ష సమావేశంలో బచ్చిందంపై వంతకాలు చేసిన తరువాత దానికిగల విలువను త్రోసివేస్తుతూ ఆంధ్ర ఈశ చేయవలసిందని ఆంధ్ర విద్యార్థులను ప్రోత్సహించిన ప్రతిపక్ష నాయకులను శ్రీ రవీంద్రనాథ్ విమర్శించారు.

రక్షణల ఉద్యమం మొదట ఖమ్మం జిల్లాలో ప్రారంభమైనదని, ఉద్యోగాలకు సంబంధించి తెలంగాణావారికి జరిగిన అన్యాయాలను అరికట్టడానికి మిగులు నిధులు వినియోగం మొదలయిన వాటికోసం ఆ ఉద్యమం జరిగిందని ఆయన చెప్పారు. ఆందోళన తరువాత కొనసాగితే కొందరు తమకు మంత్రి పదవులు లభ్యపడుతాయని భావించినట్టు ఉంది. దానిని దృష్టిలో పెట్టుకొని ప్రత్యేక తెలంగాణా ఉద్యమంగా రూపొందించారు అని అన్నారు.

రక్షణలు గట్టిగా అమలు జరిగే విధంగా చూడాలని అన్నారు. ప్రత్యేక రాష్ట్రం కావాలనే ఉద్యమంలో బ్యాంకు కలుగచేసికోకుండా ఉండినందుకు విద్యార్థి నాయకుడు శ్రీ రవీంద్రనాథ్ కూడా విజ్ఞప్తి చేశారు.

తెలంగాణా వాదన

శ్రీ మదన్ మోహన్ వివరణ

హైదరాబాద్, మార్చి 3: తెలంగాణా ప్రజల సమస్యలను చెందిన శ్రీ మదన్ మోహన్ విలేకరులతో మాట్లాడుతూ మద్రాసు నుంచి ఏ కారణాల వల్లనైతే ఆంధ్ర వేరు రాష్ట్రం కోరుతున్నారో అదే కారణాలు వేర్పాటును కోరుతున్నది అని అన్నారు.

[illegible] ఆయన అంగీకరించలేదు. పబ్లిసిటీ కమిటీ వేరే తెలంగాణా రాష్ట్రం కుదరగల అవకాశాలను అంగీకరించింది అని శ్రీ మదన్ మోహన్ అన్నారు.

చంద్రారెడ్డి సంఘం నివేదిక

125మంది ఎం.పి.ల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మార్చి 3: ఆంధ్రవిశ్వవిద్యాలయ అవతావాన్ని భారతీయ విద్యాపీఠంపై చంద్రారెడ్డి సంఘం సమర్పించిన నివేదికను పునఃపరిశీలించి, దానిని విస్తరణ ఖర్చును ప్రభుత్వమే తిరిగి భరించాలని కోరుతూ పార్లమెంటులోని వివిధపార్టీలకు చెందిన 125 మంది సభ్యులు కేంద్రవిద్యాశాఖమంత్రి డాక్టర్ వి. కె. ఆర్.వి.రావుకు ఒకవిజ్ఞాపనపత్రం సమర్పించారు.

విద్యాపీఠంవారు సమాధానం చెప్పుకోవటానికి అవకాశం యివ్వకుండానే చంద్రారెడ్డి సంఘం నివేదికపై కేంద్ర విద్యాశాఖ నిర్ణయం తీసుకోవటం తగదని వారు తమ పత్రంలో పేర్కొన్నారు.

చంద్రారెడ్డి సంఘం నివేదిక సమగ్రంగా పరిశీలించి విద్యాపీఠంలోని అసమర్థతలను రద్దు చేయటంపై వారు తీవ్ర ఆందోళన వెలిబుచ్చారు.

వివిధ రంగాలపై ప్రముఖులు లేవనెత్తిన విశ్వనాథం, నాథపాయ్, బంగారు బాబ్రకు, కె. ఎల్. గుప్త, మధురిమాయ్ ప్రభృతులు సంతకాలు చేశారు.

తెలంగాణా "బంద్"

(1 వ పేజీ తరువాయి)

జాగ్రత్తా చర్యగా నిర్బంధంలోకి తీసుకున్నారు. అరెస్టు చేయబడిన విద్యార్థులలో ఉస్మానియా విశ్వవిద్యాలయం విద్యార్థి సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ మధుసూదనరెడ్డి కూడా ఉన్నారు.

జంట నగరాలలో 'బంద్' కార్యక్రమం పాక్షికంగా విజయవంతమైనట్టు యు.ఎన్.ఐ ప్రతినిధి పేర్కొన్నారు.

ప్రత్యేక తెలంగాణను కోరుతూ తెలంగాణా ప్రజాసమితివారు, ఉస్మానియా విశ్వవిద్యాలయ విద్యార్థులలో ఒక వర్గంవారు ఇచ్చిన 'తెలంగాణా బంద్' పిలుపు సంపూర్ణంగా నేటర్థుడ ఒక రోజు రవాణా సంస్థ బస్సులు నిస్తుపెట్టారు.

తెలంగాణా బంద్ సంపూర్ణంగా నేటికదయం

(మిగతా 5 వ పేజీలో)

విజయవాడ బస్సులు

విజయవాడ, మార్చి 3: తెలంగాణా బంద్ దృష్ట్యా నేటి ఉదయంనుంచి రాత్రి వరకు హైదరాబాద్‌కు ఎస్.టి.సి. బస్సులు నడవలేదు. అలాగే హైదరాబాద్‌నుంచి రావలసిన [illegible]

వర్తమాన పరిస్థితి చర్చ

శాసనసభలో 7 న ఏర్పాటు

హైదరాబాద్, మార్చి 3: రాష్ట్రంలో వున్న వర్తమాన పరిస్థితిని చర్చించాలని కొందరు ప్రతిపక్ష సభ్యులు యిచ్చిన తీర్మానాలపై మార్చి 7 వ తేదీ మధ్యాహ్నం 3 గంటలనుంచి 7 గంటలవరకు చర్చ ఏర్పాటు చేశామని సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి నేడు శాసనసభలో ప్రకటించారు.

కొందరు కమ్యూనిస్టుసభ్యులు, సోషలిస్టు సభ్యులు మరికొందరు మంత్రివర్గంలో అవిశ్వాసాన్ని వెల్లడిస్తూ తీర్మానాలు పంపారని అన్నారని, అవి యింకా తమకు అందలేదని, అవిశ్వాస తీర్మానం ప్రతిపాదించడానికి తగినంత మంది సభలో నిలబడినట్లయితే 8, 9 తేదీలలో, దానిపై చర్చ జరుగడానికి అవకాశం యిస్తామని, సభాకార్యక్రమం సలహాసంఘం అందుకు అంగీకరించిందని సభాపతి అన్నారు.

ప్రతిపక్ష నాయకులు శ్రీ బచ్చన్న సత్యనారాయణ ప్రాధాన్యంగల అంశంగా ప్రభుత్వం శాంతిభద్రతలు రక్షించలేక పోయిందని తెచ్చిన తీర్మానంపై చర్చకు తాము అంగీకరించామని, సభాపతి అన్నారు. ప్రజల ప్రాణాలను, ఆస్తులను ప్రభుత్వం రక్షించలేకపోయిందని, కూడా శ్రీ బచ్చన్న తమ తీర్మానంలో ఉదహరించారని సభాపతి అన్నారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య యిచ్చిన తీర్మానంలో ప్రభుత్వం శాంతిభద్రతలను రక్షించలేకపోయిందని, ప్రజల ప్రాణ, ధనాలు, ఆస్తులను రక్షించలేకపోయిందనీ వారందరికి సానుభూతి తెలుపుతున్నామని ఉదహరించారు. వెంటనే ప్రభుత్వం చేసిన ఏర్పాట్లు, జరిగిన సంఘటనలను విచారించడానికి ఒక సంఘాన్ని వేయాలని, ఆ సంఘంవారు మూడు నెలలోగా తన నివేదికను సమర్పించాలని వారు కోరారని సభాపతి చెప్పారు.

శ్రీ కాజ రామనాథం మరికొందరు తీర్మానాలు కూడా ఇచ్చారని చెప్పారు. శ్రీ రావి పాటి మహానంద ఒక తీర్మానం పంపారని చెప్పారు. శ్రీమతి జి. ఈశ్వరీబాయ్ కూడా తీర్మానాలు యిచ్చారని చెప్పారు. మార్చి 10న అదనపు బడ్జెట్ ప్రతిపాదనను ప్రవేశపెడతారని, 5 రోజులపాటు బడ్జెట్‌పై చర్చజరుగుతుందని, 15 వ తేదీన వోటుతీసుకుంటారని, 17 వ తేదీన బడ్జెట్ ఆంచనాలపైన, 18 వ తేదీన ద్రవ్యవినియోగాలపైన చర్చజరుగుతుందన్నారు.

శ్రీ కె. బుచ్చిరాయుడు (ఎస్. ఎస్. పి) [illegible] ఇండిపెండెంట్‌ల సవరణ [illegible] స్థానం ఏర్పాటు చేయవలసిందిగా వ్రాశారని సభాపతి తెలిపారు.

ప్రతిపక్షాల వాదన

(1 వ పేజీ తరువాయి)

తగులబడి పోతుంటే నీరో ప్రభువు ఫిడేలు వాయించుకొన్నట్లుగా ముఖ్యమంత్రి పాలన వున్నదన్నారు.

ప్రతిపక్షాల నిష్క్రమణ అనంతరం ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ సి. వి. కె. రావు లేచి తన నిరసన తెలపడానికి ఉద్యుక్తులు కాగా సభాపతి అనుమతి నిరాకరించారు. అయినా శ్రీ రావు తెలియచేయలేదు. సభ్యుని వ్యాఖ్యలను రికార్డు చేయబోమని సభాపతి అన్నారు.

అయితే ఆ తర్వాత ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ టి. లక్ష్మారెడ్డి, శ్రీ రావు మాట్లాడడానికి అనుమతించారు. ఆ సభ్యులు ముఖ్యమంత్రి నిరంకుశ పాలనను విమర్శించి నిష్క్రమించారు.

తొలుత, ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య మాట్లాడుతూ, ప్రస్తుత సమావేశాన్ని ఏర్పాటు చేయడం, అదెందుకు మార్చడం సక్రమంగాను, రాజ్యాంగబద్ధంగాను లేదని వాదించారు.

అసలు వార్షిక బడ్జెట్‌ను సమర్పించడానికి రాజ్యాంగంలోని 202 వ అధికరణం అవకాశమిస్తున్నదని, కాగా ప్రత్యేక పరిస్థితి మాత్రమే ఏదీలేదు కాబట్టి రాజ్యాంగంలోని ఎక్కౌంట్‌పై వోటింగు తీసుకునేటప్పుడు 206 వ అధికరణం అవకాశమిస్తున్నదని ఆయన చెప్పారు. అలాగా ఏవైనా ప్రత్యేక పరిస్థితులున్నట్లయితే వాటిని ఇచ్చిటంగా పేర్కొనవలసి వున్నదన్నారు.

ఫిబ్రవరి 14వ తేదీ సమావేశపు ఏర్పాటుపై జారీచేయబడిన నోటీసులో 1969--70 సంవత్సరపు బడ్జెట్‌పై చర్చజరుగుతుందని స్పష్టంగా పేర్కొనబడిందని సమావేశం నేడు వాయిదా పడినప్పుడు అదెందుకు కూడా మార్చు చేశారని, ఇది సక్రమ పద్ధతి కాదని, రాజ్యాంగ సహితం కూడా కాదని ఇతర ప్రతిపక్ష సభ్యులు అన్నారు.

సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి మాట్లాడుతూ, ఫిబ్రవరి 14 వ తేదీన శాసనసభ సమావేశాన్ని ఏర్పాటుచేసే నిర్ణయం తనకు తెలియకుండా జరిగిందని, ఆ సమయంలో తాను అస్వస్థతతో వున్నానని చెప్పారు.

అయితే ఉపసభాపతికి తాను ఈ అధికారాలను నిర్దిష్టంగా ఇవ్వకపోతే శాసనసభను పిలవడంలో ఆయిన తన అధికారాలను వినియోగించవలసిందని సభాపతి అన్నారు.

ప్రస్తుతానికి సక్రమం కాదని రాజ్యాంగ బద్ధం కూడా కాదని శ్రీ బి. వి. సుబ్బారెడ్డి చెప్పారు. అయినా శాసనసభను ఫిబ్రవరి 14 నుంచి మార్చి 3 వ తేదీకి వాయిదా వేయడానికి ప్రభుత్వం నిశ్చయించినప్పుడు తనతో ముందుగా సంప్రతించి, తన అనుమతి పొందిన దని ఆయన తెలిపారు.

సభాపతికి తెలియనప్పుడు, ఫిబ్రవరి 14వ తేదీ సమావేశానికి హాజరుకావలసిందిగా ఏవిధంగా తమకు నోటీసులు జారీ చేయబడినదని సభ్యులు ప్రశ్నించారు.

ఈ విషయమై తాను రాష్ట్ర శాసనసభ కార్యదర్శినుంచి వివరాలు కోరానని, లేఖ [illegible] సభాపతి సమాధానమివ్వలేదు.

తెలంగాణా శాసన సభ్యుల ఆల్టిమేటమ్

హైదరాబాదు, మార్చి 3: 52 మంది తెలంగాణా శాసన సభ్యులు నేడు కరీంనగరంలో సమావేశమై జనవరి 19 న అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయడం అసలు జరపడానికి మార్చి 15 వ తేదీ లోగా నిర్ణయించాలని తెలియచేయడమైంది. లేకపోతే తెలంగాణాకు చెందిన 9 మంది మంత్రులు రాజీనామా చేయాలని కోరడానికి వీరు నిశ్చయించుకున్నారు.

బెంగుళూరులో 5 గురు పోలీసుల అరెస్ట్

బెంగుళూరు, మార్చి 3: ఇక్కడి విల్సన్ గార్డెన్స్ పోలీసు స్టేషన్ పరిధిలో ఒక వ్యక్తిని హత్య చేశారన్న ఆరోపణపై నలుగురు పోలీసు కానిస్టేబుల్స్‌ను అరెస్టు చేశారు. వీరిలో ఇద్దరు హెడ్ కానిస్టేబుల్స్.

పై పోలీసు స్టేషన్ వద్ద గల ఒక చెట్టు క్రింద మొన్న రాత్రి జూదం ఆడుతున్న ఒక గుంపును అప్పుడు కాపలావున్న పోలీసు హూనుని, లతడు వెంటనే పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి జూదగాండ్రను అరెస్టు చేయడానికి మరో ఇద్దరు కానిస్టేబుల్స్‌ను తీసుకు వెళ్లాడు. అంత ఉపయు ఏర్పాట్ల మధ్య కొట్లాట జరిగింది.

నిన్న ఉదయం ఆ ప్రాంతంలో అమర్ అనే వ్యక్తి శవం కనిపించింది. ఈ వ్యక్తి గత రాత్రి జూదం ఆడిన గుంపులోని వారు.

పోలీసు ఉన్నతాధికారులు ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. అనుమానంపై ఐదుగురు పోలీసులను అరెస్టు చేశారు.

బడ్జెట్ ధోరణి: విభిన్న వ్యాఖ్యలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 3: శ్రీ గౌతు లచ్చన్న: బడ్జెట్ వాస్తవంగాలేదు. దివాళాకోరుతనాన్ని చూపిస్తున్నది. ఆరు మాసాలకే బడ్జెట్ మరో పెట్టడం తీవ్రంగా ఆక్షేపించదగినది.

శ్రీ తరిమెల నాగిరెడ్డి: ప్రభుత్వం విఫలమైంది. విఫలానికి తగిన అదును వచ్చింది. ప్రభుత్వాన్ని లక్ష్యించాలి.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు: ఇది బడ్జెట్ అనడానికి వీలులేదు. ముఖ్యమంత్రిగారి ఆదేశిత మనుకున్నకు ఇది ప్రతిబింబం.

శ్రీ టి. నరసింహారెడ్డి: నాలుగవ ప్రణాళిక వార్షిక బడ్జెట్‌కూడా పూర్తిగా ప్రవేశపెట్టలేని స్థితిలో ప్రభుత్వం వచ్చింది.

శ్రీ లక్ష్మీదాస మాధవరావు: ప్రాంతీయ అసమానత్వం కృత్రిమం. అక్రమం. బడ్జెట్ యదార్థ పరిస్థితికి నిదర్శనం కాదు.

శ్రీ వావిలి గోపాలకృష్ణయ్య: బడ్జెట్ యదార్థ చిత్రం కాదు. పోటుపాటు కు హెచ్చుగా ఇచ్చి ఉండాలిసింది.

శ్రీ బెజవాడ పాపిరెడ్డి: బ్రహ్మానందరెడ్డి కాదు బ్రహ్మదేవుడు వచ్చినా ఆంధ్రప్రదేశ్‌ను రక్షించలేడన్నట్లు ఉంది.

డాక్టర్ టి.ఎస్. మహంతి: ఏముంది చెప్పడానికి ?.

శ్రీ జంగారెడ్డి: జనవరి 19 ఒప్పందం అమలుకాలేదు. ఫిబ్రవరి 28 వెళ్లిపోయింది. మంటలో ప్రభుత్వం అట్టర పోయినట్లయింది.

శ్రీ వి. రామారావు: ఆర్థిక పరిస్థితి నానాటికి తీసికట్టుగా ఉంది.

శ్రీ ముగ్దుం మొహియుద్దీన్: దీనిని బడ్జెట్ అనలేదు. ఆశలు, ఆదర్శాలు.

శ్రీ వై.వి. కృష్ణారావు: అప్పులు, పరిష్కారం దూరమైన సమస్యలు.

శ్రీ కె. లోకయ్య: అంటా గందరగోళం. అసమర్థత.

శ్రీ గా. ముత్యాలరెడ్డి: జూనియర్ కళాశాలల ఏర్పాటు సంగతి కనిపించదు.

శ్రీ ప్రగడ కోటయ్య (కాం.): చేసిన పరిశ్రమను ప్రభుత్వం ఇంకా నిర్లక్ష్యం చేస్తున్నది.

అమలాపురం కళాశాల మార్చిన సవరణ: ప్రారంభం

అమలాపురం, మార్చి 3: జనవరి 3 నుంచి మూసివేసివున్న ఎస్. కె. బి. ఆర్ కళాశాల మార్చి 5న తెరువబడుతుంది. కళాశాల విద్యార్థి సంఘం అధ్యక్షుడు శ్రీ చిట్నూరి శివాజీ, సంఘం కార్యవర్గం మొన్నసమావేశమై 5 నుంచి తరగతులకు విద్యార్థులు హాజరు కావాలని నిర్ణయించినదని తెలిపారు.

ఆందోళన అవసరంలేదు

నిజామాబాద్ నాయకుల విశ్వాసం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 3: నిజామాబాద్‌లోనికి చెందిన శాసన సభ్యులు అయిదుగురు జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ కె. ఆర్. రాజారెడ్డితో మరి కొందరు నాయకుల తెలంగాణా రక్షణలకు సంబంధించి ఎట్టి ఆందోళన జరుపవలసిన అవసరం లేదని నిజామాబాద్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి పట్ల తమకు పరిపూర్ణ విశ్వాసం కలదని వారు పేర్కొన్నారు. తెలంగాణా రక్షణల అమలుకు సంబంధించి లుప్తమైన పరిమితులలోనూ ప్రజలకు విశ్వాసం కలదన్నారు.

న్యాయసమ్మతమైన హక్కులకు పరిరక్షణ కలదని, లోపాల సవరణ జరుగుతుందని రాష్ట్రసమైక్యతకు కృషి జరుగుతుందని వారు సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు.

నిజామాబాద్ నాయకులు ముఖ్యమంత్రిని కలుసుకొని తెలంగాణా రక్షణల సందర్భంగా నిజామాబాద్ జిల్లాలో ఉత్పన్నమైన పరిస్థితిని ప్రజలలోగల ఉద్యోగాలు ఆశాభావాలను వివరించారు.

శ్రీయులలంగ్యూనాయకుడు గౌరెడ్డి, భూమారావు, విఠల్‌రెడ్డి, కె. వి. గంగాధర్ ఎం. ఎల్. ఎ.లు, శ్రీ లింబారెడి, ఎం. ఎల్. సి., జిల్లా కాంగ్రెసు కార్యవర్గం సభ్యులు సమితులు అధ్యక్షులు, వైస్ చైర్మన్ అధ్యక్షుడు శ్రీ కె. ఆర్. రాజారెడ్డి, కామారెడ్డి సమితి అధ్యక్షుడు శ్రీ రాజారెడి, ఉపాధ్యక్షుడు శ్రీ రాజేశ్వరరావు భీంగల్ సమితి అధ్యక్షుడు గోవిందరెడ్డి, బన్సువాడ సమితి అధ్యక్షులు శ్రీ ఎస్. లింగయ్య గుప్త, నిజామాబాద్ పురపాలక సంఘం అధ్యక్షులు చంద్రశేఖరరావులు ముఖ్యమంత్రిని కలుసుకున్నారు.

పత్రికల ఆర్థిక సహాయ సంస్థ

ఏర్పాటుపై ప్రెస్‌కౌన్సిల్ చర్చ

న్యూఢిల్లీ, మార్చి 3: ఇబ్బందులకు లోనయ్యే చిన్న, మధ్యతరహా వార్తా పత్రికలకు ఆర్థిక సహాయం చేయడానికి తలపెట్టిన వార్తాపత్రికల ఆర్థిక సహాయసంస్థ ఏర్పాటుకు సంబంధించిన వివరాలను గురించి ప్రెస్ కౌన్సిల్ నిన్న పరిశీలించింది.

ఈ సంస్థ స్వరూపాన్ని గురించి, ఈ సంస్థ అనుసరించవలసిన విధానాలను గురించి కౌన్సిల్ తీసుకున్న నిర్ణయాలను త్వరలోనే ప్రభుత్వానికి అందజేస్తారు.

ఎత్తికా రచన నైతిక నియమాలను ఉల్లంఘించడానికి వచ్చిన అనేక ఫిర్యాదులపై ప్రెస్ సంఘం తీసుకున్న నిర్ణయాలను కౌన్సిల్ ధృవపరిచింది.

పారిస్‌లో విద్యార్థుల దాడికి సంబంధించిన వార్తల పాటు పాటోను ప్రచురించడంపై ఒక ఫిర్యాదు వచ్చింది. ఇలాంటి వార్తలు, పాటోలను భారతదేశంలోని విద్యార్థుల ఆందోళనపై ప్రభావం ఉంటుందని ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రపంచ ప్రాముఖ్యగల వార్తలను, పాటోలను ప్రచురించేటప్పుడు పత్రికలకు ఉన్నదని కౌన్సిల్ స్పష్టం చేస్తూ, ఫిర్యాదును తిరస్కరించింది.

బొంబాయిలోని ఒక సాహసపత్రికపై జరిగిన దాడి ఒక ఫిర్యాదు చేసింది. గాంధీజీని అవహేళన చేస్తూ, ఈ పత్రిక కొన్ని సంచికలలో పాటోలను, సమాచారాన్ని ప్రకటించిందనీ, అందు చెడుసంప్రదాయమనీ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆ పత్రిక సంపాదకుడు దర్యాప్తు సంఘంముందు హాజరై, మహాత్మా గాంధిని అవమానించిన చేయాలన్న తలంపు తమకు లేదని ఆ ప్రచురణలకు సంజాయిషీ వ్యక్తం చేశారు. ఈ ప్రచురణలపట్ల కౌన్సిల్ తమ అసంతృప్తిని వ్యక్తం చేసింది. కాని సంపాదకుడు సంతాపాన్ని వ్యక్తం చేసినందున చర్యనేమీ తీసికోరాదని నిశ్చయించారు.

---:o:---

మామిడిపండ్ల ఎగుమతి

గత 3 సం॥ లలో 123 శాతం పెరుగుదల

న్యూఢిల్లీ, మార్చి 3: గత మూడు సంవత్సరాలలోను భారత దేశం నుండి మామిడిపండ్ల ఎగుమతి బాగా పెరిగింది. ఈ కాలంలో 123 శాతం విలువగల పండ్లు ఎగుమతి అయ్యాయి.

1965—66 సంవత్సరంలో 8.5 లక్షల రూపాయల విలువ గల 636 టన్నుల పండ్లు ఎగుమతి కాగా, ఇది 1967—68 కి 18.19 లక్షల రూపాయల విలువ గల 1075 టన్నుల పండ్లు ఎగుమతిఅయ్యాయి.

ఈ మూడు సంవత్సరాల కాలంలో పాకిస్తాన్ కు [illegible] మామిడి పండ్లు ఎగుమతి కాలేదు. [illegible] మామిడి పండ్లను విరివిగా ఎగుమతి చేస్తున్నది.

వ్యవసాయానికి 24 కోట్లు

పరిశ్రమలకు 42 కోట్లు ఋణం

1968 సంవత్సరంలో స్టేట్ బ్యాంకుచే మంజూరు

బొంబాయి, మార్చి 2: వ్యవసాయాభివృద్ధి, పెరిగి, అద్వారా పారిశ్రామిక అభివృద్ధి సంభవించిన 1968లో స్టేట్ బ్యాంకు అన్ని రంగాలలోను చెప్పుకోదగిన పురోగతి సాధించినట్లు బ్యాంకు వార్షిక నివేదికలో పేర్కొన్నారు.

నేడు ఇచ్చిన విలేకరుల సమావేశంలో బ్యాంకు అధ్యక్షుడు శ్రీ డబేజాయ 1968 సంవత్సరపు బ్యాంకు వార్షిక నివేదికను విడుదల చేశారు.

పారిశ్రామికాభివృద్ధికి ఎగుమతులకు, లఘు పరిశ్రమలకు, వ్యవసాయరంగానికి, లఘుపరిశ్రమలకు తదితర రంగాలకు అవసరమైన ఋణ సౌకర్యాన్ని స్టేట్ బ్యాంకు కొనసాగించినట్లు వార్షిక నివేదికలో పేర్కొన్నారు.

భద్రతను మాత్రమే దృష్టిలో పెట్టుకోకుండ, ఉత్పత్తి, ఉపాధి దృష్ట్యా మాత్రమే బ్యాంకు ఋణం ఇవ్వాలన్న కొత్త విధానం అవలంబించటం 1968 సంవత్సరంలో ఒక ప్రముఖ పరిణామం అని ఆ నివేదికలో పేర్కొన్నారు.

ఆహార సంస్థకు, ప్రభుత్వ సంస్థలకు, మినహాయించి, వ్యవసాయరంగానికి 20 కోట్ల రూపాయల ఋణం ఇవ్వాలని గత సంవత్సరం పెట్టుకున్న లక్ష్యం సాధించబడింది. 1968లో వ్యవసాయరంగానికి స్టేట్ బ్యాంకు 24 కోట్ల రూపాయలు ఋణం ఇచ్చినట్లు శ్రీ డబేజాయ వివరించారు.

1967 సంవత్సరాంతానికి అయిదు పరిశ్రమలకు స్టేట్ బ్యాంకు మొత్తమ్మీద 108 కోట్ల రూపాయల ఋణం ఇవ్వగా, ఇది 1968 సంవత్సరాంతానికి 150 కోట్ల రూపాయలకు పెరిగింది.

1968 సంవత్సరంలో స్టేట్‌బ్యాంకు ప్రతిపాదిస్తూ ఇతర మొత్తాలు కలిపి 1061 కోట్ల రూపాయలకు పెరిగాయి. స్టేట్ బ్యాంకులో విదేశీమారకం ఖాతాలు 1968లో 55 శాతం పెరిగాయి.

గత ఏడాదిలో ప్రారంభించిన వ్యాపార విభాగాలలో 70 విభాగాలు 25 వేలకంటే తక్కువ జనాభా ఉన్న ప్రాంతాలలోని ప్రారంభించారు.

1968 లో గ్రామీణ ప్రాంతంలో దీపం తుమ్మనిలక్ష్యించడానికై సంచారకార్యాలయాలు ఏర్పాటు మొదలైన చర్యలు కైకొనబడిన విషయాలు ఆ నివేదికలో వివరించారు.

తమ ఆధ్వర్యం ఏర్పాటైన నాలుగు సంవత్సరాలలోను స్టేట్ బ్యాంకు సాధించిన పురోగతిని శ్రీ డబేజాయ వివరిస్తూ 1969 ఫిబ్రవరి ఆఖరుకు బ్యాంకు డిపాజిట్లు 1091 కోట్లకు పెరిగిందని తెలియజేశారు.

---:o:---

"పాక్ ప్రజలలో త్యాగనిరతి"

ఈద్ సందర్భంగా అయూబ్ ఖాన్ విజ్ఞప్తి

కరాచి, మార్చి 2: ప్రజలు ఐకమత్యంగా వుండి త్యాగనిరతితో పనిచేయాలని పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ ఈద్ పండుగ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. నాలుగు దాపులగా ఆందోళనలను అల్లకల్లోలానికి ఆలవాలమైన పాకిస్తాన్ శాంతి సందర్భంగా ప్రశాంతంగా వున్నది.

ప్రతిష్టాత్మకంగా అయూబ్‌ఖాన్ జరుపుతున్న చర్చలలో రుబురువు ప్రధాన నాయకులైన భుట్టో, మవులానా భాషానీలు పాల్గొనలేదు.

చైనా అనుకూలతత్వంగల తూర్పుపాకిస్తాన్ నాయకుడు భాషానీ, పశ్చిమపాకిస్తాన్ లో అతివాద తత్వంగల నాయకుడు భుట్టోలు రుబురువు సైనికాధికారి లాహోర్‌లో పిలుస్తుంటారు.

విద్యార్థులు కూడా ప్రభుత్వం తమ హక్కులకు అంగీకరించనిదే పట్టి చర్చలకు అంగీకరించకూడదు అనే పట్టుదలమీదే వున్నారు. భుట్టో విషయంలో మాత్రం అటు అనుయాయులు ప్రత్యర్థులు కూడా పాలెం సహకారాలు పెట్టినట్లు కనబడుతున్నది.

జైలునుంచి విడుదల కాగానే భుట్టో తాను ఒక బాధ్యత యుతమైన ప్రధానమంత్రి అయినట్టుగా మాట్లాడడమే, విదేశాలకు వ్యవహారాలపై ప్రత్యేక వ్యాఖ్యానాలు, దేశీయాంగ వ్యవహారాలపై ముఖభావ మొదలైన వన్నీ ప్రదర్శించారు. దీనిలో ఒక విద్యార్థి అన్నట్టు 'మేం కాస్త్రో' అధ్యక్షుడైనట్టు బింకం, మాకాన్ రాజకీయవేత్త దొరికాయి. అన్నమాటలే పరిశీలకులు ధృవీకరిస్తున్నారు.

అయితే భుట్టోవారు మాత్రం ప్రస్తుత అధికారాన్ని మార్చివేయాలి. రాజ్యాంగమార్పు ద్వారా లేదా విప్లవంద్వారా అన్నదే అంటూ జైలుకు వెళ్లడానికి ముందు ప్రస్తుత దుడుకు తనంమాత్రం అలని మాటలో లేదు.

సింధ్‌లోని హైదరాబాద్ పట్టణం పని తాలలో భుట్టో వ్యతిరేక ప్రదర్శనలు కూడా జరుగుతున్నాయి.

బెర్లిన్ పట్ల కమ్యూనిస్టుల యుద్ధోన్మాదం

జార్జి కిసింగర్ ఖండన

బాన్, మార్చి 3: బెర్లిన్ విషయంలో కమ్యూనిస్టులయుద్ధోన్మాదంఖచ్చితంగా కాదని పూర్వంలోలాగ వున్నదేనని పశ్చిమ జర్మనీ ఛాన్సలర్ కుర్ట్ జార్జి కిసింజర్ నిన్న స్టట్‌గార్ట్ నగరంలో మాట్లాడుతూ చెప్పారు.

బెర్లిన్‌లో పశ్చిమ జర్మనీ అధ్యక్షుని ఎన్నిక జరుగిదనున్నది కేవలం ఒక సాకు మాత్రమే నని, ఈ సాకులో కమ్యూనిస్టులు తమ యుద్ధోన్మాదాన్ని వెల్లడించుకుంటున్నారని కమ్యూనిస్టుల బెదిరింపులకు లొంగడానికి పశ్చిమజర్మనీ ఈ నాడు ఒంటరిగా లేదని ఆయన హెచ్చరించారు.

23 లక్షల జనాభా గల పశ్చిమ బెర్లిన్ ఉనికి అపాయంలో పుండడానికి ఆ నగరానికి స్వేచ్ఛగా రాకపోకలు జరుపడమే ప్రధానాంశమని ఆయన అన్నారు.

పశ్చిమ బెర్లిన్, మార్చి 3: బెర్లిన్‌కు తమ కోటలు జరిగే వివాహాలకు భద్రత చేకూర్చే బాధ్యత తమదేనని పశ్చిమ బెర్లిన్‌పట్ల బాధ్యత కలిగివున్న అమెరికా, బ్రిటన్, ఫ్రాన్సులు స్పష్టం చేశాయి హెచ్చరించాయి.

అమెరికా, బ్రిటన్, ఫ్రాంసు పౌర విమానాలు ప్రతి రోజు 100 సార్లు పశ్చిమ బెర్లిన్ మీదుగా ప్రయాణాలు చేస్తాయి. ఈ 100 ప్రయాణాలలో సైనిక విమానాల ప్రయాణాలు కూడా కలిసి వున్నాయి.

పశ్చిమ జర్మనీ పార్లమెంటు సభ్యులు బెర్లిన్‌నుకు విమానాలలో ప్రయాణం చేస్తే వారి లక్ష్యాలకు తాము బాధ్యులమైనట్లేనని ఆక్షేపించినట్లు [illegible] పశ్చిమ జర్మనీ పార్లమెంటు సభ్యుడు డి. పి. హాస్సెల్ బాన్‌నుంచి పశ్చిమ బెర్లిన్‌కు విమానంలో వచ్చారు.

సోవియట్ హెచ్చరిక ప్రభావం కనిపించడం లేదని ఆయన చెప్పారు. పశ్చిమజర్మనీ నుంచి పశ్చిమ బెర్లిన్ 175 మైళ్ల మేరలోపల వున్నది.

నిక్సన్‌తో సైగాన్ ఉపాధ్యక్షుని చర్చలు

'అద్భుతంగా' ఉన్నపని గుయెన్ కావో ప్రకటన

పారిస్, మార్చి 3: పారిస్ చర్చల అమెరికా అధ్యక్షుడు రిచర్డ్ నిక్సన్‌తో చర్చిణ విదేశాంశాల ఉపాధ్యక్షుడు గుయెన్ కావో నిన్న సమావేశమై వియత్నాం సమస్య గురించి 45 నిముషాల పాటు చర్చలు జరిపారు.

తమ సంభాషణలు 'అద్భుతంగా' సాగాయని గుయెన్ కావో విలేకరులతో అన్నారు.

నిక్సన్‌తో తాను జరిపిన చర్చలు పూర్తి సంతృప్తికరంగా వున్నవని ఆయన అన్నారు.

రిచర్డ్ నిక్సన్ అమెరికా అధ్యక్షుడు అయినప్పటి నుంచి తర్వాత సైగాన్ నాయకులతో జరుపబడిన చర్చలకు ఇదే ప్రథమ

గంటల పంచాంగం

శ్రీ శ్రీలకనామ సం. ఫాల్గుణ శు. పూర్ణిమ 1969 సం. మార్చి 4 మంగళవారం మంగ: పూర్ణిమ: ప. 10.47, పుష్య: రా. 11.0, వర్జ్యం: ఉ. 6.33 మొదలు 8.12 వరకు. తె. 6.17 మొదలు.

1969 సం. మార్చి 5 బుధవారం బుధ: పాడ్యమి : ప. 10.38, ఉత్తర: రా. 11.15, శ. వర్జ్యం: 7.53 వరకు.

ఆంధ్రపత్రిక

ఒకుటేయని యొవరించిన
నరవర యుత్రియము తన మనంబునవెసగు దా
నొరులకు నవి సేయుకునికి
నరాయణము పకమధర్మ పథముల శ్రేష్ఠన్
(మహాభారతము

శ్రీ శ్రీలకనామ సం. ఫాల్గుణ శు. పూర్ణిమ మంగళవారం

రెండు ప్రకటనలు: ఒక నిర్ణయం

—:o:—

ప్రత్యేక తెలంగాణా ఉద్యమాన్ని ఖండిస్తూ, తెలంగాణా రక్షణల ఖచ్చితమైన అమలును ఉద్ఘాటిస్తూ, ఆంధ్రప్రదేశ్ మంత్రి మండలిలోని 9 మంది తెలంగాణా మంత్రులలోను ఎనిమిది మంది కలసి ఒక ప్రకటన చేశారు.

ఆ తెలంగాణా మంత్రులలోనే ఇంకొకరైన శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ ఇంకో ప్రకటన వేరే చేశారు. ఆ అనంతరం శాసనసభా కాంగ్రెసు పక్ష కార్యవర్గం సమావేశంలో కూడా ఈ తెలంగాణా వాదం ఖండన జరిగి తెలంగాణా రక్షణలు సరిగ్గా అమలుజరపడానికి, ఆంధ్ర ఉద్యోగులు ప్రయోజనాలను కాపాడడానికి సత్వరచిత సమస్యలనుగురించి చర్చించి రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి సమగ్ర చర్యలు తీసుకోవాలన్న నిర్ణయం జరుపబడింది.

తెలంగాణా వ్యవహారాన్ని పునస్కరించుకొని సాగిన, సాగుతున్న ఉద్యమాల వ్యవహార సందర్భాన్ని దృష్టిలో పెట్టుకు చూస్తే, ఆ మంత్రుల ప్రకటనలు, ఈ కార్యవర్గం తీర్మానం అన్నీ కూడా తెలుగులో ఉన్న ఒకానొక సామెతను గుర్తుకు తెస్తూ ఉన్నాయి. అంటే ఈ ఉద్యమం ప్రారంభం అయిన వెంటనే ఈ మంత్రులు ఈ ప్రకటన ఎందుకు చేయలేదు? శాసనసభా కాంగ్రెసు పక్షం ఇంత ఆలస్యంగా సమావేశమై, ఇప్పుడు ఈ చర్చలు, నిర్ణయాలు జరపడం ఏమిటి? అంటే ఈ ఉద్యమ ప్రారంభంలోనే, అంటే జనవరిలో అఖిలపక్ష నాయకుల సభ మొదలైనవి జరిపిన వెంటనే శాసన సభను ఎందుకు సమావేశ పరచలేదు? 1965లో దేశం అత్యంత క్లిష్ట స్థితిలో పడినప్పుడు కూడా అప్పటి ప్రధాన మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి పార్లమెంటును జరిపిస్తూ, ఆ క్లిష్ట సమస్యను ఎదుర్కొని రాజకీయవేత్తలు, పరిపాలకులకి ఉండవలసిన వ్యవహార నిర్వహణ, దక్షత యోక్క స్వరూప విశేషాన్ని విశిష్టంగా ప్రదర్శించి ఉన్నారు. నిజం చెప్పాలంటే, ఇప్పుడు మన రాష్ట్రం ఎదుర్కొంటూ ఉన్న క్లిష్ట స్థితిలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న వారు అటువంటి రక్షణనే ప్రదర్శించవలసి ఉంది. కాని అట్లా జరక్కపోవడం ఒక్కటే గాక, ఎవరికి వారు ఏవో అభిప్రాయాలు, సిద్ధాంతాలు వ్యక్తం చేస్తూ, పరిస్థితిని మరింత క్లిష్టం చేసి వేశారు. అసలు రాష్ట్రంలో ఈ ఉద్యమాన్ని గురించి అందరికీ కనీసం మంత్రివర్గంలో అందరికీ ఒక్కటే అభిప్రాయం అయి ఉట్లయితే, ఈ తాత్పారాలుగాని ఈ ప్రాలు మాలికలు గాని జరక్క, శాసనసభను సమావేశపరచి, సభ ముందు సర్వ విషయాలను ఉంచి, ప్రజా ప్రతినిధుల నిర్ణయాల మేరకు ప్రభుత్వం వ్యవహారాన్ని నిర్వహించి ఉండేది. అది అట్లా జరిగి ఉన్నట్లయితే, రాష్ట్రంలో పరిస్థితి ఇప్పటి విధంగా రూపుకట్టికూడా ఉండేది కాదనిపిస్తుంది. రాజకీయాలలో ఎప్పుడు ఏది ప్రస్తుతంగా చేయవలసిన పనో, దానిని అప్పుడు చేయక దాట వేసుకొంటూ ఉండే పద్ధతివలన పరిస్థితి మరింత విషమిస్తుందిగాని సానుకూలం కాదు.

రాష్ట్ర మంత్రి మండలిలో తెలంగాణా మంత్రులేమి, ఇంకా ప్రకటనలు చేస్తున్న ఇతరులేమి ముందుగానే ఇటువంటి నిష్ఠి ప్రకటనలు చేసి, అప్పుడు ప్రజల మధ్యకు వెళ్లి, ఏకాకారస్థితిలో పరిస్థితులను ప్రజలకు విస్పష్టంగా చెప్పి ఉన్నట్టయితే రాష్ట్రంలో పరిస్థితి ఇంకో విధంగా ఉండి వుండేది. అందువల్ల అటువంటి ప్రకటనలు చేయడానికి ఈ మంత్రులకు ఇంతకాలం ఎందుకు పట్టింది అన్న ప్రశ్న సహజంగా ఉదయిస్తుంది. ఇటువంటి ప్రశ్న వచ్చినప్పుడు — ఈ ఆలస్యం జరగటం ఈ మంత్రులలో వారిలో వారికి పడకనా? అందరి అభిప్రాయాలు ఒకటి కాకపోవడం వలనా? అన్నటువంటి భావాలు ప్రజలలో కలగడానికి కూడా ఇప్పుడు ఇప్పట అవకాశం ఏర్పడిపోయింది. అందుకు తగినట్లుగానే తెలంగాణా మంత్రులు 9 మందిలో ఎనిమిది మంది ఒక ప్రకటన, ఇంకో మంత్రి ఇంకో ప్రకటన చేయడంవలన కూడా ఈ భావం కలగడానికి తగినంత ఉపపత్తి ఏర్పడిపోయింది.

ఈ రెండు ప్రకటనలలో ఉన్న విషయం ఒక్కటేఅయినా, దానిలో ఉన్న ఈషత్తార తమ్యాన్ని ఒకరు చెప్పకుండానే వానిని పసికట్టిన ప్రజలు గ్రహించగలుగుతారు. అందువల్ల ఆ విషయం ఇప్పట వివరించవలసిన పని లేదు. అయినా ఈ ప్రకటనలలో చెప్పబడిన కొన్ని విషయాలను గురించి ప్రస్తావించకతప్పదు. తెలంగాణా ఉద్యమం వెనుక స్వార్థపరులు ఉన్నారని ఈ ఉభయ ప్రకటనలలోను ఉంది. పూర్వం ముఖ్యమంత్రి, కాంగ్రెసు అధ్యక్షుడు కూడా ఇదేమాట అన్నారు. నిజమే. ఈ ఉద్యమం వెనుక స్వార్థపరులు ఉన్నారు వారు ఎవరు? వారినిగురించి ప్రభుత్వం గాని, ఈ మంత్రులుగాని ఏమి చేశారు? ఆ స్వార్థపరులు ఎక్కడివారు? వారి కథ ఏమిటి? ఈ మొదలైన విషయాలను గురించి ప్రభుత్వం ఇంతవరకూ ఏమి చేసింది? ప్రత్యేక తెలంగాణా వాదం పట్టు విడుపు లేకుండా వినిపిస్తూ ఉండడం మాదిగా, ఆ మంత్రులకు గాని, ఈ ప్రభుత్వానికి గాని వారి ఆచూకీఅంతా అవలుఅందిందా అన్న అనుమానంకూడా కలుగుతుంది. లేక ఇది ఏమన్నా రాజకీయమా అని అనుమానం కలగడానికి కూడా కారణం కనుపడుతున్నది.

తెలంగాణా ఉద్యమం హక్కుల మాత్రంగా వోక, విడిపోయే పద్ధతిదాకా వెళ్ళినప్పుడు, ఆ ఉద్యమం వెనుక, ముందు ఉన్నవారిని: వారి సంగతి నందర్భాలను గురించి ప్రజలకు నివేదించవలసిన బాధ్యత ప్రభుత్వం మీదను, ప్రభుత్వాన్ని నిర్వహించే వారిమీదను ఉంది. ఇంతవరకు అటువంటి పని చేసి ఉండని కారణంచేత, ఈ ప్రభుత్వము, ప్రభుత్వనిర్వాహకులు గూడా ఈస్వారపరులనుగురించి చీకటిలో ఉండి వ్యవహరిస్తున్నారా అన్న ప్రశ్న ఉదయిస్తున్నది. ఇటువంటి ప్రశ్న ఉదయించగల కారణం అక్కడ ఏర్పడనీయడం — అది దక్షతికి గాని, రాజనీతి నేతృత్వానికి గాని నిదర్శనం కాదు. మరి ఆ ప్రశ్న ఇక్కడ ఉదయించింది.

ఇప్పుడు వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి దర్యలతో అంతా సర్దుబాటు అయిపోతుందన్న భావం ఒకటి వ్యక్తం చేయబడుతూ ఉండటం చూస్తే పూర్వం జరిగిన అభివృద్ధి అంతా ఏమైపోయిందన్న ప్రశ్న వస్తుంది. తెలంగాణా మంత్రులు కూడా జరిగిన అభివృద్ధిని కాదనడం లేదు. మరి అటువంటి సందర్భంలో అభివృద్ధి జరక్క ఈ రకమైన ఉద్యమాలు ప్రారంభమైనట్లు వాదించ చూడడంలో అర్థంఏమిటి? చూడగా చూడగా ఇప్పటప్రభుత్వం, నాయకత్వము కూడా అయోమయ స్థితిలో పడిపోయి ఏమి చెయ్యాలో తోచక, అవస్థ పడిపోతూ ఉన్న లక్షణం గోచరిస్తున్నది. ఈ సాగుతున్న ఉద్యమం లక్షణం వీరికి అర్థం అయిందాఅని ప్రశ్నించవలసి వస్తున్నది. అర్థం అయిన పక్షంలో కాదు చెబుతున్న స్వార్థపరులను బయటపెట్టి, రాష్ట్రానికి ఎందుకు స్వస్థతను చేకూర్చరని కూడా అడగవలసి వస్తున్నది. ఇప్పుడు రాష్ట్రంలో ప్రజలు ఈ రకమైన ప్రశ్నలకు ప్రభుత్వం నుండి, ప్రభుత్వ నాయకులనుండి, ఇతర రాజకీయ పక్షాల నాయకుల నుండి కూడా సమాధానాన్ని వాంఛిస్తున్నారు. ఎందుచేతనంటే, ఈ ఉద్యమం సందర్భంలో అందరు కూడా సర్వతోముఖమైన అయోమయ మనస్తత్వాన్నే ప్రదర్శించడం జరిగింది. ఈ స్థితి ఈ ఉద్యమానికి ఎంతవరకు దోహదిచ్చిందో విచారించవలసి ఉంది.

—:o:—

బీహార్ గవర్నర్‌తో ముఖ్యమంత్రి చర్చలు

మార్చి 5న మంత్రివర్గ ప్రమాణస్వీకారానికి నిర్ణయం

పాట్నా, మార్చి 3 : బీహార్ ముఖ్యమంత్రి శ్రీ హరిహర్‌సింగ్ తన్ను మధ్యాహ్నం గవర్నర్ శ్రీ నిత్యానంద కనుంగోను కలుసుకొని చర్చలు జరిపారు.

అనంతరం శ్రీ సింగ్ పి. టి. ఐ. విలేకరితో మాట్లాడుతూ, గవర్నర్‌తో ముఖ్యమంత్రి చర్చించవలసిన అన్ని విషయాలపైనా తన చర్చించినట్టు తెలిపారు.

తాను గవర్నర్‌కు మంత్రివర్గ పేర్ల జాబితా ఏదీ సమర్పించలేదని, అయితే మంత్రుల ప్రమాణస్వీకారానికి తేదీని గురించి మాత్రం చర్చించానని ఆయన అన్నారు. ఈ ప్రమాణస్వీకారోత్సవానికి మార్చి 5 వ తేదీని తాత్కాలికంగా నిర్ణయించినట్టు ఆయన తెలిపారు.

ఇది ఇలా వుండగా మంత్రివర్గ నిర్మాణం విషయమై తన్ను వివిధవర్గాల నాయకుల మధ్య సంప్రతింపులు కొనసాగినవి.

ఎస్.ఎస్.పి. బి.కె.డి. నాయకుల ప్రకటన

బీహార్, మార్చి 3 : బీహార్ రాష్ట్ర ఎస్.ఎస్.పి. అధ్యక్షుడు శ్రీ కర్పూరి ఠాకూర్, బి. కె. డి. అధ్యక్షుడు శ్రీ మహామాయాప్రసాద్‌సిన్హా నిన్న రాత్రి ఒక సంయుక్త ప్రకటన చేస్తూ, బీహార్ శాసన సభలో కాంగ్రెసేతర పార్టీలతో మెజారిటీ కలదని, రాష్ట్రంలో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటు చేయగల స్థితిలో వున్నదని అన్నారు.

మెజారిటీలేని కాంగ్రెస్‌కు రాష్ట్రాన్ని పాలించే అధికారం లేదని వారన్నారు. బీహార్ గవర్నర్ శ్రీ నిత్యానంద కనుంగో నిష్పక్షికంగా, రాజ్యాంగబద్ధంగా వ్యవహరించాలని, మంత్రివర్గ నిర్మాణంపై చర్చలకు కాంగ్రెసేతర పార్టీల నాయకులను ఆహ్వానించాలని వారు కోరారు.

ఎలాంటి జాప్యం లేకుండా సుస్థిరమైన, మెజారిటీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు కాంగ్రెసేతర పక్షాలకు రాజ్యాంగవిహితమైన హక్కుకలదని వారు పేర్కొన్నారు.

ఇది ఇలా వుండగా తమపార్టీ జాతీయ కార్యవర్గం తుది నిర్ణయం తీసుకొనే వరకు హరిహర్‌సింగ్ ప్రభుత్వానికి తాము లోగడ వ్యక్తం చేసిన మద్దతును ఉపసంహరించుకుంటున్నట్టు నలుగురు భారతీయ క్రాంతిదళ్ శాసనసభ్యులు చెప్పారు. ఈ శాసన సభ్యులపేర్లు కేదేర్‌సింగ్, ఎస్. కె. రాయ్, రఘుబన్స్‌సింగ్, దుర్గాచరణదాస్. వీరిని నిన్న పార్టీనుంచి బహిష్కరించినట్టు అఖిల భారత భారతీయ క్రాంతిదళ్ అధ్యక్షుడు మహామాయా ప్రసాద్‌సిన్హా ప్రకటించారు.

భారత్‌కు ఫ్రాన్స్ ఆర్థిక సహకారం

న్యూఢిల్లీలో 'పతేదీనప్రతినిధివర్గాలచర్చలు

పారిస్, మార్చి 3 : ప్రసంగం తులాసానంగా వుండడానికి భారత్‌లో సుస్థిరత అవసరమని ప్రాంచి అధ్యక్షుడు డిగాల్ ఇటీవల చేసిన ప్రకటనను పునస్కరించుకొని మార్చి 6 వ తేదీన న్యూఢిల్లీలో భారత్—ఫ్రాంచి ద్వైపాక్షిక చర్చలు ప్రారంభం కానున్నవి.

ఫ్రాన్స్‌లో కొత్త భారత రాయబారిగా నియమితులైన ద్వారకానాథ్ చటర్జీ గత వారంలో తన నియామక పత్రాలను సమర్పించిన సందర్భంలో డిగాల్ పై ప్రకటన చేశారు. భారత్ తన ప్రజల అభ్యుదయానికి చేసే కృషివల్ల, ఫ్రాన్స్‌కు పూర్తి సానుభూతి, ఆసక్తి కలవని, తమ ప్రభుత్వం మంచి చిత్తశుద్ధితో కూడిన సహకారాన్ని భారత్ ఆశించవచ్చునని డిగాల్ తన ప్రకటనలో పేర్కొన్నారు.

న్యూఢిల్లీలో 6 వ తేదీన ప్రారంభమయే చర్చలలో పాల్గొని ప్రాంచి ప్రతినిధివర్గానికి ప్రాంచి విదేశవ్యవహారాలశాఖలో మంత్రి లిసికోవ్స్కి నాయకత్వం వహిస్తారు.

ఈ చర్చలలో రెండు అంశాలను పరిశీలిస్తారు. మొదటిది వియత్నాం సమస్య, మధ్యప్రాచ్యం, చైనా, పశ్చిమాసియాలో పరిస్థితి, అణుప్రసార నిరోధకరణ, అణ్వస్త్రవ్యాప్తి నిరోధం ఒప్పందం, విజంధ విధానంపై ఒకరి అభిప్రాయాలు మరొకరు తెలుసుకోవడమే ప్రపంచ పరిస్థితి పరిశీలన. రెండవది పాంతేతిక సహకారం, ఆర్థిక, వాణిజ్య సంబంధాలుమరియు ద్వైపాక్షిక సంబంధాలపైనా, భారత్ ఆర్థిక వ్యవస్థలో ప్రాంచి భాగస్వామ్యం, ఆర్థిక, అపరి సహాయం, సాంస్కృతిక సహకారాన్ని గురించి విస్తృతమైన చర్చలు జరపడం.

శ్రీ విష్నెవ్‌స్కీ భారతీయ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, శాంతి ప్రయోజనాలకు అణుశక్తి వినియోగానికి జరిగే పరిశోధనలో సహకారంవల్ల అధికంగా ప్రయోజనం పొందేది భారతదేశమే వస్తారు. 67 మంది భారతీయులు ఇప్పటికే ఫ్రాన్స్‌లో శిక్షణ పొందారని, ఈ ఏడాది మరి 9 మంది విద్యార్థులు శిక్షణపొందుతారని ఆయన తెలిపారు.

సాంకేతిక సహకారానికి సంబంధించిన చర్చలలో రైళ్లేలు, విద్యుచ్ఛక్తి, పెట్రోలుమరియు నిష్పత్తరంగాలు ప్రస్తావనకు వస్తాయి.

ఆర్థిక సహకారాన్ని గురించి విస్కోవ్‌స్కీ ప్రస్తావిస్తూ, భారత్—ఫ్రాన్స్‌లు ఇటీవలే పరస్పరం సహకరించుకొంటున్నా, ఫ్రాన్స్ తన సహాయాన్ని పెంపొందించగలదని, ఈ పెద్ద దేశంలో సహకార కిస్తరణకు తాము ఆసక్తి చూపుతున్నామని అన్నారు.

ఢిల్లీలో వెంకట్రామన్ నెహ్రూ విశ్వవిద్యాలయం విషయంలో తాము తోడ్పడే జరగాల్సి గురించి ఫ్రాన్స్ పరిశీలించగల

అంతర్జాతీయ ప్రస్తావిస్తూ ఫ్రాన్స్‌ల అభిప్రాయాలతో భారతదేశం సామ్యత వెంకొని వున్నదని ఆయన అన్నారు.

బడుగు దేశాలకు అమెరికా ఇతోధిక సహాయం

నిక్సన్‌కు పోప్‌పాల్ విజ్ఞప్తి

వాటికన్‌సిటీ, మార్చి 3: న్యూనత దేశాలకు అమెరికా సహాయాన్ని ఇతోధికం చేయాలని పోప్‌పాల్, రిచర్డ్‌నిక్సన్‌కు విజ్ఞప్తి చేశారు.

నిక్సన్ నిన్న ఇక్కడకు వచ్చి పోప్ పాల్‌ను కలుసుకుని 70 నిముషాలపాటు సంభాషణలు జరిపారు.

ముఖ్యమైన అంతర్జాతీయ సమస్యలను గురించి, శాంతి ఆవశ్యకత గురించి ఇద్దరు నాయకులు సంభాషించారు.

అణుశక్తిని శాంతి ప్రయోజనాలకు వినియోగించడానికి వర్తమాన దేశాలకు తోడ్పడవలసిన అవసరం కలదని ఇద్దరు నాయకులు అంగీకరించారు. తొలుత వాటికన్ ప్రాసాదంలో నిక్సన్‌కు, పోప్ ప్రభృతులు ఘనస్వాగతమిచ్చారు.

వాటికన్‌సిటీలో కూడా ముగ్గురు వేల మంది ప్రదర్శన జరిపి అమెరికా వ్యతిరేక నినాదాలు చేశారు. ఈ సందర్భంలో పోలీసులకు, ప్రదర్శకులకు మధ్య ఘర్షణలు జరిగాయి. నిక్సన్ రాక సందర్భంలో గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

సిరియా గూఢచారి శాఖ ప్రధానాధికారి ఆత్మహత్య

కొత్త ప్రభుత్వాధిపతితో విభేదాలుకారణం

బీరుట్, మార్చి 3 : సిరియా గూఢచారి శాఖ ప్రధాన అధికారి కర్నల్ అబ్దుల్ కరీమ్ ఆత్మహత్య చేసుకొన్నారు. ఆయన శాంతి కాయానికి నిన్న అంత్యక్రియలు జరిగాయి.

రక్షణమంత్రి హఫీజ్ అస్సాద్, తన అనుయాయులు అధికారాన్ని హస్తగతం చేసుకొన్న అనంతరం దేశాధిపత్యాన్ని సమర్థవంతంగా అదుపులో పెట్టుకొన్నప్పటికీ, చట్టబద్ధమైన ప్రభుత్వంలో యింకా తలపట్టుతోనే వున్నట్లు కన్పిస్తోంది.

గూఢచారి శాఖ అధిపతి కర్నల్ అబ్దుల్ కరీమ్‌ఎల్. జాండీ, ఉభయవర్గాల నాయకులతో అధ్యక్ష ప్రాసాదంలో సమావేశం జరుపుతున్న సమయంలో రివాల్వర్‌తో కాల్చుకుని ప్రాణాలు విడిచారని అభిజ్ఞ వర్గాలవారు తెలిపారు.

తమ అధికార హస్తగత చర్య చట్టబద్ధమైనదిగా ఆమోదముద్ర వేయవలసిందిగా జనరల్ అస్సాద్, సైనిక దళాల ప్రధానాధికారి ముస్తాఫాల అధ్యక్షుడు డాక్టర్ నూరుద్దీన్ అటాస్సీని ఒత్తిడి చేశారని, దానికి డాక్టర్ అటాస్సీ నిరాకరించారని, దానితో తీవ్రవాగ్వివాదం జరిగిందని, దరిమిలా కర్నల్ ఎల్. జాండీ రివాల్వర్‌తో కాల్చుకొన్నారని, అనుమతితో ఆయన ప్రాణాలు విడిచారని పై వర్గాలవారు వివరించారు.

జనరల్ అస్సాద్ అధికారం హస్తగతం చేసుకోవడాన్ని కర్నల్‌ఎల్. జాండీ వ్యతిరేకించినట్లు కయిరో వార్తా ఒకటి తెలుపుతోంది.

ఇదిలా వుండగా సిరియా వదలి పోవలసిందిగా జనరల్ అస్సాద్ చేత ఉత్తర్వు చేయబడిన 27 మంది నిన్న లెబనాన్ చేరుకొన్నారు. వారందరూ అధ్యక్షుడు అటాస్సీ అనుయాయులు.

అక్లాండ్ క్రికెట్

5 వికెట్ల తేడాతో వెస్టిండీస్ గెలుపు

—నర్స్ సెంచరీ

ఆక్లాండ్, మార్చి 3: న్యూజిలాండ్,వెస్టిండీస్ మధ్య ఇక్కడ జరిగిన మొదటి టెస్టులో వెస్టిండీస్ జట్టు అయిదు వికెట్ల తేడాతో గెలుపొందింది.

సేమూర్‌నర్స్ సాధించిన సెంచరీ యిందుకు ప్రధానంగా కారణం అని చెప్పవచ్చు.

నర్స్ 213 నిముషాలలో 168 పరుగులు తీశాడు.

న్యూజిలాండ్ జట్టు మొదట ఇన్నింగ్స్‌లో ఎనిమిది వికెట్లకు 345 పరుగులు చేసిన తరువాత డిక్లేర్ చేసి గెలుపొందడానికి అవసరమైన 345 పరుగులు తీయడానికి వెస్టిండీస్ జట్టుకు 325 నిముషాలు పట్టింది. విజయానికి ఆ జట్టు 5 వికెట్ల నష్టానికి 348 పరుగులు తీసింది. నర్స్ క్రికెట్ టెస్టులలో సెంచరీ కొట్టడం ఇది అయిదవసారి. 78 పరుగులు చేసి అవుట్ కాకుండా వున్న బుచర్ వల్ల ఆతడికి మంచి మద్దతు లభించింది.

న్యూజిలాండ్ మొదటి ఇన్నింగ్స్— 323
వెస్టిండీస్ మొదటి ఇన్నింగ్స్ 276
న్యూజిలాండ్ రెండవ ఇన్నింగ్స్— టర్నర్ 40, డవుటింగ్—71, కాంగ్‌డన్—7, హేస్టింగ్స్—31, బర్జెస్—30, టేలర్—9, పోలార్డ్—51, యి.టి—1, మాట్జ్—23, క్యూనిస్— 20, అదనం — 14. మొత్తం 8 వికెట్లకు 297.

వెస్టిండీస్ రెండవ ఇన్నింగ్స్ ప్రెడరిక్స్—23, కాన్యా—38, నర్స్— 168, బుచర్—78, ఫ్లాయిడ్— 14, టాబర్స్—0, హాల్‌వర్డ్— 4, అదనం 23.

388 పరుగులకు వెస్ట్ జోన్ డిక్లేర్

హైదరాబాద్, మార్చి 3 : పశ్చిమ, దక్షిణమండలం జట్లమధ్య ఇక్కడ జరుగుతున్న దులీప్ ట్రోఫీ క్రికెట్ సెమీఫైనల్స్‌లో ఆతిథేయిన నేడు టీ విరామం సమయానికి కొద్ది ముందుగా పశ్చిమమండలం జట్టు రెండవ ఇన్నింగ్స్‌లో 7 వికెట్ల నష్టానికి 388 పరుగులు సాధించి డిక్లేర్ చేసింది.

తూర్పుమండలం డేవిస్ కప్ టెన్నిస్‌లో భారత్ గెలుపు

కౌలాలంపూర్, మార్చి 3 : [illegible] రోజులపాటు జరిగిన యూరు మండలం డేవిస్ కప్ టెన్నిస్ పోటీలో భారత బాల ఆటగాండ్రు ఆనంద్‌అమృత్‌రాజ్, గౌరమిశ్రాలు మొత్తం 5 పోటీలలోను నెగ్గారు.

నిన్నదబుల్స్‌లో గెలుపొందారు. నేడు రివర్స్ సింగిల్స్‌లో మలేసియా ఆటగాడు అబ్దుల్‌ను భారత్‌కు చెందిన అమృతరాజ్ 6—2, 6—2, 6—4 స్కోరుతో వోడించాడు.

గౌరమిశ్రా రమ్మో బకర్‌ను 6—2, 6—0, 6—4 స్కోరుతో వోడించాడు.

ఆంధ్రప్రదేశ్ కెన్నిస్:

లాల్‌కు తుది విజయం

విజయనగరం, మార్చి 3: ఇక్కడ సిటీ క్లబ్‌లో జరుగుతున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టెన్నిస్ ఛాంపియన్‌షిప్ పోటీలో పురుషుల సింగిల్స్ ఫైనల్స్‌లో నిన్న ప్రేమ్‌జిత్‌లాల్, జైదీప్‌ముఖర్జీలు 9—7, 6—0 స్కోరుతో వోడించి ఛాంపియన్‌షిప్‌ను సాధించారు.

పురుషుల డబుల్స్ ఫైనల్స్‌లో ప్రేమ్‌జిత్‌లాల్, జైదీప్ ముఖర్జీలు కలిసి నరేంద్రసింగ్, ఎస్. ఎస్. మిశ్రాలను 6—4, 7—5 స్కోరుతో వోడించారు.

మిక్సెడ్ డబుల్స్ ఫైనల్స్‌లో బిల్‌టిమ్, శ్రీమతి టిమ్‌లు ఛాంపియన్, కుమారి రాణి లక్ష్మీలను 6—2, 6—0 స్కోరుతో వోడించారు.

జూనియర్ సింగిల్స్ ఫైనల్స్‌లోకలకత్తాకు చెందిన తెహార్‌ఫ్రీడ్ సింగ్‌ను 4—6, 6—1, 6—4 తో వోడించారు.

విజేతలకు డిప్యూటీ పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ అబ్దుల్‌సలాంఖాన్ ట్రోఫీలను బహూకరించారు. (వ్య. వి.)

కాంగ్రెస్ పునరుజ్జీవన సమస్య

పార్లమెంటు కాంగ్రెస్‌పార్టీ సమావేశంలో చర్చించే సూచన

న్యూఢిల్లీ, మార్చి 3 : కాంగ్రెసుపార్టీ ప్రతిష్ఠను పునరుద్ధరించడం ఎలా? తీవ్రంగా మారుతున్న దేశరాజకీయ పరిస్థితిలో అది సక్రమమైన పాత్ర నిర్వహించేటట్టు చేయడం ఎలా? అన్న ప్రశ్నల ఈనెల మధ్య కాలంలో జరిగే పార్లమెంటు కాంగ్రెసుపార్టీ సభ్యుల ఇష్టాగోష్ఠి సమావేశంలో ప్రస్తావనకు రానున్నవి.

శ్రీ గుల్జారీలాల్ నందా అధ్యక్షతన గత వారం జరిగిన కొందరు కాంగ్రెస్ పార్లమెంటు సభ్యుల సమావేశంలో పార్టీ పునరుజ్జీవనానికి మార్గాలను కనుగొనే విషయమై ఒకరి అభిప్రాయాలు మరొకరు తెలుసుకొనేందుకు ఇలాంటి సమావేశాలకు పిలుపు ఇవ్వాలని నిర్ణయించడం జరిగింది.

మధ్యంతర ఎన్నికల ఫలితాలతో చలించిపోయిన కాంగ్రెసు పార్లమెంటరీపార్టీ కార్యవర్గం వారం లోపల క్రితమే సమావేశమై మధ్యంతర ఎన్నికలు జరిగిన నాలుగు రాష్ట్రాలలో పార్టీ నిర్వహణను గురించి అసంపూర్ణంగా చర్చించింది. మధ్యంతర ఎన్నికలలో పార్టీ దెబ్బతినడానికి అధిష్ఠానవర్గానిదే బాధ్యత అని పక్షులు అభిప్రాయపడ్డారు.

ఇష్టాగోష్ఠి సమావేశాలకు పిలుపు ఇవ్వడానికి పూర్వం తీసుకొన్న శ్రీ వసంత కాంగ్రెసు దెబ్బతినడం దేశానికి తీవ్రనష్టాలు కల్పించగలదన్న అభిప్రాయం వ్యక్తం చేశారు.

సంస్థ నిర్వహణలో బలహీనతలున్నంతవరకు నిర్దిష్టత్వంగా ఎదుర్కొంటే గాని భవిష్యత్తును గురించిన ఆశలు లేవని ఆయన అన్నారు.

కాంగ్రెసుపార్టీ సంకీర్ణ ప్రభుత్వాల ఏర్పాటు అనే నూతన ఆటంకం ప్రవేశిస్తున్న తరుణంలో సమిష్టి దృక్పథం అవశ్యకతలో ఏవో చెప్పుకు సమస్యలను శ్రీ నందా ఒక పత్రికలో ప్రస్తావించారు.

మనం ఏమిచెప్పినా, ఏమిచేసినా వ్యక్తిగత, వర్గవిధేయతలకంటే పార్టీ, దేశశ్రేయస్సు ముఖ్యమన్న విషయంతో పరిశీలన జరిపినవి అయిన మాదిరిచారు.

పశ్చిమ బెంగాల్‌లో పార్టీనిర్వహణపై ప్రత్యేక పరిశీలన జరపాలని ఆయన కోరుతూ, పశ్చిమబెంగాల్ ప్రదేశ్ కాంగ్రెసు సంఘం స్థానంలో తాత్కాలిక సంఘాన్ని ఏర్పాటు చేయాలన్న తన ప్రతిపాదనపై నిర్ణయం [illegible] సమావేశంలో పాల్గొని [illegible] పరిశీలించి [illegible] పంపగలరని [illegible] ఎంగిలపలోక తీసుకున్నట్టయితే పరిస్థితి మరింతవిధంగా, పెరుగుగా వుండేదని ఆయన అన్నారు.

అగ్నిబాధితులకు సహాయం

విజయవాడ, మార్చి 3 : ఇక్కడ బందరు రోడ్డు సమీపంలో 21వ తేదీన జరిగిన అగ్నిప్రమాదంలో నష్టపోయిన 75 కుటుంబాలవారికి భగత్‌సింగ్ సేవాదళ్ వారు 150 కిలోల (1వ్వర బస్తాలు) బియ్యం పంచిపెట్టామని, ఆంధ్ర—తెలంగాణా ఉద్యమంలో సజీవ దహనం కావింపబడ్డ శ్రీ జి. రంగారావు కుటుంబానికి సహాయం రు. 58 లు (అర్థమాట పదహారు రూపాయలు) నిన్న మని అర్థరాత్రి పంపినట్లు అధ్యక్షులు శ్రీ నూకల రామారావు ప్రకటిస్తున్నారు.

శ్రీమతి టిమ్‌లు ఛాంపియన్, కుమారి రాణి లక్ష్మీలను 6—2, 6—0 స్కోరుతో వోడించారు.

జూనియర్ సింగిల్స్ ఫైనల్స్‌లోకలకత్తాకు చెందిన తెహార్‌ఫ్రీడ్ సింగ్‌ను 4—6, 6—1, 6—4 తో వోడించారు.

విజేతలకు డిప్యూటీ పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ అబ్దుల్‌సలాంఖాన్ ట్రోఫీలను బహూకరించారు. (వ్య. వి.)

తుపాకివర్మం 33

విద్యోపమ లోయ

★

రచన : శ్రీ హారీ బిపన్

బ్రాడోక్:— వొరవారూ, ఒక్క మనిషి వల్ల అంతా మారిపోతుందంటారా? నేను నమ్మను. మనదగ్గర పదిమంది మనుష్యులున్నారు. పిలిస్తే రావడానికి ఇంకో పన్నెండు మంది సిద్ధంగా వున్నారు. వూ అంటే చస్తారు.

విత్‌వర్త్:— అరే బ్రాడోక్! నీకు ఏం తెలుసురా. నీవు తీసుకొచ్చే చెత్త వుందే, ఆ చెత్తకంటే డిల్లన్‌వంటి ఒక్కమనిషి వుంటే చాలు. తుపాకులు వుచ్చుకొని వూగుతూ తిరిగితే తాళా పడిపోవటే?

ఏడ్వర్డ్:— ఆ డిల్లన్ వున్నాడే, అతను మగవాడు. ఈ పనికిమాలిన గొర్రెల మందల మనుష్యులన్నారే, వాళ్లకిప్పుడు వెన్నుపూసలు నిలుస్తాయి. ఎవ్వరుగానా పరే, ఏదైనా చేయగల మన్న ధీమా వాళ్లకు అతని అండవల్ల కలుగుతుంది.

బ్రాడోక్:— అంటే? ఈ డిల్లన్‌ను తప్పించేసేయ మంటారు. అంతేనా? అంతే. అది ఒక్కటే మార్గం.

దినఫలం

మానవ వ్యవహారాలకు: మార్చి 4 మంగళవారం— ఉదయం గం. 10.47 వరకు మంచిది కాదు. తరువాత మంచిది. నక్షత్రం మంచిది కాదు. 5 బుధవారం— మంచిది.

(ప్రయాణా

69-70 రాష్ట్ర ప్రణాళిక రు 84.87 కోట్లు

శాసనసభలో బడ్జెట్‌ను ప్రతిపాదిస్తూ ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి ప్రకటన

1969-70 రాష్ట్ర వార్షిక ప్రణాళిక రు 84.87 కోట్లు ఉండగలదని నేడు శాసనసభలో వచ్చే ఏటి బడ్జెట్‌ను ప్రతిపాదిస్తూ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి ప్రకటించారు.

('ఆంధ్ర పత్రిక' ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 3:

ప్రసంగం పూర్తిపాఠం

1969—70 సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ బడ్జెట్టును నివేదిస్తున్నాను. అయితే, ప్రస్తుతం, ఆరు నెలల కాలానికి, అనగా 1969 ఏప్రిల్ ఒకటవ తేదీనుండి 1969 సెప్టెంబర్ అంతానికిసరిపడే 'వోట్ ఆన్ ఎకౌంటు'ను మాత్రమే అర్థిస్తున్నాను. ఏ కారణాలవలన ఈ పని చేయవలసి వచ్చిందో, వాటిని గురించి ప్రస్తావిస్తాను:

శ్రీ కే. ఎం. ఇబ్రహీం

విజయవంతంగా మధ్యప్రాచ్య దేశాలన్నియు పర్యటించి బొంబాయికి తిరిగి వచ్చారు. వీరు జిటికో ట్రేడింగ్ కార్పొరేషన్ చీఫ్ ఎగ్జిక్యూటివ్. జిటిసి డీసెల్ ఇంజన్లు, సెంట్రిఫ్యూగల్ పంపులు వీరివలనే ఖండాంతర ఖ్యాతి గాంచినవి.

(అ) అయిదవ ఆర్థిక సంఘం తాత్కాలిక తీర్పు ప్రకారం, కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రప్రభుత్వం 1969—70 ఆర్థిక సంవత్సరానికి గాను అదనంగా రూ. 7.55 కోట్లను పొందగలుగుతుందని గౌరవ సభ్యులకు తెలుసు. రాజ్యాంగపు 275 (1) సూత్రం నిర్దేశించే పన్నులు, డ్యూటీలు, గ్రాంటులు వాటాగా ఈ అదనపు మొత్తం లభిస్తుంది. కాని రాష్ట్ర రెవిన్యూ లోటును ఈ మొత్తం ఏ మాత్రమూ భర్తీ చేయలేదు. ఈ విషయమై గత జనవరి ఆఖరు వారంలో రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సంఘంతో సంప్రదింపులు జరిపింది. సంఘానికి తుది నివేదికను కూడా సమర్పించింది. గడచిన మూడు సంవత్సరాల వార్షిక ప్రణాళికల్లో నిర్ణయించుకున్న ఖర్చుతో సహా రాష్ట్ర ప్రభుత్వపు రసద అవసరాలను తీర్చడానికిగాను, పన్నులు, డ్యూటీల్లో ఇంకెక్కువ భాగాన్ని కేటాయించాలని, సహాయక గ్రాంటులను అధికం చేయాలని ప్రతిపాదించాం. ఆర్థిక సంఘం తుది నివేదిక రాష్ట్రపతికి, 1969 జనవరి నెలాఖరుకు నివేదింపబడగలదని ఆశించుకుంటున్నాం. ఈ సంఘం చివరి తీర్పు క్రింద, రాష్ట్రపు రెవిన్యూ లోటు పూర్తిగా భర్తీ కాగలదని ఆశిస్తున్నాం. ఈ చివరి తీర్పు వెలువడిన తర్వాత, మన ఆదాయాలను సమగ్రంగా అంచనా వేయటానికి వీలవుతుంది.

(ఆ) మన వార్షిక ప్రణాళిక ముసాయిదా ప్రకారం, మొత్తం వినియోగం రూ. 650 కోట్లు వుంటుంది. రాష్ట్ర ప్రణాళికకు కేంద్రం చేయగల సహాయం ఇంకా నిశ్చితం కాలేదు. కేంద్ర రాష్ట్రాల మధ్య కేటాయింపులను గురించిన కొన్ని విషయాలు ఇంకా పరిష్కారం అవవలసి వున్నది. మన రాష్ట్రం కేంద్రానికి చెల్లించవలసిన బుణభారం చాలా భారంగానే ఉంది. ఈ తిరిగి చెల్లింపుల పద్ధతి తేలితేగాని, ప్రణాళికకు రాష్ట్రం సమకూర్చు కోగలిగిన వనరుల విషయం పూర్తిగా అంతు చిక్కదు. వార్షిక ప్రణాళికయొక్క రూపు రేఖలు ఇంకా అనిశ్చితావస్థలోనే వున్నాయి. ఇదేకాదు, 1969—70 వార్షిక ప్రణాళిక కూడా ఇంకా అనిశ్చితంగానే వుంది. పై విషయాలన్నీ తేలితే గాని, 1969—70 ప్రణాళిక బల్లును రెక్కించటానికి వీలుండదు.

పాకాల గ్రామ పంచాయతి

బహిరంగ వేలము

[illegible] పిల్లు, పాకాల గ్రామ పంచాయతిలో (1) సోమవారపు సంత [illegible], (2) దినసరి కూరగాయల [illegible], (3) బస్సుస్టాండు, (4) [illegible] 1969—70 సంవత్సరానికి [illegible] ఎదురుపట్ట సమావేశంలో, తెలంగాణా మిగులు నిధుల [illegible] వచ్చే అయిదు సంవత్సరాలలో తెలంగాణా అభివృద్ధికిగాను పూర్తిగా వినియోగించాలని అంతా అంగీకరించారు. ఈ విషయం గౌరవ సభ్యులకు తెలుసు. రాష్ట్రం ఏర్పడినప్పటినుంచి, చేకూరిన తెలంగాణా మిగుళ్లు ఎంత అనే విషయం గురించి ఆడిటర్ జనరల్ ప్రతినిధి పరిశీలిస్తున్నారు. ఈ పరిశీలన తేలితే గాని, ఈ విషయమై ప్రత్యేకించి కేటాయింపులు చేయటానికి గాని, ఆదాయ వ్యయాలను ప్రాంతీయ పద్దులను ఏడదీయటానికిగాని వీలు లేదు.

నేను పైన వివరించిన కారణాల దృష్ట్యా ఆరు నెలల కాలానికి సరిపడు "వోట్ ఆన్ అకౌంటు"ను నివేదించటమే యుక్తమైన విధానంగా శాసన సభ్యులు ఆమోదిస్తారని నమ్ముతున్నాను.

1967—68 లెక్కలు

1967—68 రెవిన్యూ జమల మొత్తం రు. 184.27కోట్లు రెవిన్యూ ఖాతాన ఖర్చు రూ. 189 81 కోట్లు. 1967—68 సవరించిన అంచనాల్లో వూహించిన రూ. 2.58 కోట్ల స్థానే తరుగు రూ. 5.54 కోట్లు ఏర్పడింది. పరిస్థితి ఇలా క్షీణించటానికి ప్రధాన కారణం భూమి రెవిన్యూ ఆదాయం తగ్గటం.

1968—69 సవరించిన అంచనాలు

మొదట్లో అనుకున్న రూ. 199 కోట్ల స్థానే రెవిన్యూ ఖాతాన జమ రూ. 203.52 కోట్లకు పెరిగింది.

రెవిన్యూ ఖాతాన ఖర్చు మొదట్లో అనుకున్న రూ. 204.67 కోట్లు నుంచి రూ. 239.67 కోట్లకు పెరిగింది.

1968—69 బడ్జెటులో మొత్తం పెట్టుబడి వినియోగం కింద రూ. 33.68 కోట్లు కేటాయించబడినై. సవరించిన అంచనాప్రకారం ఈ మొత్తం రూ. 38.87 కోట్లు అని నిర్దేశించబడింది. పెండ్లిండు, మ్యూట్ పేరుతం, జాగీర్దార్లకు చెల్లింపులు, గృహనిర్మాణం, విద్యుచ్ఛక్తి, సరాకాలు మీద తాత్కాలిక అభివృద్ధి పథకాల దృష్ట్యా ఇవి అవసరమైంది.

పైన చెప్పిన వ్యయాల దృష్ట్యా రూ. బుణాలు, అడ్వాన్సులు, పబ్లికు ఋణం, డిపాజిట్ దృష్ట్యా రూ. ఈ సంవత్సరం రూ. 45.04 కోట్లు అదనపు రాబడి నిలవలో మిగులుపడగలదని అనుకుంటున్నాం.

1969—70 బడ్జెటు అంచనా

1969—70 బడ్జెట్ అంచనాల్లో మొత్తం రెవిన్యూ రూ. 279.91 కోట్లు, రెవిన్యూ ఖర్చు రూ. 288.47 కోట్లు అని కేటాయించటం జరిగింది. పన్నెండవ ఆర్థిక సంఘం తాత్కాలిక తీర్పు ప్రకారం, కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రప్రభుత్వం 1969—70 ఆర్థిక సంవత్సరానికి గాను అదనంగా రూ. 7.55 కోట్లను పొందగలుగుతుందని గౌరవ సభ్యులకు తెలుసు. రాజ్యాంగపు 275 (1) సూత్రం నిర్దేశించే పన్నులు, డ్యూటీలు, గ్రాంటులు వాటాగా ఈ అదనపు మొత్తం లభిస్తుంది. కాని రాష్ట్ర రెవిన్యూ లోటును ఈ మొత్తం ఏ మాత్రమూ భర్తీ చేయలేదు. ఈ విషయమై గత జనవరి ఆఖరు వారంలో రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సంఘంతో సంప్రదింపులు జరిపింది. సంఘానికి తుది నివేదికను కూడా సమర్పించింది. గడచిన మూడు సంవత్సరాల వార్షిక ప్రణాళికల్లో నిర్ణయించుకున్న ఖర్చుతో సహా రాష్ట్ర ప్రభుత్వపు రసద అవసరాలను తీర్చడానికిగాను, పన్నులు, డ్యూటీల్లో ఇంకెక్కువ భాగాన్ని కేటాయించాలని, సహాయక గ్రాంటులను అధికం చేయాలని ప్రతిపాదించాం. ఆర్థిక సంఘం తుది నివేదిక రాష్ట్రపతికి, 1969 జనవరి నెలాఖరుకు నివేదింపబడగలదని ఆశించుకుంటున్నాం. ఈ సంఘం చివరి తీర్పు క్రింద, రాష్ట్రపు రెవిన్యూ లోటు పూర్తిగా భర్తీ కాగలదని ఆశిస్తున్నాం. ఈ చివరి తీర్పు వెలువడిన తర్వాత, మన ఆదాయాలను సమగ్రంగా అంచనా వేయటానికి వీలవుతుంది.

(ఆ) మన వార్షిక ప్రణాళిక ముసాయిదా ప్రకారం, మొత్తం వినియోగం రూ. 650 కోట్లు వుంటుంది. రాష్ట్ర ప్రణాళికకు కేంద్రం చేయగల సహాయం ఇంకా నిశ్చితం కాలేదు. కేంద్ర రాష్ట్రాల మధ్య కేటాయింపులను గురించిన కొన్ని విషయాలు ఇంకా పరిష్కారం అవవలసి వున్నది. మన రాష్ట్రం కేంద్రానికి చెల్లించవలసిన బుణభారం చాలా భారంగానే ఉంది. ఈ తిరిగి చెల్లింపుల పద్ధతి తేలితేగాని, ప్రణాళికకు రాష్ట్రం సమకూర్చు కోగలిగిన వనరుల విషయం పూర్తిగా అంతు చిక్కదు. వార్షిక ప్రణాళికయొక్క రూపు రేఖలు ఇంకా అనిశ్చితావస్థలోనే వున్నాయి. ఇదేకాదు, 1969—70 వార్షిక ప్రణాళిక కూడా ఇంకా అనిశ్చితంగానే వుంది. పై విషయాలన్నీ తేలితే గాని, 1969—70 ప్రణాళిక బల్లును రెక్కించటానికి వీలుండదు.

నేను పైన వివరించిన కారణాల దృష్ట్యా ఆరు నెలల కాలానికి సరిపడు "వోట్ ఆన్ అకౌంటు"ను నివేదించటమే యుక్తమైన విధానంగా శాసన సభ్యులు ఆమోదిస్తారని నమ్ముతున్నాను.

1967—68 లెక్కలు

1967—68 రెవిన్యూ జమల మొత్తం రు. 184.27కోట్లు రెవిన్యూ ఖాతాన ఖర్చు రూ. 189 81 కోట్లు. 1967—68 సవరించిన అంచనాల్లో వూహించిన రూ. 2.58 కోట్ల స్థానే తరుగు రూ. 5.54 కోట్లు ఏర్పడింది. పరిస్థితి ఇలా క్షీణించటానికి ప్రధాన కారణం భూమి రెవిన్యూ ఆదాయం తగ్గటం.

1968—69 సవరించిన అంచనాలు

మొదట్లో అనుకున్న రూ. 199 కోట్ల స్థానే రెవిన్యూ ఖాతాన జమ రూ. 203.52 కోట్లకు పెరిగింది.

రెవిన్యూ ఖాతాన ఖర్చు మొదట్లో అనుకున్న రూ. 204.67 కోట్లు నుంచి రూ. 239.67 కోట్లకు పెరిగింది.

1968—69 బడ్జెటులో మొత్తం పెట్టుబడి వినియోగం కింద రూ. 33.68 కోట్లు కేటాయించబడినై. సవరించిన అంచనాప్రకారం ఈ మొత్తం రూ. 38.87 కోట్లు అని నిర్దేశించబడింది. పెండ్లిండు, మ్యూట్ పేరుతం, జాగీర్దార్లకు చెల్లింపులు, గృహనిర్మాణం, విద్యుచ్ఛక్తి, సరాకాలు మీద తాత్కాలిక అభివృద్ధి పథకాల దృష్ట్యా ఇవి అవసరమైంది.

పైన చెప్పిన వ్యయాల దృష్ట్యా రూ. బుణాలు, అడ్వాన్సులు, పబ్లికు ఋణం, డిపాజిట్ దృష్ట్యా రూ. ఈ సంవత్సరం రూ. 45.04 కోట్లు అదనపు రాబడి నిలవలో మిగులుపడగలదని అనుకుంటున్నాం.

1969—70 బడ్జెటు అంచనా

1969—70 బడ్జెట్ అంచనాల్లో మొత్తం రెవిన్యూ రూ. 279.91 కోట్లు, రెవిన్యూ ఖర్చు రూ. 288.47 కోట్లు అని కేటాయించటం జరిగింది. పన్నెండవ ఆర్థిక సంఘం తాత్కాలిక తీర్పు ప్రకారం కేంద్ర సహాయం రూ. 64.58 కోట్లు వుండగలదని భావిస్తున్నాం. ఇందులో కేంద్ర గ్రాంటు రూ. 5.13 కోట్లు అని, రెవిన్యూ ఖాతాన వినియోగం రూ. 13.66 కోట్లు వుండవచ్చునని అనుకుంటున్నాం. ప్రణాళికేతర ఆదాయానికి వ్యయానికి మధ్యనున్న లోటును, అయిదవ ఆర్థిక సంఘం తీర్పు ద్వారా లభించే సహాయక గ్రాంటుల మూలంగా పూర్తిగా భర్తీ చేసుకోగలమని అనుకుంటే, అప్పుడు రెవిన్యూ ఖాతాన నికర ఆదాయం రూ. 8.5 కోట్లు వుంటుంది.

1969—70 లో మొత్తం పెట్టుబడి వినియోగం రూ. 40.19 కోట్లు అని అంచనా వేయబడింది. ప్రస్తుత సంవత్సరపు బడ్జెట్ అంచనాల ప్రకారం ఈ మొత్తం రూ. 33.68 కోట్లు. సవరించిన అంచనాల ప్రకారం రూ. 38.87 కోట్లు. ఋణాలు, అడ్వాన్సుల క్రింద పంపిణీలు గాను రూ. 18.11 కోట్లు మొత్తం కేటాయించబడింది.

1968—69 సంవత్సరం రూ. 4.3 కోట్ల లోటుతో నిలవతో ప్రారంభమైంది. రూ. 45.94 కోట్ల అదనపు లోటుతో ముగియవచ్చును. రెవిన్యూ, ఖర్చు, పెట్టుబడి వినియోగం, ఋణాలు, అడ్వాన్సులు, అప్పు, డిపాజిట్లు వగైరాల దృష్ట్యా, 1969—70 సంవత్సరం రూ. 45.94 కోట్ల తరుగు లోటుతో ముగియవచ్చునని అనుకుంటున్నాం.

ప్రణాళికా వినియోగం

1968—69 వార్షిక ప్రణాళిక 1968—69 లో రూ. 72.13 కోట్ల ప్రణాళిక వినియోగానికి కేంద్ర సహాయం రూ. 53 కోట్లు వుండగలదని భావించాం. అయితే ప్రణాళికా సంఘం రూ. 56.05 కోట్ల వినియోగాన్ని మాత్రమే ఆమోదించింది.

ఇందులో కేంద్ర సహాయం రూ. 37.3 కోట్లు. పూర్వపు ప్రణాళికకు సంబంధించిన కిరదలా కార్యక్రమాలన్నీ ఈ మాదిరి ప్రణాళిక సరిపోదు. కేంద్ర సహాయపు తగ్గింపు విషయమై అనుమతిని తెలిపాం. సహాయాన్ని 1967—68 స్థాయికి కాకపోయినా, కనీసం బడ్జెటులో భావించుకున్న రూ. 53 కోట్లకైనా పెంచవలసిందిగా కేంద్రప్రభుత్వాన్ని కోరాం.

ఆ తర్వాత, దేశంలోని కొన్ని యితర భారీ ప్రాజెక్టుల్లాగానే, నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం ఆదనంగా రూ. 5.5 కోట్లు సమకూర్చింది. దాని దృష్ట్యా మూడు, అడ్వాకు ఋణాల తిరిగి చెల్లింపుల విషయంలో కేంద్ర ప్రభుత్వం చూపిన సౌకర్యాల దృష్ట్యాను ప్రణాళికను రూ. 73 కోట్ల స్థాయికి సవరించడం జరిగింది.

1969—70 వార్షిక ప్రణాళిక: 1969—70 వార్షిక ప్రణాళిక ప్రమాణాన్ని పచ్చితంగా నిర్దేశించటంలో గల ఇబ్బందులను ఇదివరకే వివరించాను. మన వనరుల పరిస్థితి గడ్డుగానే వుంటుంది. ఇందుకు ముఖ్యకారణం కేంద్ర ప్రభుత్వానికి తిరిగి చెల్లించవలసిన అడ్వాకు ఋణాలు. అందుకని ప్రణాళిక వినియోగం రూ. 84.87 కోట్లకు పరిమితం చేయవలసి వచ్చింది. కొరదలా కార్యక్రమాలను కొనసాగించాలన్నా కనీసం ఈ మొత్తం అవసరం. ముఖ్యముగా విద్యుచ్ఛక్తి, నీటి పారుదల, నీటికి సంబంధించిన కొరదల పనులను పూర్తి చేయాలిగదా. అయితే నాల్గవ ప్రణాళికా ముసాయిదా దృష్ట్యా చూస్తే, ఇది ఇంకెక్కువ గానే వుండవలసి వుంది.

1969—70 బడ్జెట్‌లో క్రొత్త సంక్షేమ కార్యక్రమాలు, ఇతర కార్యక్రమాలు

మన ఆర్థిక పరిస్థితి కటకటగానే వుంటోంది. అయినా, కొన్ని ప్రధాన సంక్షేమ కార్యక్రమాలను అమలు జరపక తప్పదు. అందుకని క్రిందివిధంగా ప్రత్యేకమైన కేటాయింపులు ప్రతిపాదించబడినై.—

	రూ. లక్షలు
1. గాంధి శతజయంతి సంవత్సరంలో హరిజనుల, గిరిజనుల ఉద్ధరణ.	100
2. అదనంగా 6 వేల వార్ధక్యపు పింఛనులను సమకూర్చటానికై (ఇప్పుడు ఏటా వుంటున్న 60వేల కాక)	10
3. సైకిల్ పన్నును, కొన్ని ఆదాయ వర్గాల వ్యక్తుల విషయంలో వృత్తిపన్నును, యజమానులే నడుపు రిక్షాలకు లైసెన్సు రుసుమును రద్దుచేసే ప్రతిపాదనల దృష్ట్యా, పురపాలక సంఘాలకు కలిగిన నష్టానికి పరిహారం.	30
4. రాష్ట్రంలోని మూడు విశ్వవిద్యాలయాలకు గ్రాంటు:—	
ఉస్మానియా విశ్వవిద్యాలయం—	37
ఆంధ్ర విశ్వవిద్యాలయం	20
శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం	11
	68
5. పనిచేస్తూ పోలీసు శాఖలో అయిదు కొత్తవాటి ఏర్పాటుకై.	16
6. రాష్ట్రంలో పోలీసు శాఖను బలపరచటానికై.	15
7. హైదరాబాద్, సికింద్రాబాద్ జంటనగరాల్లో పౌర ఆస్తుల అభివృద్ధికై.	40
8. [illegible]	10
9. వరంగల్, కాకినాడ, తిరుపతి వగైరా పట్టణాల్లోని ఆసుపత్రుల్లో, డిస్పెన్సరీల్లో ఆధునికీకరణకి, వైద్యానికి, గ్రామీణ డిస్పెన్సరీలను బలపరచటానికి అదనపు కేటాయింపులు.	24

ముగింపు

సమగ్రమైన బడ్జెట్టును ఈ సెప్టెంబరు లోపు సమర్పిస్తాను. ఆర్థిక సంఘం తుది తీర్పు కూడా ఈ లోపు ప్రకటింపబడుతుంది. అలాగే నాల్గవ ప్రణాళిక రూపురేఖలు కూడా నిర్దిష్టం కావచ్చు. తెలంగాణా మిగుళ్ళు లెక్కలూ తేలవచ్చు. ఈ విషయాలను దృష్టిలో వుంచుకొని రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితిని సమీక్షించుకొని, తుది బడ్జెట్ ప్రతిపాదనలను రూపొందించటం జరుగుతుంది. మరం అమలు జరుపుతున్న ముఖ్య కార్యక్రమంల గురించి, విధానాలను గురించి అప్పుడు సావకాశంగా ప్రస్తావిస్తాను.

శాసనమండలిలో ప్రతిపక్షాల వాకౌట్

బడ్జెట్ ప్రసంగాన్ని మంత్రి చదవడానికి ముందు: ప్రభుత్వ వైఖరికి నిరసనగా

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 3:

శాసనమండలిలో పంచాయతీరాజ్ శాఖామంత్రి శ్రీ తోట రామస్వామి ఇవ్వాళ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి తరఫున 1969—70 బడ్జెట్ ప్రసంగాన్ని చదివారు.

మంత్రి ప్రసంగాన్ని ప్రతిపక్షాల నాయకులు చదివడానికి పూర్వం శ్రీయుతులు వి. రామారావు, సందూరి ప్రసాదరావు, ముగ్దం మొహియుద్దీన్, కె. రోశయ్య, ఎస్. టి.పి. వి. కూర్మాచార్యులు, జాపూడి యజ్ఞనారాయణ పై. వి. కృష్ణరావు, జె. ముత్యాలరెడ్డి వగైరా ఒక ప్రకటన చేశాక ప్రతిపక్ష సభ్యులు ప్రభుత్వ వైఖరికి అసమ్మతి సూచకంగా సభనుంచి వెళ్లిపోయారు.

శ్రీ రామారావు తమ ప్రకటనలో ఇలా చెప్పారు: "ఫిబ్రవరి 14న శాసనసభ బడ్జెట్ సమావేశం ఏకమైంది. ఈ ప్రకారం అందరికీ నోటీసు ఇవ్వబడింది. సుమారు 2 గం. ఉభయ సభల సభ్యులతో సంయుక్త సమావేశం ఘనమైన విధానం. సమావేశ తేదీని వాయిదా వేయాలని ముఖ్యమంత్రి సూచించారు. ప్రతిపక్షాలన్నీ ఆ సూచనను ఏకగ్రీవంగా అంగీకరించాయి. వాయిదా వేస్తే రాష్ట్రంలో ఏర్పడిన తీవ్ర పరిస్థితిని మార్చి వచ్చిందే అవకాశం ఉండదని అందరూ ప్రతిఘటించారు. త్వరలో సమావేశం సమావేశమవ్వాలని ప్రతిపక్షాలు కోరినవి. ప్రతిపక్ష సభ్యుల అభిప్రాయాన్ని ప్రభుత్వం తృణీకరించింది. మార్చి మూడవ తేదీకి సభను వాయిదా వేశారు. ఆ విధంగా ప్రతిపక్షాన్ని పూర్తిగా ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది. శీఘ్రంగా రాష్ట్ర పరిస్థితిని మార్చివేసే అవకాశాన్ని లేకుండా చేసింది. 14 వ తేదీ బడ్జెట్ పూర్తి బడ్జెట్‌ను చర్చించవలసి ఉండెను. అలాగే సర్వ విషయాలపై సమగ్ర చర్చకు అవకాశం ఉండేది. అట్టి అవకాశం పోయింది. ఫుడ్ వోట్ ఆన్ అకౌంట్ మాత్రం తీసుకుంటున్నారు. ఈ కార్యక్రమం లంతా నిరంకుశంగా, సంఘం వారి హక్కులను కూలదోసినట్లు అయింది. ఒకసారి సభను వాయిదా వేయడంలో అర్థం లేదు. బడ్జెట్ సమావేశం పిలిచి లూ ఒకంగా మార్చిన పద్ధతి లేదు. శాసనసభాకార్యక్రమాన్ని అధికారులే చేస్తున్నారు. ప్రజాస్వామ్య విరుద్ధము, నిరంకుశమైన అయిన ప్రభుత్వ వైఖరికి అసమ్మతి సూచకంగా సభనుంచి వెళ్లిపోతున్నాము"

తరువాత మంత్రి శ్రీ రామస్వామి బడ్జెట్ ప్రసంగాన్ని చదివారు.

అంతకు ముందు సభాధ్యక్షులు ప్రసీడతల రంగారెడ్డి, రాష్ట్రంలో సరిస్థితి సర్దింప శ్రీ వి. రామారావు ప్రభృతులు కోరగా, ఆందుపల్ల మార్చి 6, 7 తేదీలలో చర్చ జరుగుతుందని చెప్పారు. తరువాత మళ్లీ సభ 11 నుంచి 14 వరకు సాయంగంటలు బడ్జెట్ పై చర్చ చేస్తుంది.

మళ్లీ 17, 18 తేదీలలో సభ జరుగుతుంది.

చైనా, రష్యాల కాల్పులు

(1 వ పేజీ తరువాయి)

కాల్పులు జరిపి గాయపరచడం, ఆయుధాలు, మందుగుండు సామగ్రి లూటీ చేయడం జరిగింది.

"నిన్న ఆదివారంనాడు మంచూరియాలో స్థానిక కాలమానం ప్రకారం ఉదయం తొమ్మిదిగంటల సమయంలో సాయుధులైన సోవియట్ సైనికులు పెద్ద సంఖ్యలో సైనిక శకటాలు, ట్రక్కులు, లారీలలో సరిహద్దులను దౌర్జన్యంగా అతిక్రమించి చెన్‌పావో దీవిలో ప్రవేశించారు. ఇది చైనాకు చెందిన భూభాగమనడం నిస్సందేహం. ఈ దీవిలో గస్తీదళాలు కొనసాగిస్తున్న చైనా సరిహద్దు సైనికులపై కవ్వింపుగా ముందు కాల్పులు జరపారు. అప్పుడు చైనా సరిహద్దు గస్తీ సైనికులు హెచ్చరికలుచేశారు. దానితో రెచ్చిపోయిన సోవియట్ సైనికులు వెంటనే మరి తుపాకులు లోను, శతఘ్నులతోను పెద్ద ఎత్తున కాల్పులు జరిపారు. దానిపై చైనాదళాలు ఆత్మరక్షణకోసం ఎదురు కాల్పులు జరుపవలసి వచ్చింది.

1960 లో రష్యా, చైనాలమధ్య జరిగిన 'పెకింగ్ ఒప్పందం' ప్రకారమైనా చెన్‌పావో దీవి చైనాకు చెందినదనడం నిస్సందేహం. (ఈ ఒప్పందం యొక్క పాఠం ఇప్పటికీ చైనావారు విడుదల చేయలేదు) చెన్‌పావో దీవి కాలం చైనా పరిధిలోనే వున్నది.

చైనా నిరసన

పెంకింగ్, మార్చి 3— సోవియట్ సరిహద్దు గస్తీ దళం సైనికులు విచ్చలవిడియం తమ భూభాగంలోకి ప్రవేశించి కాల్పులు జరపగా తమ సైనికులు పెక్కుమంది మరణించడం, గాయపడటం జరిగిందని, ఈ సంఘటనను అతి తీవ్రమైనదిగా పరిగణిస్తున్నామని చైనా విదేశాంగమంత్రిత్వశాఖ చేసిన ప్రకటనను పెకింగ్ రేడియో ప్రసారం చేసింది.

ఈ సంఘటనపై చైనా, రష్యాకు తీవ్ర నిరసన తెలియజేసిందని కూడా పెకింగ్ రేడియో వెల్లడించింది.

ఇకనూడట రష్యాదళాలు సరిహద్దులను అతిక్రమించి తమ భూభాగంలోకి ప్రవేశిస్తే చైనీస్‌దళాలు దృఢంగా త్రిప్పికొట్టగలవని విదేశాంగశాఖ తన ప్రకటనలో హెచ్చరించింది.

(చైనీస్ సాయుధదళాలు ఉస్సూరిసదివద్ద గల సరిహద్దుదాటి తమ గస్తీదళాలపై కాల్పులు జరుపగా పెక్కుమంది మరణించడం, గాయపడటం జరిగిందని సోవియట్ వార్తా సంస్థ 'టాస్' నిన్నరాత్రి ప్రకటించింది.)

మాస్కో వదిలిన నిరసన లేఖను చైనా తిరస్కరించినదని కూడా పెకింగ్ రేడియో తెలిపింది.

సోవియట్ దళాలు చైనా భూభాగంలోకి ప్రవేశించడం కొనసాగిస్తే, దాగిన పరిణామాలకు రష్యనే పూర్తి బాధ్యత వహించవలసి వస్తుందని చైనా హెచ్చరించింది.

చైనా తన నిరసన లేఖను పెకింగ్‌లోని సోవియట్ రాయబార కార్యాలయానికి నిన్న అందజేసింది.

పైర్లమ్యంలో సోవియట్ సరిహద్దు దళాలు సైనిక శకటాలు, ట్రక్కులలో చెంటపావో ప్రాంతంలోకి బాహాటంగా చొరబడిన పని, తద్వారా చైనీస్ సరిహద్దు గస్తీ సైనికులను రెచ్చగొట్టినదని, సోవియట్‌దళాలే ముందుగా కాల్పులు ప్రారంభించి పెక్కుమంది తమ సరిహద్దు సైనికులను కాల్చివేసినదని, మరి అనేకమంది సైనికులు గాయపడ్డారని పెకింగ్ తన నిరసన పత్రంలో పేర్కొన్నది.

ఆత్మరక్షణకు మాత్రమే చైనీస్ సైనికులు ఎదురు కాల్పులు జరిపారని, పైగా చైనీస్ సైనికులు ముందుగా చేసిన హెచ్చరికలను కూడా ఖాతరు చేయకుండా సోవియట్ సైనికులు తమ భూభాగంలోకి చొచ్చుకు వచ్చారని, ఈ తీవ్రమైన రక్తపాతానికి సోవియట్ అధికారులే పూర్తి బాధ్యత వహించాలని పై లేఖలో అన్నది.

కాల్పుల సంఘటనకు బాధ్యులైన అధికారులను శిక్షించాలని చైనా ప్రభుత్వం రష్యా ప్రభుత్వాన్ని గట్టిగా కోరింది. ఇకముందు సరిహద్దులను అతిక్రమించరాదని, రెచ్చగొట్టే చర్యలకు పాల్పడరాదని కూడా చైనా హెచ్చరించింది.

నిన్న జరిగిన సరిహద్దు సంఘటనపై రష్యా చైనాల ప్రకటనలు పరస్పర విరుద్ధంగా వున్నవని, 1962లు పూర్వం భారత్—చైనా సరిహద్దు తగాదా సందర్భంలో కూడా ఇలాంటి ప్రకటనలే విన్పించాయని మాస్కోలో రాజకీయ పరిశీలకులు అన్నారు.

రష్యా—చైనా సరిహద్దు వివాదం గురించి రెండు దేశాల నిపుణులు 1964 లో పెకింగ్‌లో సమావేశమై చర్చలు జరిపారు. కాని ఎలాంటి సత్ఫలితాలు రాలేదు.

రష్యా పంపిన నిరసన పత్రంలో విషయాలు వాస్తవ సంఘటనలకు భిన్నంగా వున్నవని పెకింగ్‌లో చైనీస్‌వర్గాలవారు వ్యాఖ్యానించారు.

సంఘర్షణ జరిగిన ప్రాంతం చైనాకు చెందినదనడం నిర్వివాదాంశమని, ఇది చిరకాలంగా చైనా ఆధీనంలో వున్నదని చైనా విదేశాంగశాఖ ప్రకటించింది.

రష్యా—చైనా సరిహద్దులో రోగుడూడా అనేకసార్లు సంఘటనలు జరిగాయి. సిద్ధాంత రంగంలో వివాదంతోపాటు, ఈ సరిహద్దు వివాదం కూడా కొనసాగుతునే వుంది.

రష్యా, చైనాలమధ్య 4 వేల మైళ్ళపొడవు గల సరిహద్దులో కొన్ని ప్రాంతాలపై ఉభయులమధ్య వివాదం నెలకొంది.

సరిహద్దులో చైనీయులు తప్పుగా పట్టే పర్వతాలు జరుపుతున్నారని రష్యావారు తోగడ అనేకసార్లు ప్రకటనలు చేశారు. చైనావుంచి సరిహద్దులదాటి రష్యాలోకి పారిపోతున్న నిర్వాసితులపై చైనీయులు తోగడ అనేకసార్లు కాల్పులు జరిపారు. సంకీయాంగ్ రాష్ట్ర సరిహద్దులలో ఈ వివాదం కేంద్రీకరించబడి వుండేది. కాని ఇప్పుడు ఈ తగాదా ఇతర ప్రాంతాలకు కూడా విస్తరించింది.

టాస్ ప్రకటన:

మాస్కో మార్చి 3: సాయుధ చైనీయుల దళాలు సోవియట్ యూనియన్ సరిహద్దులను దాటి వచ్చి రష్యా సరిహద్దు రక్షణ దళాలపై కాల్పులు జరిపినవని సోవియట్ యూనియన్ నిన్న ప్రకటించింది. ఈ కాల్పుల ఫలితంగా కొందరు మరణించారనీ, మరి కొందరు గాయపడ్డారని టాస్ వార్తాసంస్థ తెల్పింది.

చైనా దళాలు ఉస్సూరినదీ రంగంలో నిజ్నే మిఖలోవ్కా సరిహద్దు వాకీ ప్రాంతంలో సోవియట్ భూభాగంలోకి చొచ్చుకుని వచ్చి కాల్పులు జరిపాయని టాస్ ప్రకటించింది.

సోవియట్ దళాలు వారి దాడిని ఎదుర్కొని "శక్తివంతమైన విధంగా" వారిని వెనక్కు నెట్టివేశాయని టాస్ తెలియజేసింది.

సోవియట్ యూనియన్ చైనాకు నిరసన పత్రం పంపింది.

"సోవియట్ సరిహద్దును ఉల్లంఘించిన సాయుధ చైనీయులను సోవియట్ సరిహద్దు రక్షకులు సమర్థవంతంగా వెనక్కు నెట్టివేశాయి. చైనీయులు ఆకస్మికంగా సోవియట్ సరిహద్దు రక్షకులపై కాల్పులు జరిపారు" అని కూడా ఆరోపించింది.

ఈ కాల్పుల సమూలంగా కొందరు మరణించారనీ, కొందరు గాయపడ్డారనీ టాస్ వెల్లడించింది.

ఉస్సూరీనది జపాన్ కొస్తాకు తూర్పు మంచూరియాలోని సోవియట్ సముద్ర ప్రాంతాన్ని విడతీస్తున్నది. ఇదేది అమూర్ నదికి ఉపనది.

చైనాకు సంబంధించిన నిరసన పత్రంలో సోవియట్ యూనియన్ ఇలాంటి కవ్వింపు చర్యలను "గట్టిగా" నిరసించింది. వీటిని సోవియట్ రక్షక దళాలు ఎదుర్కొని అత్యంత సమర్థవంతంగా అణచివేస్తాయని విన్పించనేసింది.

ఈ సంఘర్షణ చైనాలో హులుంగ్ కియాంగ్ రాష్ట్రంలో సోవియట్ యూనియన్‌కుగల సరిహద్దులో సోమవారం 4.10 గంటలకు సంభవించినట్లు టాస్ వివరించింది.

సరిహద్దులో చైనీయులు కవ్వింపుచర్యలకు పాల్పడుతున్నట్లు రష్యన్లు ఇదివరలో న

వెనుకబడిన ప్రాంతాలలో సత్వరాభివృద్ధి చర్యలు

తూర్పుగోదావరి కాంగ్రెసుసంఘం విజ్ఞప్తి

(స్వకీయ విలేఖరి)

కాకినాడ, మార్చి 3—శ్రీ పుండవల్లి సత్యనారాయణ (ఎం.ఎల్.సి.) అధ్యక్షత క్రింద తూర్పు గోదావరిజిల్లా కాంగ్రెసు కార్యవర్గం సమావేశం జరిగింది. ఈ దిగువ తీర్మానాలు శ్రీ రాజా వి.వి. కృష్ణంరాజు ఎం. ఎల్. ఎ. ప్రతిపాదించగా, శ్రీ వి. సత్యనారాయణమూర్తి బలపర్చగా ఏకగ్రీవంగా ఆమోదించారు. సభకు మంత్రి శ్రీ తోట రామస్వామి కూడా హాజరయినారు.

"ఒకవైపు సర్వతోముఖమైన రాష్ట్ర అభివృద్ధి దృక్పథం అవగాహనలు ఆశిస్తూ మరొక వైపు ప్రాంతీయవారీగా పుక్కుంకరకు దౌర్జన్య కాండలు సలుపుట యీ కమిటీవారు గరిహిస్తున్నారు. ఇందుకు సంబంధించిన కారణాలను,వాటిని రేకెత్తించుటలో పాత్రలను వహించిన ప్రాంతీయ తత్వ కారకులను ప్రజలకు తెలియజెప్పుటకు గాను ఒక సంఘాన్ని నియమించవలసినదిగాను యీ సంఘం వారు రాష్ట్ర ప్రభుత్వం వారిని కోరుతున్నారు.

"ప్రాంతీయ భావనలో సంబంధం లేకుండా రాష్ట్రంలో ఎక్కడైనా సరే, ఆర్థిక, పారిశ్రామిక వ్యాపకాయిక ఉద్యోగ పదిస్థితులు వెనుకబడివుంటే వాటిని చక్కదిద్దవలసి అభివృద్ధి పరచుటలో ప్రభుత్వాన్ని సత్వర చర్యలు గైకొనవలసినదిగా కోరుతున్నారు.

"సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వారి దృష్టికి పెట్టి సత్వర చర్యలు గైకొనుటలో జిల్లా కాంగ్రెసు సంఘం వారు శక్తి వంచన లేకుండా కృషి చేయుటకు నిర్ణయించారు.

రాష్ట్రప్రజలలో అలజడి, అశాంతి రేకెత్తించే ముల్కీ, నాన్‌ముల్కీ అనే వేర్పాటు ధోరణులకు, భావనలకు స్వస్తి ఇవ్వాలన్నారు. ఆంధ్ర తెలంగాణా అనే బేదభావనలను పేరిట జరుపబడిన హింసాత్మక చర్యలవల్ల ఆస్తి, ప్రాణనష్టాలకు గురి అయిన వారికి తగు నష్ట పరిహార మివ్వాలన్నారు.

"నిత్యం కరువు కాటకాలకు అతివృష్టి,అనావృష్టికి గురి అవుతున్న ప్రదేశాలవల్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ ముఖ్యంగా జిల్లాలోనివెట్ట ప్రాంతాలకు నీటి వసతులు కల్పించి గోదావరికి పోలవరం వద్ద బ్యారేజీ కాని లేనట్టు గాని నిర్మించి, సదరు పై ప్రాంతాలను సస్యశ్యామలముగా అభివృద్ధి పరచు పథకాలను వెంటనే అమలు జరిపి, పారిశ్రామిక అభివృద్ధికి కూడా ప్రోత్సాహమివ్వవలసినదిగా ప్రభుత్వాన్నికోరారు.

—:o:—

గోల్కొండ ఎక్స్‌ప్రెస్ గుంటూరు వరకు పొడిగించాలని జనసంఘం అభ్యర్థన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు, మార్చి 3: గుంటూరు పట్టణ భారతీయ జనసంఘం సర్వసభ్య సమావేశం ఇక్కడ శ్రీ వెండూరి వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. మార్చి 1వ తేదీనుంచి విజయవాడ- సికింద్రాబాద్‌ల మధ్య నడుపనున్న గోల్కొండ ఎక్స్‌ప్రెస్ రైలును గుంటూరునుండి హైదరాబాద్ వరకు విస్తరించవేయాలని దక్షిణ మధ్య రైల్వే అధికారులకు విజ్ఞప్తి చేస్తూ ఒక తీర్మానం చేశారు.

పట్టణంలో మంచినీటి ఎద్దడి, పరిశుద్ధం గురించి ఈ సమావేశంలో చర్చించారు. నీటి సమస్య పరిష్కారం గురించి పురపాలక సంఘం అధ్యక్షునికి సమర్పించిన విజ్ఞాపనపత్రం గురించి ప్రధాన కార్యదర్శి శ్రీ వనమా పూర్ణచంద్రరావు వివరించారు. దానిని సమర్థిస్తున్నందున పట్టణానికి పుష్కలంగా మంచినీటి సరఫరాకు వెంటనే సత్వర చర్యలు తీసుకోవలసి వస్తుందని అన్నారు.

చిల్డ్రన్ పార్క్ చైర్మన్ శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు మాట్లాడుతూ, స్థానిక అగ్నిమాపక కేంద్రాలకు పరికరాలు సరిగ్గా లేవని, మంచిస్థితిలోనున్న యంత్రాలను యువకులే పోలీసు అగ్నిమాపక కేంద్రాన్ని గుడివాడ నుంచి తీసివేయటం మంచిదన్నారు. గ్రామీణ ప్రాంతాలలో మరిన్ని అగ్నిమాపక కేంద్రాలు ఏర్పరచటం మంచిదన్నారు.

కృష్ణాజిల్లా కలెక్టరు శ్రీ సి. శ్రీనివాస శాస్త్రి మాట్లాడుతూ, గుడివాడ అగ్నిమాపక కేంద్రం తాలూకా రిజర్వుదళాలను శ్రద్ధతో ఎరిశిలించాలనని హామీ నిచ్చారు.

యువజనసంఘం కార్యదర్శి శ్రీ గుండపు శీతారాములు కార్యదర్శినివేదిక సమర్పించారు.

సభ వేదికపైన పట్టణ ప్రముఖులు శ్రీ కోగంటి రాజబాబయ్య, శ్రీ కంచర్ల అప్పారావు, శ్రీ రావి శోభనాద్రి చౌదరి గార్లు ఆసీనులయ్యారు.

అగ్నిప్రమాదంలో నష్టపడిన అర్బన్ బ్యాంకు ఉద్యోగికి, రూ. 250 అర్బన్ బ్యాంకు పాలకవర్గంవారు యిచ్చినట్టు శ్రీ రావి శోభనాద్రి చౌదరి అన్నారు. (స్వ. వి)

నూజివీడు తాలూకా విద్యార్థుల సమ్మె

5 వ తేదీ వరకు సాగింపు

నూజివీడు, మార్చి 3 : విజయవాడలో జరిగిన విద్యార్థి ప్రతినిధుల సమావేశం తీర్మానానుసారం మార్చి 5 వ తేదీవరకు నూజివీడు తాలూకా విద్యార్థులు సమ్మె కొనసాగించ నిశ్చయించినట్టు కృష్ణాజిల్లా విద్యార్థిసంఘం కార్యదర్శి శ్రీ షేకు ఆలీ ఒక ప్రకటనలో తెలియజేశారు. నూజివీడు తాలూకా విద్యార్థి ప్రతినిధుల సమావేశం యిటీల లుక్కడి జరిగింది. వివిధ పాఠశాలలకు చెందిన 46 మంది ప్రతినిధులు హాజరయినారు. సమావేశానికి ఎం. భాస్కరరావు అధ్యక్షత వహించారు.

శ్రీ ఎం. భాస్కరరావు (నూజివీడు) అధ్యక్షులు, శ్రీ తాతా వెంకటసుబ్బయ్య (వీరంపాలెం) ఉపాధ్యక్షులుగా, శ్రీ ఎన్. రామమోహనరావు (గొల్లపల్లి) కార్యదర్శిగా తాలూకా కార్యవర్గ సమితిని ఏర్పాటు చేశారు.

ఎం. శాంతకుమారి (నూజివీడు), ఎన్. సత్యనారాయణ (గొల్లపల్లి), ఎ. తాతారావు (ఆకిరిపల్లి), టి. సుందరసింగ్ (మునుగూరు) ఎ. వి. కామేశ్వరరావు (నూజివీడు), పి. గంగాధరరావు (నూజివీడు), లు కార్యవర్గ సభ్యులుగా ఉన్నారు. జిల్లాకార్యవర్గ సమితికి లోబడి యీ కార్యవర్గం పని చేస్తుంది.

3 వెరంకు అభివృద్ధి కేంద్రాలు మూసివేత

జామీ, విజయనగరం, నర్సీపట్నాలలో

(స్వకీయ విలేఖరి)

విశాఖపట్నం, మార్చి 3: జామీ, నర్సీపట్నం, విజయనగరంలలో వ్యవసాయిక శాఖవారు స్థాపించిన "వెరుకు అభివృద్ధి కేంద్రము"లను మూసివేయనని ఉత్తర్వులు ప్రభుత్వము జారీచేసింది.

అభివృద్ధి కేంద్రములు పనిచేస్తున్నవనకాపల్లి, యలమంచిలి, చోడవరం గ్రామాలలో నిలవమునకు 33 టన్నుల ప్రతిరైతూ ఉపయోగించుటాన్నాడు.

పై మూడు కేంద్రములు ధనాభావము వల్లను మూసివేయబడినవనీ, ఈ రీత్యా సంవత్సరమునకు రూ: 36,000 ప్రభుత్వ మునకు ఆదాయమగునని అధికారవర్గాలు చెప్తున్నారు.

—:o:—

సమాజంపై స్త్రీల ప్రభావం

గుంటూరు లయన్స్‌క్లిబ్‌లో శ్రీమతి తేజోవతి ప్రసంగం

గుంటూరు, మార్చి 3: స్థానిక లయన్స్ క్లిబ్‌వారు గుంటూరు మహిళలకు ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేశారు. క్లిబ్ అధ్యక్షుడు డాక్టర్ జె. వి. కృష్ణారావు అధ్యక్షత వహించారు. కార్యదర్శి శ్రీ పి. వి. ఎస్.ధన్ స్వాగతం చెప్పారు. శ్రీమతి పి. రత్నవల్లి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

సమాజ రచయిత్రి శ్రీమతి ఎ. తేజోవతి ప్రసంగిస్తూ, మారుతున్న సమాజంలో స్త్రీలు నిర్వహించవలసిన బాధ్యతలు గురుతరమైనవనీ, స్త్రీ తన్నుతాను మార్చుకుంటూ తద్వారా సమాజంలో విప్లవం తీసుకురావటానికి కృషి చేయాలని అన్నారు. అందుకు కుటుంబంలోని ఇతరులతో సద్భావంతో మెలగితే దాని ప్రభావం తప్పక సమాజంపై వుంటుందని ఆమె చెప్పారు.

అనంతరం స్త్రీలకు పూల అలంకరణ, లలితసంగీత పోటీలు నిర్వహించడమైనది. విజేతలకు శ్రీమతి రత్నవల్లి బహుమతులు అందజేశారు. కార్యదర్శి శ్రీ పి. వి. ఎస్. ధన్ వందన సమర్పణ చేశారు.

ధర్మప్రచారం

జటావల్లభుల పురుషోత్తం విజ్ఞప్తి

రాజమండ్రి, మార్చి 3 : హరిజనవాడలకు పోయివారిలో ధర్మప్రచారం చేసి, సమాజంలో అధోగామియైన వర్గాలలో కూడా అభివృద్ధిని కల్పించాలని శ్రీ జటావల్లభుల పురుషోత్తం యిటీల యిక్కడ పేర్కొన్నారు.

రాజమండ్రి విశ్వ హిందూ పరిషత్ శాఖకు ప్రారంభోత్సవం చేస్తూ, ఆంధ్ర ప్రాంత పరిషత్ అధ్యక్షులు శ్రీ పురుషోత్తం పరిషత్ ఆవశ్యకతను వివరించారు.

సభకు శ్రీ సిగి సత్యనారాయణరాజు అధ్యక్షత వహించారు.

కృష్ణమాచార్యులు వందనసమర్పణ చేశారు.

వెనుకబడ్డ అన్ని ప్రాంతాల అభివృద్ధి

విశాలాంధ్ర దినోత్సవ సభలో విజ్ఞప్తి

విజయవాడ, మార్చి 3 : రాష్ట్రంలో ఏ ప్రాంతం వెనుకబడి ఉన్నదాని అభివృద్ధికి మొత్తము ఆంధ్రప్రదేశ్ ఆదాయాన్ని వినియోగించాలని అంతేకాని ఏ ప్రాంతం ఆదాయం ఆ ప్రాంతంలోనే వినియోగించాలనడం ఒక ప్రాంతంవారు మరో ప్రాంతంలో ఉద్యోగాలు చేయరాదనడం సంకుచితత్వాన్ని, ప్రాంతీయాభిమానాన్ని రెచ్చగొడతాయని మన్నవ సాయంకాలం ఇక్కడ నెలకొల్పిన పానుగంటి రాయి గ్రంథాలయంలో జరిగిన 'విశాలాంధ్ర దినోత్సవ' సభకు అధ్యక్షత వహించిన విశాలాంధ్ర మహాసభ కార్యదర్శి శ్రీ సకాశచంద్ర శతపథి పేర్కొన్నారు.

శ్రీ తిరుపతిరావు ప్రసాదరావు స్వాగతం పలికారు.

శ్రీ శతపథి తమ ప్రసంగాన్ని కొనసాగిస్తూ పూర్వపు హైదరాబాద్ రాష్ట్రంలోని తెలంగాణాతో పోల్చి చూస్తే, ఇప్పటి తెలంగాణా పరిస్థితి చాలా మెరుగుగా ఉన్నదని 100 మంది శాసనసభ్యులలో 100 మంది, 16 మంది మంత్రులలో 9 మంది, ఆ ప్రాంతంవారేనని రాష్ట్ర రాజధాని, హైకోర్టు అన్ని తెలంగాణాలోనే ఉన్నాయని అన్నారు.

తెలంగాణాలో సగం ఉన్న విశాఖ, శ్రీకాకుళం జిల్లాలు అంతకంటే వెనుకబడి ఉన్నాయని, ఆ జిల్లాలవారికికనీసంమంత్రిపదవినైనా నాశాన్యలేదని, అలాగే రాయలసీమకూడా బాగా వెనుకబడి ఉన్నదని, కోస్తాజిల్లాలలో తిరువూరు, నూజివీడు, మాచర్ల, పొదిలి,దర్శి,కనిగిరి, మొదలైన ప్రాంతాలు బాగా వెనుకబడ్డాయని ఆయన చెప్పారు. జనవరి 19 ఒప్పందం విశాలాంధ్ర సమైక్యానికి గొడ్డలి పెట్టు అని అన్నారు.

శ్రీ మాచరాజు సూర్యనారాయణమూర్తి మాట్లాడుతూ సామాన్య ప్రజలలో విద్వేషాలు లేవని, కొంత మంది స్వార్థపరులే కలతలను రేపారని, ఆంధ్రప్రదేశ్ సమైక్యంగా ఉంటేనే ప్రయోజనకరమని అన్నారు.

శ్రీ సి.ఎం.ఎస్. వాయుడు సమైక్య విశాలాంధ్ర స్థాపనకు ఎల్లరూ బద్ధకంకణులు కావాలన్నారు. శ్రీ డి. ప్రసాద్ వందనసమర్పణ చేశారు.

—:o:—

ఉయ్యూరు ప్రాంతంలో తెనడానిపుణులపర్యటన

మచిలీపట్నం, మార్చి 3: తెనడా నిపుణులు శ్రీ గ్రీన్, శ్రీ కార్ రాష్ట్ర వ్యవసాయ పారిశ్రామిక సంస్థ అధికార్లతోను కృష్ణాజిల్లా అధికార్లతోను కలసి ఇటీవల ఉయ్యూరు,పెదపారుపూడి, అర్తమూరు ప్రాంతాలలో భారతభూగర్భసర్వేవిభాగం వారిచే త్రవ్వబడిన గొట్టపు బావులను సందర్శించారు.

ఈ బావులకు సంబంధించి వివిధ అంశాలను, పంటలకోసం నీరు లభ్యమయేదీ అంశాలనుగురించి వారు చర్చించారు. ఎల్.

ఆకాశవాణి

తెలుగులో వార్తలు: ఉ. 7.00 మ. 1.50, సా.7.00. ఆంగ్లంలో వార్తలు ఉ. 6.40, 8.15. మ. 1.30 సా. 6, రా 9.00.

బుధవారం, మార్చి 5

హైదరాబాద్ -ఎ

(405.4 మీ)

ఉ. 6.30 వందేమాతరం 6.35 భక్తి రంజని 7.15 వీణ 7.45 సంకీర్తనం 7.55 సూక్తిముక్తావళి 8.30 డి. విజయ.

మ. 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 మహిళా సమాజం 1.40 చిత్రలేఖ.

సా. 5.55 ప్రసార విశేషాలు 6.05 ప్రాంతీయ వార్తలు 6.25 వ్యవసాయదారులకు 6.30 గ్రామసీమలు 7.15 తెలుగుబాట 7.30 చిత్రసీమ 7.45 "వంతెన కూలింది" 8.15 వీణ 8.45 భారత సంస్కృతి 9.15 నడుస్తున్న చరిత్ర 9.45 లలితసంగీతం 10.00 డి. విజయ 10.35 జనగణమన.

హైదరాబాద్ బి

కడప (333.3 మీ)

విశాఖపట్నం (322.6 మీ)

సా. 5.55 నుండి రా. 10.35 వరకు

ఉ. 6.30 వందేమాతరం 6.45సుగం సంగీత 7.00 ఖయాల్.

మ. 2.00 చిత్రపటాసే 2.20 సుగం సంగీత 2.30 శాస్త్రీయ సంగీత 2.50 సుగంసంగీత

రా. 8.30 సుగంసంగీత 9.00 చిత్రపటాసే 10.00 ఖయాల్ 10.30 జనగణమన

విజయవాడ

(357.1 మీ)

ఉ. 6.00 వందేమాతరం 6.10 భక్తి రంజని 6.45 సూక్తిముక్తావళి 6.50 పాలం పనులు 7.15 హైదరాబాద్‌వరె 8.30 హైదరాబాద్‌వరె.

మ. 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 మహిళాసమాజం 1.40 పసిడివంటలు.

సా. 5.30 వీణ 5.55 స్థానిక ప్రకటనలు 6.15 వాద్యబృందము 6.30 మధువన్ 6.45 తెలుగుబాట 7.15 వంటసీమలు 7.45 "వంతెన కూలింది" నాటిక 8.15 చిత్రతరంగిణి 9.15 క్లారినెట్‌పై రాగ ప్రస్తారం 9.45 లలితసంగీతం 10.00 వీణ 10.35 జనగణమన.

మద్రాసు-ఎ

(416.7 మీ)

ఉ. 6.00 వందేమాతరం 6.45 కె. వి. కృష్ణన్ 7.10 గాంధీజీ చింతనై 7.30 పామాలై 8.15 జి. ఉమ 8.45 చిత్రగానం 9.15 వయోలిన్ 9.45 వీణ 10.00 సరస్వతీసంతానం 10.30 మధురగీతం

మ. 12.30 సరస్వతీ సంతానం 1.00 స్త్రీలకు 1.30 చిత్రగానం 1.40 వాద్య గోష్ఠి

సా.5.30సంగీతపాటలు 5.45సంస్కృతి పాటలు 6.30 క్లారినెట్ 6.45 చిత్రగానం 8.00 నాటిక 8.30 కొత్తపాటలు 9.30 వయోలిన్ 10.00 చిత్రగానం 11.00 జనగణమన.

నర్సాపురం తాలూకా ఎన్.జి.ఓల సంఘం

నరసాపురం, మార్చి 3 నరసాపురం తాలూకా ఎన్.జి.ఓ. సంఘ సమావేశం సంఘ భవనంలో జరిగింది.

శ్రీ సయ్యద్ మస్తాన్ (ఆచంట సబ్‌రిజిస్ట్రారు) సమావేశానికి అధ్యక్షత వహించారు. కార్యదర్శి వార్షికనివేదిక సమర్పించారు

తెలంగాణా అల్లర్లని సందర్భంగా కీర్తి రంగాచారి మరణంవల్ల ఎంతో సమావేశం రెండు నిముషాలు నివాళి వహించారు

నూతన సంవత్సరానికి యీ క్రింది కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకోబడింది.

శ్రీ గంధం ఆదినారాయణ అధ్యక్షుడు, శ్రీ సయ్యద్ మస్తాన్ సహాయాధ్యక్షుడు శ్రీ డి. వి.వి. సత్యన్నారాయణమూర్తి ఉపాధ్యక్షుడు, శ్రీ మహమ్మద్‌అబ్దుల్లాఖాన్ కార్యదర్శి, శ్రీయుతులు జి రామారావు, వి రంగారావుగారలు సహాయ కార్యదర్శులు , శ్రీ వి. నరసింహులు కోశాధికారి, తదితర కార్యవర్గ సభ్యులుగా పదహారుగురు (స్వ వి)

రామమోహన్ ఫిలిమ్స్ ప్రైవేటు లిమిటెడ్,
రిజిస్టర్డు ఆఫీసు—ఏలూరు
కంపెనీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసు మే 1967 నుండి 15 అక్టోబరు 1968 వరకు విజయవాడలో పని చేసినది. 15 ఫిబ్రవరి 1969 నుండి మద్రాసులో తెరువబడినది బ్రాంచి ఆఫీసు బెజవాడలో తిరుగు తెరువబడును
మంగళవల్లి శ్రీ. వెంకటేశ్వర్లు, మేనేజింగు డైరెక్టరు.

అయినంపూడిలో సహకార సంఘం

ఇందరు, మార్చి 3: కృష్ణా జిల్లా మొవ్వసంవాయితీనమితికివెదిన అయినంపూడి మాతనముగా స్థాపించబడిన శ్రీ గోపాల సహకార సహకార సంఘానికి అధ్యక్షులు శ్రీ తాతా వెంకటసుబ్బయ్య ప్రథమ భోజనం గావించారు. ఈ సందర్భమున జరిగిన సభకు బి. డి. ఓ. శ్రీ తాడేపల్లి వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు. సహకారసంఘానికి అధ్యక్షులుగా శ్రీ తిరుమల పెట్టి సాంబశివరావు, కార్యదర్శిగా శ్రీ యంపల్లి కృష్ణమూర్తి, ఉపాధ్యక్షులుగా శ్రీ తొట్ల ఆంకినీడులు ఏకగ్రీవంగా ఎన్నుకోబడినారు. శ్రీ తిరుమలచెట్టి అచ్చయ్య వందన సమర్పణ చేశారు. (స్వ. వి.)

ఆంధ్రసచిత్ర వారపత్రిక
21-3-69
ఉగాది ప్రత్యేక సంచిక
ఆకర్షణలు!
సినిమా బాలయ్ ఫలితాలు
*
నటీనటులు, దర్శకులు,
సాంకేతిక నిపుణుల చిరునామాలు,
వారల ఆటోగ్రాఫ్ ఉన్న ఫొటోలతో
1969 సినిమా డైరీ
*
వనితాలోకం వ్యాసరచన
పోటీ ఫలితాలు
ప్రత్యేక వ్యాసాలు - గేయాలు కార్టూన్‌లు
*
ఇంకా ఎన్నో ఆకర్షణలతో
వెలువడుతుంది!
(మీ కాపీని ఏజంటువద్ద రిజర్వు చేసుకోండి)

పశుసంపద అభివృద్ధి

—ఆంధ్రప్రదేశ్ ముందంజ

విజయవాడ, మార్చి 3: పశు అభివృద్ధి రంగంలో కేంద్ర ప్రభుత్వ స్థాయిలోనేకాక ప్రపంచ స్థాయిలోకూడా భారతదేశంలో ఆంధ్రప్రదేశ్‌కు ప్రప్రథమ స్థానం గుర్తింపబడిందని, ప్రప్రథమజాతి పశు ఉత్పత్తి రంగంలో ఆంధ్రప్రదేశ్ ఎంతో అభివృద్ధి సాధించిందని, ఆంధ్రప్రదేశ్‌లోవున్న కృత్రిమ సంపర్క కేంద్రాలలో పదోంతుకూడా మిగతా రాష్ట్రాలలో లేవని సూచనగా భారత ప్రభుత్వ పశు అభివృద్ధిశాఖలో నియమితులైన డా: సి. కృష్ణారావు నిన్న యిక్కడ ప్రకటించారు.

వారి గౌరవార్థం యిక్కడ నిన్న రాత్రి రైసుమిల్లర్లు హాలులో కృష్ణాజిల్లా పశుపెంపకందార్ల సంఘం, కృష్ణాజిల్లా పాల ఉత్పత్తిదారుల సంఘం సంయుక్త ఆధ్వర్యంలో సన్మానసభ అనంతరం భోజనవిందు జరిగింది.

పాల ఉత్పత్తిదార్ల సంఘ అధ్యక్షులు శ్రీ ఎర్నేని వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు.

పాలఉత్పత్తిదార్లసంఘం,పశుపెంపకందార్ల సంఘం, పంది పెంపకం, కోళ్ళు పెంపకందార్ల సంఘాల ప్రతినిధులు డా. కృష్ణారావుకు, యీ సభకు ప్రత్యేకంగా హాజరైన పోల్టు ఫౌండేషన్ తరపున పశు అభివృద్ధి సంపాదకుడు డా. కె. ఎల్.టర్కుకు పుష్పగుచ్ఛాలు సమర్పించారు.

శ్రీయుతులు పర్వతనేని శివరామకృష్ణారావు, జంగా సుబ్బారావు, ఎన్. ఎ. పి. ప్రసాద్ గారలు ఆయా సంఘాలతరపున వీడియో క్లిప్ పత్రాలుసమర్పించారు. వెటరినరీ అసిస్టెంటు సర్జన్ సర్వీస్ అసోసియేషన్ తరపున డా. కృష్ణారావుకు ఒక వీడియో క్లిప్ పత్రం సమర్పించబడింది. అందులో ఐ. ఎ. ఎస్., ఐ. పి.ఎస్ లాగానే, ఐ. వి. ఎస్ అనే ఒక ప్రత్యేక అఖిలభారత కాడర్‌సు నెలకొల్పి వెటరినరి వృత్తిలో ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేయలసిందిగా విజ్ఞప్తిచేశారు.

శ్రీమతి సుందరిదేవతుల ప్రార్థనతో కార్యక్రమం ప్రారంభమయింది. సెంట్రల్ పశు అభివృద్ధి శాఖ డిప్యూటీ డైరెక్టరు శ్రీ ఎం. పూర్ణచంద్రరావు స్వాగతం పలికారు.

డా. కె. ఎల్. టర్కు గత రెండు, మూడు సంవత్సరాలుగా భారత దేశం, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్, పశుఅభివృద్ధి రంగంలో ఎంతో అభివృద్ధి సాధించిందని అందుకు డా. కృష్ణారావు ఎంతో కృషి చేశారని ప్రశంసించారు. కేంద్ర ప్రభుత్వ ఆహార వ్యవసాయ శాఖ పశుచేశారు.

అభివృద్ధి ప్రణాళిక డా. నారాయణన్ డా. టర్కు, డా. కృష్ణారావుల కృషిని ప్రశంసించారు.

పశుగణాభివృద్ధి శాఖ డిప్యూటీ డైరెక్టరు డా. ఎ. సూర్యప్రకాశ రావు, వెటరినరీ శాఖ డిప్యూటి డైరెక్టరు డా. వి. గురుమూర్తి ప్రసంగించిన తరువాత డా. కృష్ణారావు తమకు చేసిన గౌరవానికి కృతజ్ఞత తెల్పుతూ, తమ యీ నాడు భారత ప్రభుత్వ పశు అభివృద్ధిశాఖ డైరెక్టర్‌గా నియమింపబడ్డానంటే అంతా ఆంధ్రప్రదేశ్‌లోని రైతుల చలవ అన్నారు.

తాము ఢిల్లీ వెళ్ళినప్పటికి అంత ఉత్సాహంగా లేమని, ఆంధ్రప్రదేశ్ పశు అభివృద్ధి రంగంలో భారత దేశంలోకల్లా ప్రప్రథమ స్థానంలో ఉంచాలనేది తన ధ్యేయమని, ఆంధ్రదేశంలో గ్రామాలలో తిరుగుతున్న, రైతులతో మాట్లాడుతున్న తమకెంతో సరదాగా వుంటుందన్నారు.

ఆంధ్రదేశంలో ఎంతో వ్యవసాయ సంపద పశు సంపదవున్నా, రైతులలో ఎంతో ఉత్పత్తి శక్తి నేర్పరితనం వున్నా, ప్రజలలో అంతగా కొనుగోలు శక్తి లేక పోవటం వల్ల, సాధించవలసినంతగా అభివృద్ధి సాధించలేక పోయామనన్నారు. అయినా ప్రభుత్వం పైసా కూడా ఖర్చు పెట్టక సహకారం లేకుండానే రైతుల ఉత్సాహంవల్ల పదేళ్ళలోనుండి జర్సీ ఆవులు , ఆబోతులు అభివృద్ధి అయ్యాయి అన్నారు.

అయిదారు లక్షల రూపాయలు ఖరీదుచేసే జర్సీ ఆవులు, 20 లక్షల రూపాయలు ఖరీదు చేసే ఆబోతులు ఉచితంగాలభించాయిలన్నారు. ఒక్క జర్సీ ఆబోతు 50 వేల రూపాయల ఖరీదు పెట్టుందని, ఆస్ట్రేలియా నుండి దిగుమతి చేసుకోవలసిందుకు ఖర్చు 5 వేల రూపాయలు అవుతుందని ఆయన తెలియజేశారు. న్యూజిలాండునుండి పందులు,సిలోన్ దేశం నుండి గొర్రెలు, కోళ్ళు కూడా ఉచితంగా అభించాలని అని ఆశించారు.

రోగనిరోధక విషయంలో దేశంలోకల్లా ఆంధ్రప్రదేశ్‌దే అగ్రతాంబూలం అన్నారు.

సన్మానసంఘం తరపున డా. సి. కృష్ణారావుకు డా ఉర్కు జ్ఞాపకార్థం . బహూకరణలు అందజేశారు.

డా. కృష్ణారావు కృతజ్ఞత ప్రకటిస్తూ, తనకు జ్ఞాపకం వుందుకునేందుకు గిన్నెపరంలో 2 ఆబోతులు వుంచి పోతున్నామని అన్నారు.

డా. పూర్ణచంద్రరావు వందన సమర్పణ చేశారు.



నిండుసంసారం
JOTHEE
దర్శకత్వం: C.S.రావు B.A.(LITT) నిర్మాత: P.గంగాధరరావు

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Radhakrishna at the Andhra Patrika Press, Gadhinagar Vijayawada-3. Editor : S. Sambhu Prasad Phone : Vijayawada 5667 & 5226.